AR
180

# SWARA CHINTHAMANI











Editor :
**P.JAYAMMA** M.A., M.Phil.

General Editor :
**NATANA. KASINATHAN** M.A

G.O.M.L Publication No. : 412
Telugu Publication No. : 57

# SWARACINTAMANI

*Editor*

P. Jayamma, M.A., M.Phil.
Telugu Pandit
G.O.M.L
Chennai - 600 005.

*General Editor*

Natana Kasinathan M.A.
Director
Department of Archaeology
Chennai - 600 113.

**Price Rs. 73/-**

G.O.M.L
1997

**அச்சிட்டோர்** தொலைபேசி – 854 56 70

இராயப்பேட்டை எழுதுப்பொருட்கள் அச்சு மற்றும்
தொழிற் கூட்டுறவு சங்கம் லிமிடெட், சென்னை – 14.

గవర్నమెంటు పబ్లికేషన్ నెం. 412
తెలుగు పబ్లికేషన్ నెం. 57

# స్వరచింతామణి

ఎడిటర్

పి. జయమ్మ ఎం.ఎ., ఎం.ఫిల్
తెలుగు శాఖ
గవర్నమెంట్ ప్రాచ్యలిఖిత భాండాగారం
చెన్నై - 600 005.

జనరల్ ఎడిటర్

నటన కాశీనాథన్ ఎం.ఎ
ఆర్కెఆల్జి విభాగం
చెన్నై - 600 113.

వెల.,రూ. 73/-

జి.వో.ఎం.ఎల్
1997

# சுவர சிந்தாமணி

## நூற் சுருக்கம்

சுவர சிந்தாமணி எனும் இந்தத் தெலுங்கு நூல். வடமொழிச் சுலோகங்களையும் அவற்றுக்குத் தெலுங்கு உரையும் கொண்டது.

நூலாசிரியர். உரையாசிரியர், இவர்கள் காலம் முதலியன அறியப்படவில்லை.

மூச்சு, வருவது உரைக்கும் நிமித்தம், காலப்பிரமாணம், ஞானம், நாடி, உணவு உட்கொள்ளும் முறை, தாம்பூலம் கொள்ளும் விதி, கர்ப்பம்தரித்தல், உடலுறவு கொள்ளுதல், நோய், போர், மழைவரவு, தானிய விளைச்சல் முதலிய பல்வேறு பொருள்கள் பற்றியும் சோதிடம் பார்த்தல் யாகம் முதலியவற்றை கூறும் நூல் இது. மூடநம்பிக்கை என்று இவற்றை முற்றிலும் ஒதுக்கிவிடக்கூடாது. தமிழ் மக்களின் பழங்கால வாழ்க்கை முறையை மெருகு குறையாமல் இது போன்ற நூற்களிலிருந்தே பெற முடியும். ஏனெனில் பழந்தமிழ் அறிவே, இது போன்ற நூல்களுக்கு மூலம்.

**முனைவர் சு. சௌந்தரபாண்டியன்**
எம். ஏ., எம். ஏ., பி. எட்., டிப்..வ. மொ., பிஎச்.டி
காப்பட்சியர்
அ.கீ.சு. நூலகம்.
சென்னை 5.

# OFFERINGS TO HOUSEHOLD DEITIES

**Dr. S. Soundarapandian**
M.A., M.A., B.Ed., Dip.Skt., Ph.D.
Curator
Govt. Oriental Manuscripts Library
University Library Building
Chennai - 600 005.

In our ancient sastras had been framed meticulous rules and regulations for almost everything common in human life.

Let us throw some light here on offerings to household deities.

The offerings in the form of food may be in any one of the following shapes:

1. Sruvam (spoon)
2. Tvajam (flag)
3. Man
4. Anthill
5. Chakra

**How much food should be offered?**

Very little; offerings only to the size of the jujuba fruit should be submitted for household gods. And such offerings should be taken and placed by the tips of our fingers.

The places and the gods remain at are as under:

| | God | Dwelling place |
|---|---|---|
| 1 | Sri Devi | Head side of bed |
| 2. | Badra Kali | Foot side of bed |
| 3. | Ganapathy | Cowshed |
| 4. | Rudra | Pillars |

| | | |
|---|---|---|
| 5. | Mitra | Exact place where cow is tied to |
| 6. | Varuna | Mortar |
| 7. | Ahirpputris | Well |
| 8. | All the above said 7 gods | Grinding stone |
| 9. | -do- | Fire |
| 10. | Brahma | Centre of house |

All these had been contemplated by our ancestors only to lead a careful and organised life which was not so easy as today. In this way, many anthropological truths could be inferred from the above account.

# SASTRAS ON TAKING FOOD

**Dr. S. Soundarapandian**
M.A., M.A., B.Ed., Dip.Skt., Ph.D.
Curator
Govt. Oriental Manuscripts Library
University Library Building
Chennai - 600 005.

We think that we are all expert in eating. But Sastras say 'no'.

Let us recount the various rules laid down in sastras regarding food taking at home as Vaidyanatha Dhikshita describes in his Smrtimuktapalam qoting different authorities:

1. One should wear Yajnyopavita before taking food.
2. He should besmere himself with fragrant scents etc. at the time of taking.
3. Only at two times, one in the day and another in the night, should anybody consume food (bhojanam)
4. Without care and intention, we should not eat food.
5. One should not eat food without taking bath.
6. He should perform before eating, pooja.
7. If one wants to live by dharmas, one should take food only after giving food to parents and acharyas.
8. Early morning, late night are not times to eat food.
9. One shouold see that five parts are wet while taking food namely, two hands, two legs and one mouth.

10. Sit on a raised seat for eating.
11. Sit facing east.
12. According to Vishnupurana one should wear a garland of flowers while eating.
13. If he is a brahmin, he should execute 'asamana' before consumption.
14. The surface for the placement of food should be without ups and downs.
15. Either with water or vibuti, one should form suitable mandala (outline), like square, triangle, circle etc. inside the area of which the food vessel should be kept.
16. Keep silence while consuming food.
17. Don't blow air onto the food.
18. Your left hand should be touching the food vessel.
19. Don't sit on seat made of leaf, iron or tile.
20. Your food plate may be made of gold, silver, copper, leaf of lotus or leaf of 'purasu' (Butea frondosa).
21. Plate made of bell-metal is more suitable for eating.
22. Never eat food keeping it on hand.
23. Cloth, backside of leaf and stone are no vessels to keep food materials while eating.
24. Never eat while you are standing.
25. Never eat in excess; The quantity one should take for one occasion is 32 morsels for those who run family, 8 morsels for sages and 12 morsels for those who live in forest.

# Twinkling Star

Svaracintamani with commentary is in a way an astrological work.

Author and commentator are not known.

The text runs in Sanskrit slokas which are in Telugu script.

Innumerable subjects like cultivation, war, sexual intercourse, rule of taking food, breathing, prognostication, rain etc. have been discussed here; but all have been linked to the 'time'.

Indian way of thinking in various fields can be looked upon here.

My thanks are due to our director Thiru Natana. Kasinathan M.A. for his continuous efforts.

**Dr. S. Soundarapandian**
*M.A., M.A., B.Ed., Dip. Skt., Ph.D.*
Curator, G.O.M.L.,
Chennai - 600 005.

# పీఠిక

## స్వరచింతామణి

## SWARACINTAMANI

శ్వాసప్రచారము నను సరించి ప్రశ్నఫలములను తెలుపు ప్రశ్నశాస్త్ర గ్రంథమిది. ఇందు ప్రశంసన, పిండోత్పత్తి, స్వరోత్పత్తి, కాలప్రమాణ సాంఖ్యానాడీ సంది, స్వరకర్మ, సాధారణ ప్రశ్న, వాతాస్వరవిధి జ్ఞానతత్త్వ జ్ఞానమూల స్వరధాతుమూల జీవచింతా, జలక్రీడ, భోజనతాంబూలవిధి, సంభోగ, గర్భజ్ఞాన, రోగ, యుద్ధ, వృష్టిలక్షణ, సస్యోత్పత్తి, అర్ఘ ఆంఖేట, పౌష్ణికాల, కాలవిజ్ఞాన, స్వప్నవిషయకములైన ఆయాశ్వాసములు ఇరువది అయిదుగా విభజింపబడినది. ఇందులో సంస్కృతమూల శ్లోకములను వానికి తెలుగు టీకయుగలదు.

ఇందులో ఉన్నదున్నట్లుగా D.No.2398 వ్రాసియున్నాను. డాక్టర్ ఎస్. సౌందరపాండియన్‌గారు మా క్యూరెటర్. నన్ను ప్రోత్సహించినందు వలననె ఈ పనిజరిగినది.

పి. జయమ్మ
తెలుగు పండితులు

# స్వరశాస్త్రం

## చింతామణి

(శ్లో) శ్రీమత్ప్రమథగణబసవారాధ్యాయనమః ।
సర్వేశు సర్వగం సర్వం సర్వభూతహృదికృతం ।
సర్వకార్యాకరసత్యా సర్వజ్ఞానము దీకృతం ॥ 1

(టీక) అంతరికి ఈ శుండైన సకలభూతములకు హృదయమందు ఉండి సర్వకార్యముల హృదయమందు ఉండి సర్వకార్యములు చేసే స్వామికి నమస్కరించి సకలజ్ఞానమున్ను తెలియతగినది.

(శ్లో) యస్మాదుత్పద్యతె విశ్వంపునర్యస్తస్మిన్ వితీయతె ।
తమహంశాశ్వతం వందెసమీరణ సదానుగాగ ॥ 2

(టీక) ఎవరివల్ల లోకంపుట్టి తిరుగా యవరియందు తిరుగుతున్నదొ శాశ్వతంబుగా ఉండె వాయుమార్గం. సంచారుండయిన దేవునికి నేను నమస్కరిస్తున్నాను.

శుభమస్తు స్వరచింతామణి.

(శ్లో) అవ్యక్తమవ్య యంశాంతం నితాంతంయోగినా ప్రియం ।
సర్వానంద స్వరూపం చతంవందె బ్రహ్మసర్వగం ॥ 3

(టీక) తెలియకూడని నాశరహితుండై యోగీశ్వరులయిన వారికి మిక్కిలి ప్రియుండై సర్వానందస్వరూపుడై సర్వసంచారుడైన బ్రహ్మను గుర్చి నేను నమస్కరిస్తున్నాను.

(శ్లో) ప్రభవం దేవ దేవేశంలోక నాధంబుగత్పతం ।
సర్వజ్ఞేశం నమస్కృత్యా దేవీవచనమబ్రవీత్ ॥ 4

(టీక) పుట్టుకలేని దేవదేవుండవై లోకనాధుండవై బుగత్పతియైన సర్వజ్ఞేశ్వరునికి నమస్కారించేసి జగన్మాతయగు పార్వతీదేవి అడిగిన వాక్యం.

(శ్లో) కరణంచనవారంచ కాలస్యగుళికస్యచ ।
అలాతతపాత విజ్ఞాతహోరాంచలది శెషతః ॥ 5

(టీక) కరణం వారం కాలంగుళికుడువై దృతివ్యతీపాత్ హూరలయొక్క విశెషం చెప్పెను.

(శ్లో) యంత్రమంత్రగ్రహాశ్చైవ సర్వేశంచబలంవినా ।
సర్వసిద్ధికరం జ్ఞానంకథయస్వం మహాప్రభో ॥ 6

(టీక) మంత్రయంత్రగ్రహములు దెవబలంవినాసకల కార్యములు తెలిశేజ్ఞానంతనకు చెప్పమని అడిగెను.

(శ్లో) సాధుసాదుమహాభాగే సర్వజ్ఞెచారుభాషిణి ।
అతస్త్వాంకధ్యతే దేవిభో పార్వతీతవప్రియె ॥ 7

(టీక) లెస్సలెస్సమహా పతివ్రతా సర్వజ్ఞురాలా మనోహరవాక్కుకల ధానవగువో పార్వతీ నీకు ప్రియమైన దానిని అడిగితివి. ఆ కార్యం గురించి చెప్పెదను.

(శ్లో) చింతామణీతి విఖ్యాతః చింతితంభువనత్రయం ।
యస్యవిజ్ఞాన మాత్రేణ చిత్తస్వేనసురా సురైః ॥ 8

(టీక) చింతామణియని పేరుగలిగి మూడులోకముల యందున్ను తలంచిన కార్యం తెలిశె టందుకు దేవదానవులు నిశ్చయించినదిగాన (నీకు తెలియజెప్పడమైనది).

(శ్లో) నవారకరణం హూరన వారగుళికస్తధా ।
స్త్రీలతా పారదాజ్ఞానెయస్మిన్ నబుద్ధి తెస్వకీ ॥ 9

(టీక) వారంతెలియనందుకు కరణంతెలియనందుకు కాలహూరగులిక కాలములు లెస్స తెలిశెటందుకు బుద్ధిజ్ఞానం చెప్పుతున్నాను.

(శ్లో) యంత్రమంత్రంస సంగ్రాహ్యం! శాదిభీశాంది బిస్తధా ।
భిద్యతేరిపు సంజాతాసస్వరేణయధా సుఖం ॥ 10

(టీక) అందుచేత మంద్రతంత్రములు తెలిశి గ్రహగతి ఫలం తెలిశె శత్రు సంహారముల భేదించేటందుకు స్వరము సుఖముగా తెలియవలెను.

(శ్లో) స్వరేభవేద్వాద శాస్త్రం స్వరంగాధర్వముత్తమం ।
స్వరేచవర్త తేలోకః స్వరమాత్మాను రూపకం ॥ 11

(టీక) స్వరమందు వేదశాస్త్రములు ఉత్తమమైగాం ధర్వవిద్యయందు చతుర్ద శలోకములుండును. స్వరం ఆత్మను తెలియ తెలుసునూ.

(శ్లో) ప్రశాసనంతు ప్రధమే పిండోత్పత్తి ద్వితీ య్యకం ।
తృతీయే స్వరోత్పత్తిః అధ్యేమేకధ ఇష్యతె ॥ 12

(టీక) ప్రశాసనం మొదటిది అధ్యాయం రెండోది పిండోత్పత్తి మూడోది స్వరోత్పత్తి. ఈ మూడు అధ్యాయనులు.





(శ్లో) కాలప్రమాణ సంఖ్యాతు చతుర్దె కధ ఇష్యతి ।
నాడి సంధిః పంచమేతు అజాపాలక్షణం స్మృతం ॥ 13

(టీక) కాలప్రమాణం నాలుగు అధ్యాయం అగును. నాడి సంధి అజపాలక్షణం 5 అధ్యాయం అనబడునూ.

(శ్లో) స్వరకర్మస్వరూపంచష ష్టెవక్ష్యా మహాక్రమాత్ ।
సాధారణ కృతప్రశ్న సప్తమె పక్ష్యతె స్ఫుటం ॥ 14

(టీక) స్వరకర్మం ఆరవ అధ్యాయం స్వరాకస్మికం ఏడవ అధ్యాయం చెప్పబడుచున్నది.

(శ్లో) వారస్వరస్య విజ్ఞానం పక్ష చైవాన్యయస్సచా ।
సంవత్సరస్య విజ్ఞానం అష్ట మెపక్షతె క్రమాత్ ॥ 15

(టీక) వారసంవత్సరం పక్షసంవత్సరం అయన సంవత్సరం సంవత్సరం స్వరం ఎనిమిదవ అధ్యాయమందు చెప్పబడెనూ.

(శ్లో) తపాతత్వస్య విజ్ఞానం నవమెకంధ ఇష్యతె ।
మూల స్వరస్య విజ్ఞానందశమెవక్ష్య తెస్ఫుటం ॥ 16

(టీక) తపస్సు పంచతత్వము విధానం తొమ్మిదవ అధ్యాయమందు చెప్పబడెనూ. మూల స్వరం పదియవ అధ్యాయమందు చెప్పబడినది.

(శ్లో) ధాతుమూలస్య జీవస్య చింతారుద్ర సంజ్ఞికే ।
ద్వాదశేతు జలక్రీడా అభిషెకస్తు కధ్యతె ॥ 17

(టీక) ధాతుమూల జీవచింత పదనొకొండవ అధ్యాయం. జలక్రీడా అభ్యంగన స్నానం పండ్రెండవ అధ్యాయంనందు వివరించి వ్రాయబడియున్నవి.

(శ్లో) త్రయోదశేభోజనం చనిర్వే షికరణం తధా ।
చతుర్ద శేతు తాంబూలం సంభోగం చత్రిపంచకం ॥ 18

(టీక) భోజనం నిర్వి షికరణం పదమూడవ అధ్యాయం తాంబూలం పదునాలగవ అధ్యాయం. సంభోగం పదునైదవ అధ్యాయంనందు విశదముగా తెలుపబడియున్నది.

(శ్లో) గర్భా ధ్యాయంషోడశేతుదిగ్వ్యాషి జీవనాడికా ।
యుాధ ధ్యాత ప్రసంగాచ కధ్య తీష్టాదశంతధా ॥ 19

(టీక) గర్భాధ్యాయం పదునారవ అధ్యాయం, దిగ్వ్యాది జీవనాడి పదునేడవ అధ్యాయం, యుద్ధాధ్యాయం పదునెనిమిదవ అధ్యాయముగా చెప్పబడెను.

(శ్లో) ఏకోనవింశతిధ్యాయే వృష్టి లక్షణముత్తమం ।
సస్యోత్పత్తిశ్చ విజ్ఞానం వింశాద్యాయశ్చ కధ్యతే ॥ 20

(టీక) వృష్టి లక్షణం పందొమ్మిదవ అధ్యాయం, సస్యోత్పత్తి ఇరువదవ అధ్యాయ వివరం.

(శ్లో) క్రయ విక్రయ కశ్చైవయేక వింశతికధ్యతే ।
ద్వావింశేజలభేటి స్యాత్, నభేటస్తు కధ్యతే ॥ 21

(టీక) క్రయ విక్రయం ఇరువదియొకటవ అధ్యాయం, జలవెంట వనవెంట ఇరువై రెండవ అధ్యాయంన కలదు.

(శ్లో) త్రయోవింశః పొష్ణయోగం సూర్య చంద్రాది తారకం ।
చతుర్వింశతి కాలుస్య విజ్ఞానంబహు దాస్పుటం ॥ 22

(టీక) పొష్ణయోగం ఇరవై మూడవ అధ్యాయంన. కాలజ్ఞానం ఇరవై నాలగవ అధ్యాయంన కలదు.

(శ్లో) పంచవింశతి స్వప్నంచ స్వరచింతామణి రితం ।
ఏతత్ జ్ఞానంతుయోవేత్తి సయోగిత్యుచ్య తెబుదైః ॥ 23

(టీక) స్వప్నాధ్యాయం ఇరవై అయిదవ అధ్యాయం, స్వరచింతామణియనె గ్రంథాంతరమందు చెప్పినది. ఈ ఇరవై అయిదు ముల స్వరూపజ్ఞానంయెవ్వడు తెలిశినాడో అతడే యోగీశ్వరుడు అని చెప్పవచ్చును. బుధులుచేతను ఇత్యుమా మహేశ్వర సంవాదె స్వరచింతామణౌ ప్రశంసను నామః ప్రధమోధ్యాయః శ్రీగురుభ్యోనమః

ఇది శ్రీ ఉమామహేశ్వర సంవాదం అనె శాస్త్ర గ్రంధమునందుగల
స్వర చింతామణియను దానియందు ప్రశంసనం అనునడి
ప్రధమాధ్యాయం సంపూర్ణముగా ముసిగినది.



## 2. ద్వితియోధ్యాయః

(శ్లో) పిండొత్పత్తి ప్రవక్ష్యామి స్వరస్యోదయకారణం ।
యావత్యేకంత్రిధా పశ్చాత్స్వర తృష్టం చధాస్ఫుటం ।
పంచవాపునరే కస్య పంచవింశ్గతితః పునః ॥ 1

(టీక) వో పార్వతీ స్వరోదయానకు కారణమైన పిండొత్పత్తి క్రమం నీకు వివరముగా చెప్పుచున్నాను. స్వరం వకట అదే మూడు రూపాలు. అదె అయిదు రూపములు అవును. ఆ ఆయిదున్ను వకటికి అయిదేశి వంతున మరల అయిదు విధములు అవును.

(శ్లో) శరీరె సర్వసంభూత స్వరే నాడిసమాశ్రితః ।
స్వరనాడీ స్వరూపార్ధ శరీరం చాత్రకధ్యతే ॥ 2

(టీక) శీరమందు స్వరంపుట్టును, స్వరమందు నాడి ఉండును. స్వరనాడీ తెలిశెనిమిత్యముగా శరీరమును చెప్పబడును. (శరీర విషయమగు వివరమును మొదట చెప్పెదనూ)

(శ్లో) శరీరం పిండమిత్యుక్తం తతఃపిండ నిలుష్యతె ।
శుక్ల శోణిత సమ్మిస్త్రం చైతన్యేనా ప్యధిష్టితం ॥ 3

(టీక) శరీరం పిండమనబడును. ఆ పండమంందు శరీరం అణుగును. అదె శుక్ల శోణితముతో గూడి చైతన్యమై ఉండును.

(శ్లో) దినేదినేక శకలంపంచా హదపి బుద్బుదం ।
దశాహం శోణితంత స్మాస్నాసావేశిత పక్షణః ॥ 4

(టీక) దినదినం ఒక తుంపెరవులుకను. అయిదు దినములకు బుగ్గ అవును. పది దినములకు నెత్తురు అవును. పదునైదు దినములకు బటువు అగును. ఒక నెలకు గూడువలె అవును.

(శ్లో) వాసరాణాంతు వింశత్యాఘన మంసంభవేత్తతః ।
నానాపంచవింశత్యాతత్స ద్వంతురితం భవేత్ ॥ 5

(టీక) ఇరవై దినములకు మాంసముద్ద, 25 దినములకు మనిషి రూపను అవును.

(శ్లో) పంచభూతా న్వితం మాహేమాసద్వేమేదపాన్వితం ।
మాసత్రయే సమజాస్తి, చతుమాన సాంగుళీయకం ॥ 6

(టీక) ఒక నెలకు పంచభూతములు కూడును. రెండు నెలలకు నిడుపు అండ్డం అవును. 3 నెలలకు యెముకలు మాంసం కలుగును. నాలుగు నెలలకు అంగము తీరును.

(శ్లో) పంచమేమాసిక ర్నాక్షి నాసమంత్కా౹ దితంప్రమాత్, ।
కంతరుద్ధోధత్పత్తిః మాసషెష్టెప్రజాయతె ॥ 7

(టీక) 5 నెలలకు చెవులు, ముక్కు, కన్నులు, నోరు మొదలైన నవద్వారములు పుట్టును. 6 నెలలకు వేళ్ల మొదలు అవయవములు లెస్స అభివృద్ధి అవును.

(శ్లో) నవమే మాసి సంజ్ఞాతేస్మరణం తస్యాజాయతే ।
నవమెదశమేవాపి ప్రాణతోగర్భ ముత్స్యా రేత్ ॥ 8

(టీక) 9 నెలలకు తన జీవజ్ఞానం వచ్చును. పదొ నెల ప్రాణముతో పుట్టును.

(శ్లో) సప్తమే మాసి సంప్రాపైసముత్పన్నోపి జీవతి ।
అల్పాయురల్ప సత్యశ్చక్షీణధాతుశ్చరోగవాన్ ॥ 9

(టీక) 7 నెలపుట్టిన శిశివు బ్రతుకును. అల్పాయువు కొంచము తీక్షిణంగలిగి యుండును. అల్పధాతువురోగస్తుడౌను.

(శ్లో) అష్టమే మాసి సంజ్ఞాతే కధనం భోన్నజీవతి ।
మాతురాసవదేహెశ్చ చలనంతస్య జాయతే ॥ 10

(టీక) 8 నెలపట్టిన శిశువు యేరీతిన బ్రతుకును తల్లిదేహమందున్న శిశువుదేహ మందున్న ప్రాణము తిరిగుచువుండును. తల్లిబిడ్డ రెండిలో వఖటి మోసం వచ్చును. ఆ బిడ్డ బ్రతుకుట దుర్లభం.

(శ్లో) షోడశర్తు నిశాస్త్రీణాంతస్మిన్యుగ్మాను సంవిశేత్ ।
యుగ్మాసుప్రత్రజాయంతేస్త్రీయే యోజాసురాత్రిఘ ॥ 11

(టీక) స్త్రీలకు ఋతువు మొదలు. 16 దినము కళలు యెచ్చి గర్భం నిలుచును. కాబట్టి సరిదినమందు కూడి గర్భం నిలిస్తె పురుషుడు పుట్టును. బేశిదినమందు కూడి గర్భం నిలిస్తె స్త్రీ పుట్టును.





(శ్లో) తస్మాద్యుగ్మాసు పుత్రార్ధి సంజ్ఞాదార్త వంస్త్రీయం ।
స్త్రీ శుక్లాధిక్యతే నారిప్రంశుక్లాదిక్యతః పుమాన్ ॥ 12

(టీక) కాబట్టి పుత్రార్ధి యైన వాడు. సరిదినముల (నాల్గవదినం) యందు ఋతుస్నానం చేశిన స్త్రీని కూడును. స్త్రీరేతస్సు అధికమైతె ఆడది పుట్టును, పురుషుని వీర్యం అధికమైతే మొగవాడు పుట్టును.

(శ్లో) రాత్రౌ చదుర్ధ పుత్రస్య అల్పాయు ధన వర్జితః ।
పంచమ్యాం పుత్రిణీ నారీంషష్ఠ్యాం పుత్రమరుధ్యమః ॥ 13

(టీక) స్తానదినం రాత్రి గర్భం నిలిచి పుట్టిన మొగవాడు అలయు దరిద్రడౌను 5 దినం కూతురు 6 దినం మధ్యముడైన కొడుకు పుట్టును. (ఐదవ దినం నందు స్త్రీ ప్రభు కలుగును. ఆరవ దినంన భోగింపగా గర్భం నిలచి పుట్టిన శిశువు మగవాడు, మధ్య ముడగును.)

(శ్లో) సప్తమ్యాం పుత్రిణీనారీ అష్టమ్యాం శ్రియుతః పుమాన్ ।
ప్రతి వ్రతౌచనవమే దశమే సుతశ్రేష్ఠవాన్ ॥ 14

(టీక) 7 దినం కూతురు- 8 దినం మహదైశ్వర్యవంతుడైన కుమారుడు - 9 దినం పతివ్రతగా పుట్టును. 10వ దినం శ్రేష్ఠవంతుడైన కుమారుడు పుట్టును.

(శ్లో) యేగాదశ్యామ ధర్మస్త్రీ ద్వాదుశ్యాంతః పురుషోత్తమః ।
త్రయేదశ్యాందుష్టచారి (వర్ణె) సురుప సంకరకారిణీ ॥ 15

(టీక) ఏకాదశి 10 దినం అధర్మరాలైన కూతురు - 12 దినం పురుషోత్తముడైన కుమారుడు - 13 దినం కూతురు వర్ణ సంకరముగా వుద్భవించును.

(శ్లో) ధర్మద్వజ కృతజ్ఞశ్చ ఆవేదిద్వాతౌ వ్రతః ।
జాయతెతుచతర్ధ శ్యాంగుణాఘ్నై ర్జ గతఃపతిః ॥ 16

(టీక) 14 దినం పుట్టిన కుమారుడు ధర్మము జేయును. క్రతువులు జేయును. దృఢవంతుడై ఆత్మజ్ఞానం తెలిశి సద్గుణముల చాతను భూమికి రాజౌను.

(శ్లో) రాజపత్నీ మహాభాగారాజ వంశ గతాధవా ।
జాయతె పంచదశ్యాంతుబహు పుత్రుప్రతివ్రతా ॥ 17

(టీక) 15 దినం గర్భం నిలిచిన కూతురు పట్టపు దేవియగును. అదిక భాగ్యం కలుగును. రాజవంశమందైనను పుట్టును. బహుపుత్రులను గని పతివ్రతగా వుండును.

(శ్లో) విద్యాలక్షణ సంపన్నః సత్యవ్వాదీ జితేంద్రియః ।
సమస్యాత్సర్వ భూతెషు షోడశే జయతేపుమాన్ ॥ 18

(టీక) 16 దినం గర్భం నిలచిన కుమారుడు మహావిద్యా ప్రవీణుండై సర్వలక్షణ సంపూర్ణుండై సత్యవాక్కు గలిగి జితేంద్రియుండైన కలజన మిత్రుండై వుండును.

(శ్లో) అస్తినిమజ్జ శుక్లంచ పితురంశా అమిమతాం ।
రక్తరాగమాలి మాంసంచమాతు రంశా అమీమతాం ॥ 19

(టీక) ఎముకలు, మెదడు, వీర్యం ఈ మూడున్ను తండ్రి యంశమునకు సంబందించినది. నెత్తురు, రోమములు, మాంసం ఈ మూడున్ను తల్లియంశమునకు సంబందించిన దగును.

(శ్లో) రోమత్వ క్ప్రలనాన్యస్తి పృధివ్యంశ ప్రకీర్తి తః ।
అపాంశశుక్ల విణ్మూత్రనిద్రాలస్యాది కధ్యతే ॥ 20

(టీక) రోమములు, చర్మములు, మాంసం, ఆస్తి - ఈ నాలుగున్ను పృధ్వియంశ - శుక్లం విష్ఠామూత్రం నిద్రాలస్యం ఈ అయిదున్ను అప్పె అంశ అని తెలియనగును.

(శ్లో) క్షుతృష్ణదేహకాంతిశ్చ భవేదంశ శ్చతెజసః ।
అకుంభ సంప్రసరణ ధావనం వల్లన స్తధా ॥ 21

(శ్లో) నిరోదశ్వాసఃకధిత వాయోరంశ అమీమతా ।
కోపోలజ్జా భయం మోహదాకా శాంశసతేజసః ॥ 22

(టీక) ఆకలి, దప్పి, దేహ కాంతి. ఈ మూడున్ను తేజస్సు యంశ - ముణుచుకొనుట, చాచుకొనుట పారుట కదలుట వణుకుట, నిలుచుట - ఆరున్ను వాయువుయంశ. కోపం, శిగ్గు, చయం, మ్మోహం. ఈ నాలుగున్ను ఆకాశాంశయనంబడును.

(శ్లో) జింహ్మకత్వకర్న నాసాక్షిస్యాజ్ఞానేం ద్రియపంచకం ।
వుపస్తగంధావాక్షాణి పాదకర్మేంద్రియం మతం ॥ 23

(టీక) నాలిక, త్రోలు, చెవులు, ముక్కు, కన్నులు - ఈ ఐదున్ను జ్ఞానేంద్రియ మనంబడును. వుపస్తం, ఆసనం, వాక్కు, చెతులు, కాళ్లు - ఈ ఐదున్ను కర్మేంద్రియములు అనబడును.





(శ్లో) చతుర్ద శదళం స్యాదా ధారేవుప స్థచషడ్డళం ।
నాభేర్ద శదళం ఫేనం సూర్య సంఖ్యాదళం హృది ॥ 24

(టీక) మూలాధారమందు నాలుగు దళాల పద్మం యోనియందు ఆరు దళాల పద్మం - నాభియందు పది దళాల పద్మం - హృదయమందు 12 దళాలుగల పద్మం వుండును అని ముఖ్యముగా తెలిసుకొనవలెను.

(శ్లో) కంఠేతు (షో) షోడశదళం భృమధ్యే ద్విదళం తధా ।
సహస్రదళ మాఖ్యాతం బ్రహ్మరంధ్రేతు పంకజం ॥ 25

(టీక) కంఠమందు 16 దళాలుగల పద్మం కనుబొమ్మనడుమ రెండు దళాలుగల పద్మం, బ్రహ్మ రంధ్రమందు వేయి దళాల పద్మమనబడునూ అని తెలియదగినది.

(శ్లో) ఏతాని సప్తపద్మాని చక్రాఖ్యాదిప్రచక్షతె ।
దేహమధ్యస్థతోనాఢ్యో బహుమాపస దింతధా ।
జ్ఞానవ్యంతు బుధైర్నిత్యం స్వతేహే జ్ఞానహేతవె ॥ 26

(టీక) ఈ ఏడు పద్మములున్ను సప్తచక్రమనబడును. దేహమందు వుండి నాడులు బహురూపములు విస్తారముగా వుండును. ఇది పెద్ద లైనవారు ఆత్మజ్ఞానము నిమిత్యం అవశ్యం తెలియతగినది.

(శ్లో) సప్తవింశతి నక్షత్రం సప్తద్వీప నవగ్రహాః ।
శరీరాభ్యం తరేదేవియోవీక్ష సభవేద్గురుః ॥ 27

(టీక) 27 నక్షత్రములున్ను - ఏడు ద్వీపాలున్ను - తొమ్మది గ్రహములున్ను శరీరమందు యెవడు తెల్సుకున్నాడో వాడే గురుడు అని తెలిసికొనదగును.

(శ్లో) సంగరాన్ సప్తదేవాశ్చచత్వారోష్ట విశస్తధా ।
శరీరాభ్యంతరేదేవియో విక్షేసభ వేద్గురుః ॥ 28

(టీక) సప్తసముద్రములన్ను నాల్గు వేదములు అష్ఠదిక్కులున్ను శరీరమందు తెలిశినవాడు గురువు.

(శ్లో) బ్రహ్మవిష్ణుశ్చ రుద్రశ్చ ఆదిత్య శ్చంద్రదేవతాః ।
శరీరాభ్యంతరేదేవియో వక్షేసభవేద్గురుః ॥ 29

(టీక) బ్రహ్మ-విష్ణు-మహెశ్వరలున్ను సూర్యచంద్రుడు మొదలైన దేవతలున్ను తన శరీరమందు తెలుసుకున్నవాడె గురువు అనబడునపు.

(శ్లో) బ్రాహ్మణః క్షత్రియోవైశ్యాశూద్రాశ్చ కాంత్యజాతయః ।
శరీరాభ్యంతరేదేవియో విక్షేసభవేద్గురుః ॥ 30

(టీక) బ్రాహ్మణ, క్షత్రీయ, వైశ్య శూద్ర అంత్యజాతులను తన శరీరమందు తెలిశిన వాడె గురువు అనబడును.

(శ్లో) ఏవం విజ్ఞాత్యుమాదేవి సుసేవాచకారయెత్ ।
గురుతుష్టేభ వేద్యస్య తస్యలాభంపదేపదే ॥ 31

(టీక) ఇది తెలియవలెనెనుడు కోరికగల వాడు గురుసేవ చేసి గురువును సంతోషపడచేస్తున్నాడొ వానికి కావలశ్ని విద్యాలాభం కలుగును.

(శ్లో) విద్యాగ్రహీత్వా సర్వాశ్చనూదాసీనం భవేద్యది ।
తత్రితిష్ఠతి విజ్ఞానంశ్రేఘ్రుశిష్టిత పక్షవాన్ ॥ 32

(టీక) గురువు దగ్గర విద్య గ్రహించిన తర్వాత ఉదాసీనం యెవరు చేస్తున్నాడో వానికి అజ్ఞానం సంభవించును. విద్య ఫలించదు. అదియే రీతియంటే పక్షులకు మాటనేర్పిన వాని విడిచిపెట్టి పక్షులలో చేరుకుంటే ఆ మాటలు యేతీరున పనికిరాదో అటువలెనే వుండునూ

ఇత్యూమా మహెశ్వర సంవాదే స్వరంచింతామణౌ పిండోత్పత్తిర్నామ
ద్వితియోధ్యాయః స్వరచింతామణియను గ్రంధంన
ద్వితీయాధ్యాయం ముగిసెను.



# 3. తృతీయ అధ్యాయం

(శ్లో) స్వరోత్పత్తిం ప్రవక్ష్యామి శ్రుణుదేవి సవిస్తరం ।
సర్వేషాంప్రాణి నామేవ స్వర ఏవాది కారణం ॥ 1

(టీక) స్వరోత్పత్తి విస్తారముగా చెప్పుతున్నాను. శ్రుణు, హే పార్వతీ, సకలప్రాణులకున్ను స్వరం ముఖ్యకారణము అనుట నిశ్చయం.

(శ్లో) నాభేరధస్థ పద్మాద్వాదం కూరా ఇవనిర్గ (తా)ఃత ।
ద్విసప్త తిసహస్రాణి దేహమధ్య స్థితాతవః ॥ 2

(టీక) నాభికి దిగువను మీదనున్న మోదలకవలె బయలుదేరి డెబ్బైరెండు వేలనాడులు దెహమధ్య మందుండును. ఇది నాడుల పుట్టుయనబడును.

(శ్లో) తిర్యగూర్ధ్వ పదాశ్చైవ వ్యాప్యదేహస్సమంతతః ।
చక్రవత్సం స్థితాదేహేసర్వే ప్రాణసమాశ్రితః ॥ 3

(టీక) అడ్డముగాను పొడవుగాను దేహమాద్యంతం వ్యాపించి చక్రంవలె సకలమైన వాయువులున్ను ప్రాణవాయువును అనుసరించి వుండును.

(శ్లో) నాభీస్త కుండలీశక్తిః భజంగాః కార రూపిణి ।
ఊర్ధ్వగా దశనాడ్యస్తుదశైవాదస్తుతామసః ॥ 4

(టీక) నాభికి దిగుప కుండలి స్థానమందు పాము ఆకృతిగా వుండి పొడవుగా పదినాడులున్ను దిగువగా పదినాడులున్ను వుండును.

(శ్లో) తాసాంసూక్ష్మ ముఖీనాంతు మధ్య చక్రాయవుత్తమం ।
ఇడాచపింగళా చైవసుఘుమ్నాచేతితా స్త్రియః ॥ 5

(టీక) ఆనాడులు సూక్ష్మముఖంగా చూచెటప్పుడు చక్రమధ్యమందు వుత్తమమైన ఇడపింగళ సుఘుమ్న అనెమూడు నాడులు అగును.

(శ్లో) తాసాంసూక్ష్మ ముఖీనాంతు ముఖ్యాస్యదశనాడికాః ।
ఇడాచపింగళా చైవసుఘుమ్నాచతతఃఫరం ॥ 6

(శ్లో) గాంధారీహస్తి సింహోచ పూషలంభూషితం తథా ।
కుహకాశంఖినీ చాధా శారధేతిసమానతః ॥ 7

(శ్లో) ఏతాని దశనాడీ నాంనామానికధితా నితె ।
ఇడాచ పింగళాచైవ సదావహతి మారుతః ॥ 8

(టీక) ఆనాడులలో సూక్ష్మముగా చూచిన యెడల బలమైనవి - పదినాడులు వాటి పెరు ఇడయనిన్ని - పింగళ మన్నిసుషుమ్నమనిన్ని, గాంధారి అనిన్ని - హస్తిజిహ్మయనిన్ని - పూషలంభూషితం అనిన్ని కహకాయనిన్ని శంఖిని యనిన్ని శారదయనిన్ని పదినాడులు. ఇడ అనెదిన్ని - పింగళ మనెదిన్ని సర్వకాలమున్ను వాయువు కొట్టును.

(శ్లో) సుషుమ్నాకాలమార్గేణ బ్రహ్మరంధ్రె వహిత్పదా ।
పూషలంభూషితం చైవ చక్షు పూర్వం వహెత్సదా ॥ 9

(టీక) సుషుమ్న కాలం యొక్క మార్గం బ్రహ్మరంధ్రమందు వుండును. పూషలమున్ను భూషితమనెదిన్ని కన్నులయెందు వుండును.

(శ్లో) గాంధారిహస్తి జింహ్మాచకర్న ద్వారె వహిత్సదా ।
కుహకూర్మదయోర్మద్ధె శంఖినీలింగ రంధ్రకే ॥ 10

(టీక) గాంధారి హస్తిజింహ్వా ఈ మూడున్ను చెవిద్వారమందుండును. కుహక మనునది గుదయందు వుండును. శంఖిని లింగ రంధ్రమందు వుండును.

(శ్లో) ముఖద్వారే శారదే చవహతేనాత్రసంశయః ।
ఏతాని నాడిస్థానానికధి తానివరాననె ॥ 11

(టీక) నోటియందు శారదయ నేడి వుండును (నాడులయొక్క స్థానములను వివరించి చెప్పుచున్నాను. ముఖద్వారమందు శారదయనే నాడియుండును. ఈ విధముగా నాడులు స్థానములను తెలిసికొనవలెను.) ఈ క్రమం పదినాడుల స్థానమని ఓ పార్వతి తెలుసుకొ.

(శ్లో) ప్రాణోపానస్సమానశ్చదాన వ్యానసతః పరం ।
నాగశ్చకూర్మేక్రకరదెవ దత్తధనంజయః ॥ 12

(శ్లో) ఏతానిదశవాయు వానాం. నామాని కధితానిచ ।
వాయునాం స్థానకర్మాణి కథయామి తవప్రియే ॥ 13

(టీక) ప్రాణం అపానం సమాసం వుదానం వ్యానం నాగం కూర్మందేవదత్త ధనం జయ ఈ పదిన్ని దశవాయువులు. ఈ వాయువులు స్థాన కర్మములు నీకు చెప్పెనూ.





(శ్లో) తేషాం ముఖ్యతరప్రాణో నాభికంధర సంస్థితః ।
చరత్యానన నాయాసిం నాభౌహృదయ పంకజే ।
శబ్దోచ్చారణ నిశ్వాసోస్వాసకాసాది కారణం ॥ 14

(టీక) ఆ పదినాడులలో నున్న ముఖ్యమైనది ప్రాణవాయువు నాభిగుహ అంచయందు వుండును. ముఖ్ఖ, నాసిక, హృదయం నాభి. ఈ నాలుగు స్థలముల సంచరించును. నాభియందు శబ్ధం, నోటి యందు వుచ్చారణం, ముక్కున శ్వాసం, హృదయమంద గ్గున్నుపుట్టునూ.

(శ్లో) అపానస్తుగుదె లింగేకటి జంఘోదరేశుభః ।
నాభిస్కంధేచ వృషణం ఊరుజానంచతిష్ఠతి ॥ 15

(టీక) అపాన వాయువు ఆసన మందు లింగమందు, పిరుదుల యందును జంఘముల యందును, నాభియందును, వృషణముల యందును, తొడల యందును, మోకాళ్లు - ఈ స్థానములయందు వుండును.

(శ్లో) అస్యమూత్ర పురీషాది విసర్గః పరికీర్తితః ।
వానోక్షీ శ్రోత్రగుల్భెషుకట్యాంఘ్రాణి షుతిష్ఠితి ।
ప్రాణోపానపరిత్యాగః గ్రహణోయ స్యకర్మణః ॥ 16

(టీక) ఆహ ఆపాన వాయువు మూత్రపురీషములు విడువబడును. వ్యానవాయువు కన్నులు, చెవులు, కాలి మడిమెలు, పిరుదు, ముక్కు యందు వుండుకొని వాయువు లోపలికి పోయి వెలుపలికి వస్తువుండునూ.

(శ్లో) సమానోప్యస్య చరితం శారీరం వహ్నినాసహా ।
ద్వీసప్తతి సహస్రాణి నాడీరంధ్రేషుతిష్ఠతి ॥ 17

(టీక) సమాన వాయువు శరీరమందు జటరాదితో గూడి డెబ్బది రెండువేలనాడి రంధ్రములయందు వుండును.

(శ్లో) భూక్త్యాపితరేర్స్యా సమ్యక్ సానాయ్యే దేహపుష్టికృత్ । 18

(టీక) భోజనములు చేసి రసాయనములు తాగినది దేహమంతా వ్యాపించి దెహపుష్ఠ కలుగును.

(శ్లో) ఉదానః కంఠవసతి హస్తయోరంగే సర్గీదిఘు ।
కర్మస్స దేహ్యావయవో్క్రమణాది ప్రకీర్తితః ॥ 19

(టీక) ఉదానవాయువు కంఠమందు వుండును. చేతులు కాళ్లు మొదలైన అంగముల సందుల యందు వుండును. దాని కార్యం చాచుట, మాణంచుట, కదలుట.

(శ్లో) ఘోషేధనం జయాజ్ఞెయః కదనేకృకర స్తధా ।
జృంభయోదేవదత్తస్య తధారెనామకః ।
వున్మిలనోభవెత్కూరోద శైవం మారుతం మతః. ॥ 20

(టీక) ఘోషంథనం జయము మాట్లాడుట. కృతకరం, అంగిళికేదేవ దత్తంనారుట నాగము కన్నులు మూసి తెరుచుట కూర్మము ఈ క్రమం పదివాయువు చెర్యలు తెలిసికొనదగినది అనుట.

ఇత్యుమామహేశ్వర సంవాదె స్వర చింతామణౌ
స్వరోత్పత్తిర్నా మతృతీయ్యోధ్యాయః.
మూడవ అధ్యాయం పూర్తి.



# 4. చతుర్ద అధ్యాయం

## కాల ప్రమాణం

(శ్లో) అధవక్ష్యే మహాదేవి కాలస్యమానముత్తమం ।
శ్వాసనిశ్వాస భేదేన జ్ఞాతవ్యంచ సదా బుధైః ॥ 1

(టీక) హే పార్వతి అనంతరమందు కాల ప్రమాణం చెప్పేను. అది శ్వాస నిశ్వాస భేదము వల్ల సార్వకాలం పెద్దల చాత తెలియదగ్గది. దానిని నీకు చెప్పుచున్నాను.

(శ్లో) స్వాసోచాంతః స్థితిః ప్రాణః షడ్భిః ప్రాణెఫలం స్మృతం ।
ఫలానాంషష్టి రేవస్యాత్ ఘటికా కాలదుందుభిః ॥ 2

(టీక) (శ్వా) స్వాసము లోపలికి పోయి వెలుపలికి వచ్చుట - అది ప్రాణమన బడును. ఆ ప్రాణములు ఆరు. అయితే ఫలమనబడును. ఆఫలములు 60 అయితె ఘడియ అనబడును. ఇదియే కాలదుందిభి అనబడునూ.

(శ్లో) ప్రాణానామధికం షష్టిఘటికానాం శత త్రయం ।
భవంతి ప్రహరే పూర్ణే శతానాం సప్తవింశతిః ॥ 3

(టీక) ఆకాల దుందుభి ఘడియకు ప్రాణము మున్నూట అరవై. ఒక ఝామకు ప్రాణములు 2700 అనంబడును.

(శ్లో) ఘటికాభిర హోరాత్రం షష్టిభిస్తెన జాయతే ।
దినత్రింశ రహఖ్యాతునిశాది త్రింశా దిరుచ్యత ॥ 4

(టీక) అటువంటి ఘడియలు 60 ఆయితె ఒక దినం. అటువంటి దినములు 30 అయితె ఒక నెల అగుచున్నది. ఈ విషయం సులభముగా తెలియచున్నది. దీని తర్వాత ఇంకను చెప్పెదను.

(శ్లో) మాసత్రింశ దహోరాత్రః ఋతురేణ ద్వామాసతః ।
ఋతు జేః షడ్భిబ్దస్యాత్ అయనం ఋతుభిస్త్రయం ॥ 5

(టీక) అట్లా దినములు 30 - కూడితే ఒక నెల రెండు నెలలు ఒక రుతువు. 3 మారతములు ఒక అయనం. ఋతువులు 6 ఒక సంవత్సరం.

(శ్లో) అహ్నాషష్ఠాధికానిస్యు శతానిత్రీణి వత్సరే ।
మాససంక్రాంతి యోవాపిద్వాదశ్చైవ ప్రకీర్తితః ॥ 6

(టీక) ఒక సంవత్సరామునకు మున్నూట అరువై దినములు. మాస సంక్రాంతులు 12 కూడితె ఒక సంవత్సరం.

(శ్లో) శతేషడ్దశేయుక్తాని సహస్రాణ్యేక వింశతిః ।
ఘటకావత్సరేఘూర్నె వదంతి కాలవే దినః ॥ 7

(టీక) ఘడియలు ఒక సంవత్సరామునకు 21600 శ్వాసములు కాలవేదులు చెప్పబడినవి.

(శ్లో) మాసేయేస్తు మనుష్యాణాం పక్షద్వయ కారయేత్ ।
తన్విశుణు మహోరాత్రం వేదితవ్యం ప్రయత్నతః ॥ 8

(టీక) ఒక నెలకు శుక్ల కృష్ణపక్షములు 25 దినములున్ను ఒక నెల. ఇటు కూడితె ఒక నెల. ఆ నెల పితృదేవతులకు ఒక దినం అగుచున్నది.

(శ్లో) యోవత్సరోమనుష్యాణాం అయనం ద్వంద్వేసంయుతః ।
దేవానాంత దహోరాత్రం వేది తవ్యంత్రయ త్సతః ॥ 9

(టీక) రెండు అయనములు ఉత్తరాయణం, దక్షిణాయనం కూడిన దినం మనుష్యులకు ఒక సంవత్సరం. అది దేవతలకు ఒక దినం అగును.

(శ్లో) చతుర్యు గసహస్రాణి దినం సృష్టికృతో భవేత్ ।
యావతీ తానిశాతద్వత్ సర్వంసంహా రకారణాం ॥ 10

(టీక) కృత త్రెతా ద్వాపరకలియుగములు - 4 యుగములున్ను వేయితె పలువస్తె బ్రహ్మకు ఒక పగలు అగుచున్నది. ఈ క్రమం అయితె పలువస్తె రాత్రి బ్రహ్మకాలమనం బడును

(శ్లో) క్షీయ్యతేమాన వాస్సర్వే పతతింద్రాశ్చతుర్దశ ।
ప్రళయం యాంతిభూతాని బ్రహ్మణో దివసంతథా ॥ 11

(టీక) మనుష్యులున్ను పదునాల్గు ఇంద్రులున్ను సకల ప్రాణులున్ను బ్రహ్మ దినమందు నాశం పొందుదురు.

(శ్లో) చతుర్యగ సహస్రాభ్యాం అహో రాత్రం భవిష్యతి ।
ఏవం బ్రహ్మజగత్కర్త శతవర్షా ణి జీవతి ॥ 12

(టీక) నాలుగు యుగములు రెండు వేలతేపలువస్తె బ్రహ్మకు ఒక దినం. ఈ క్రమం బ్రహ్మ నూరు నంవత్సరములు బ్రతుకును.





(శ్లో) బ్రహ్మణా జీవితా తేనవైష్ణవంచ భవె దినం ।
ఏవం విధస విష్ణాశ్చశతవ వర్షాణి జీవతి ॥ 13

(టీక) ఒక బ్రహ్మ పట్టం విష్ణువుకు ఒక దినం. ఈ క్రమం విష్ణువుకు నూరు సంవత్సరము బ్రతుకునూ. (బ్రహ్మ అయుస్సు నూరు సంవత్సరములు విష్ణువుకు ఒక దినం. ఈ క్రమంగా విష్ణువు 100 సంవత్సరములు బ్రతుకునని తెలియును.)

(శ్లో) విష్ణోరబ్దశతే నైవరుద్రస్య దివసా భవేత్ ।
ఏవం విధోమహాదేవోశత వర్షాణి జీవతి ॥ 14

(టీక) విష్ణువుకునూ రెండ్లు రుద్రునకు ఒక దినం. ఈ క్రమం రుద్రుడు నూరు సంవత్సరములు బ్రతుకును.

(శ్లో) కల్పో బ్రహ్మ దినం ప్రోక్తం మహాకల్ప హరె ర్దినం ।
ఆదికల్ప మహాశంభోర్యేవం కాలపరంపరా ॥ 15

(టీక) బ్రహ్మప్రళయ కల్పము విష్ణు పళయం మహా కల్పం రుద్రప్రళయమునకు ఆది కల్పం అనబడును. శ్వాసం మొదలు ఆదికల్పం వరకు గణన చేసినది. ఈ క్రమం కాలంయొక్క గతి నడిచేది.

(శ్లో) అథకే బహునోక్తేన యావత్సంఖ్యా ప్రవర్తతే ।
తావత్కాలంభయం పుంసాం ఇతి శాస్త్ర స్యనిశ్చయం ॥ 16

(టీక) వూరకె బహుశా చెప్పనందువల్ల ప్రయోజనం యేమి యెంత పర్యంతం ఆయుస్సు కద్దో అంత పర్యంతం మనుష్యులకు భయం ఇది శాస్త్ర నిశ్చయం.

(శ్లో) వ్రతం బ్రాహ్మమహోరాత్రం యత్ప్రమాణం మనీషిభిః ।
ద్రష్టుమభ్యం తరేవర్షం తత్సమంవేదితం దిభిః ॥ 17

(టీక) దివారాత్రిళ్ల యొక్క ప్రమాణం పెద్దల చాత చెప్పబడినది. దాని చూచి తత్వప్రమాణం తత్వవేదుల చాత చెప్పబడనూ అని తెలియ దగును.

(శ్లో) షష్టిఘుంటే భవేత్ప్రాణః అహోరాత్రంతు షష్టిభిః ।
త్రింశద్దినంతు మాసంస్యారుతుర్మా సద్వయోక్రమః ॥ 18

(టీక) ప్రాణాలు 60. ఒక ఘుడియ, ఘుడియములు 60. ఒక దినం దినాలు 30. ఒక నెల నెలలు రెండు ఒక ఋతువు.

(శ్లో) వషాషిదృత ఓజ్ఞేయః మాసద్వాదశ భిస్మృతం ।
సంక్రాంతియో షష్ట్యయనం కుళీరంమక రాదయః ॥ 19

(టీక) సంవత్సరానకు 6 రుతువులు. 12 నెలలు సంక్రాంతులు 12 కటకాది దక్షిణాయనం మకరాది ఉత్తరాయనం అనబడును.

(శ్లో) చరస్థిర ద్వస్వభావామేషాద్యారాశి యస్మృతః ।
సర్వంతి సర్వకార్యాణి స్వభావస్య దృశంఫలం ॥ 20

(టీక) చరం స్థిరం ఉభయం మెషాది రాసులు మూడు రూపములుగా ఉండును. అన్ని కార్యములున్ను ఆ రాశి స్వభావములు వలనె ఉండును. మేషాదిరాసులు 12. అవి మేషం, వృషభం, మిధునం, కటకం, సింహం, కన్య, తుల, వృశ్చికం, ధనుస్సు, మకరం, కుంభం, మీనం. అవి మూడు రూపములు - చరరాసులు, స్థిరరాసులు, ద్విస్వభావ రాసులు. చరరాసులు - మేషం, కటకం, తుల, మకరం. స్థిర రాసులు - వృషభం, సింహం, వృశ్చికం, కుంభం. ద్విస్వభావ రాసులు - మిధునం, కన్య, ధనుస్సు, మీనం. ఈ క్రమముగా నుండును.

(శ్లో) ఘటభిః పంచభిర్మాసం పంచభిస్సం క్రమం భవెత్ ।
ఋతవోదశ విజ్ఞెయం త్రింశద్భిరయ నంతధా ॥ 21

(టీక) అయిదు ఘడియలు ఒక నెల. అదే సంక్రాంతియనంబడును. 10 ఘడియలు ఒక ఋతువు అనబడును. 30 ఘడియలు ఒక అయన మనుట.

(శ్లో) అయన ద్వయసం యుక్తః వర్షస్య షష్ఠినాడికా ।
చైత్రమేషాదితాం కృత్వాక్రమేణైవ విచింతయెత్ ॥ 22

(టీక) రెండు ఆయనములు ఒక సంవత్సరం. ఇది అరువై ఘడియలు. చైత్రనెల మేషమాసం ఈ క్రమం - 12. సంక్రాంతి కూడితె సంవత్సరం అగుచున్నది.

(శ్లో) వసంతోగ్రీష్మ వర్షాచ శరద్దే మంత్రత శేశికా హేమంత ।
షడృతు ఘెవమేషాది రాశయ శ్చైత్రమానతః ॥ 23

(టీక) వసంత గ్రీష్మ వర్షం శరత్, హెమంత శశిర యీ (ఈ ఆరున్ను) ఋతువులు. మెషాది చైత్రాది 12 నెలలు ఒక సంవత్సరం. చైత్ర, వైశాఖములు వంసంత ఋతువు. జ్యేష్ఠ, ఆషాడ, గ్రీష్మ ఋతువు. శ్రావణ భాద్రపద వర్ష ఋతువు. ఆశ్వీజ కార్తీకములు శరదృతువు. మార్గశరపుష్యములు హేమంత ఋతువు. మాఘపాల్గుణ శిశిర ఋతువు.





(శ్లో) పూర్వాహ్నే చైత్రవైశాఖే వసంతే ఘటికాదశ ।
జ్యేష్ఠాషాఢెతు మధ్యాహ్నేగ్రీష్మ కాలోవిధీయ్యతే ॥ 24

(టీక) ఉదయాది చైత్రవైశాఖములు వసంత కాలం - జ్యేష్ఠ ఆషాడములు 12 ఘడియలు మొదలు 2 ఘడియల వరకు మధ్యాహ్న కాలం గ్రీష్మ ఋతువు.

(శ్లో) నభ భాద్రపదా వర్షాపరా హ్నోఘటికాదశ ।
ఆశ్వీజః కార్తికః మాసః పూర్వ రాత్రాతు శారదః ॥ 25

(టీక) శ్రావణ భాద్రవద నెలలు 21 ఘడియ మొదలు సాయంకాలం వరకు 10 ఘడియలు వరకు వర్ష ఋతువు ఆశ్వీజ కార్తీకములు రాత్రి ఘడియలు శరత్కాలం అని తెలియును.

(శ్లో) మార్గ శీర్షో సహః పుణ్యో హేమంతే రాత్రి మధ్యమః ।
శశిరో రాత్రి పర్యంతం మాఘఫాల్గుణం సంయుతః ॥ 26

(టీక) మార్గ శిరంపుష్యం ఈ రెండున్ను మధ్యరాత్రి 10 ఘడియలు హెమంత ఋతువు, మాఘ పాల్గుణము రెండున్ను అపర రాత్రి పర రాత్రి పది ఘడియలు శశిఋతు.

(శ్లో) విష్ణువంతస్సదా చైవజాయతేమేష సంక్రమం ।
వైశాఖేవృష సంక్రాంతి జ్యేష్ఠమిధున సంక్రమం ॥ 27

(టీక) మేష సంక్రాంతి విఘువనం బడును. వైశాఖమందు వృషభ సంక్రాంతి జ్యేష్ఠమందు మిథున సంక్రాంతి.

(శ్లో) ఆషాఢే కర్కటం జ్ఞెయంప్రాచ్యతే దక్షిణాయనం ।
శ్రావణే సింహ్మ సంక్రాంతి కన్యా సంక్రంనభస్యచ ॥ 28

(టీక) ఆషాఢ మాసకటక సంక్రాంతి. అది దక్షిణ ఆయన మనబడును. శ్రావణ మాసం సింహ సంక్రాంతి భాద్రపదం కన్యా సంక్రాంతి యగునని తెలిచెది.

(శ్లో) ఆశ్వీజ విఘువత్యేవంతు లాసంక్రాంతిరుచ్యతె ।
కార్తీకె వృశ్చికాఖ్యేతు మార్గ శిర్షె ధనుస్మృతః ॥ 29

(టీక) ఆశ్వీజమాసం నందు తులా సంక్రాంతి. అది విఘువనం బడును. కార్తీక మాసంనందు వృశ్చిక సంక్రాంతి మార్గ శిరమాసం నందు ధనుస్సంక్రాంతి యనబడును.

(శ్లో) పుష్యేమకర సంక్రాంతి ఉత్తరాయ మనుస్మృతః ।
మాఖేచ కుంభ సంక్రాంతి ఫాల్గణం మీన సంక్రమః ॥ 30

(టీక) పుష్యమాసం మకర సంక్రాంతి. అది ఉత్తరాయనమనబడును. మాఘమాసం కుంభ సంక్రాంతి - ఫాల్గున మాస మీన సంక్రాంతియని శాస్త్రజ్ఞులచే నిశ్చితము.

(శ్లో) సంక్రాంతితేపి శిశిరష ఉద్యాయం ప్రకీర్తితః ।
తాభ్యఃకాల పరీక్షతః యోగ పంచదినావధిః ॥ 31

(టీక) సంక్రాంతి సూర్య చంద్రుల యోగగతి ఆరు అధ్యాయముల వరకు చెప్పబడినది. అది చూడవలెను. ఆ సంక్రాంతి అయిదు దినములు.

(శ్లో) చైత్ర సంక్రాంతి మారభ్యయస్య పంచదినావధి ।
దక్షైణవహతే ప్రాణః షష్టివర్షాణి జీవతిః ॥ 32

(టీక) చైత్ర సంక్రాంతి మొదలు 5 దినములు సూర్య స్వర్వం నడిస్తె ఆ సంవత్సరములు ఆయస్సు ప్రమాణం అని తెలియవలెను.

(శ్లో) జ్యేష్ట మాసస్య సంక్రాంతౌ పంచరాత్రౌదివాకరః ।
దర్శతోత యద్యధోక్తంచ నవతీ వర్ష జీవతః ॥ 33

(టీక) జ్యేష్ఠ సంక్రాంతి మొదలు ఐదు దినములు సూర్య స్వరం నడిస్తె 90 సంవత్సరములు ఆయుస్సు (జీవిత కాలమని తెలిసేది)

(శ్లో) యధాశ్రావణ సంక్రాంతౌ పంచాహంవర్త తెరవిః ।
తధాద్వాదశ వర్షాంతే కాష్టసం యోగమాశ్రయే ॥ 34

(టీక) శ్రావణ మాసం సంక్రాంతి మొదలు 5 దినములు సూర్య స్వరం నడిస్తె 12 సంవత్సరములు ఆయస్సు.

(శ్లో) ఆశ్వీజస్యచ సంక్రాంతౌ పంచహనిచభాస్కరః ।
వహతే తస్యతస్యాయుః సమాః పంచదశస్మృతః ॥ 35

(టీక) ఆశ్వీజ సంక్రాంతి మొదలు 5 దినములు సూర్య స్వరం నడిస్తె 15 సంవత్సరములు ఆయస్సు.





(శ్లో) మార్గశీర్షెశ్చ సంక్రాంతౌ పంచహానిచ భాస్కరః ।
వహతేయస్యతస్యాయుస్సమాస్యాష్ట దశస్మృతః ॥ 36

(టీక) మార్గ శిర సంక్రాంతి మొదలు 5 దినములు సూర్య స్వరం నడిస్తె 18 సంవత్సరములు ఆయస్సు.

(శ్లో) మాఖ సంక్రాంతి మారభ్య పంచరాత్ర సమీరణః ।
అంగనాయంగలక్ష్యేతు జీవితంవత్సర త్రయం ॥ 37

(టీక) మాఘ సంక్రాంతి మొదలు 5 దినములు సూర్య స్వరం నడిస్తె మూడు సంవత్సరములు అయస్సు.

(శ్లో) ఎవంతు దెవయోగేనవహ తేరోహిణీపతిః ।
తదైవ వివిధా పీడాజాయతే మరణం వినా ॥ 38

(టీక) ఈ క్రమం చంద్ర స్వరం ఆరు సంక్రాంతుల యందున్ను 5 దినములు నడిస్తె నానా విధములైన వ్యాధులు పుట్టును. మరణం లేదు అని తెలిసేది.

(శ్లో) అని ర్దిష్టేఘ మాసేఘ సంక్రాంత్యాయద్భవంతిఘ ।
ఏవంతా భోవిజానీయ్యా చంద్రేణజయమాత్మనః ॥ 39

(టీక) యి ఆరు సంక్రాంతులయందున్ను 5 దినములు సూర్య స్వరంగాక చంద్ర స్వరం నడిస్తె ఈ చెప్పిన సంవత్సరములు క్రమం ఆయస్సు వృద్ధి పొందునూ జయం కలుగును. సర్వకార్యములు విజయం కలిగియుండును.

(శ్లో) మెషస్యమిధునం సింహంతులాకార్మ్మక తోఘటః ।
పవనం దక్షణమార్గ ప్రవర్తంతే యధాక్రమం ॥ 40

(టీక) మేషం, మిధునం, సింహ్మం, ధనుస్సు, కుంభం. ఈ ఆరు సంక్రాంతులున్ను సూర్య స్వరం.

(శ్లో) వృషక కార్కాటకో కన్యావృశ్చికోమకరో ఝుషః ।
ఏతేషాంముదయే నిత్యం వామెమార్గేణ జాయతె ॥ 41

(టీక) వృషభం, కర్కాటకం, కన్య, వృశ్చికం, మకరం, మీనం. ఈ 6 సంక్రాంతులున్ను చంద్ర స్వరం.

(శ్లో) యర్త్సి మర్గతుయారాశినా రాత్ర్యాం వ్యోదితంశుభః ।
అన్యదాదుఃఖదం పుంసాం ఇతి శాస్త్రస్య నిశ్చయం ॥ 42

(టీక) ఏ రాశి సంక్రాంతికి ఏ స్వరం చెప్పివున్నదో ఆ సంక్రాంతి రాత్రి ఉదయమైతె శుభము అన్యధా అయితె పురుషులకు దుఖం. ఇది శాస్త్రనిశ్చయం.

(శ్లో) ప్రాణోయస్పద శాహానిః వామ దక్షణతః క్రమాత్ ।
సంక్రాంతి రహతోవాపితస్యా యుః సంక్రమాంవిధిః ॥ 43

(టీక) ఎవరికి ప్రాణం దశహాని వస్తున్నదో అని అడిగితె ఆ సంక్రాంతి వేళ వామదక్షిణ స్వరం లేక ఉభయ స్వర నడిస్తె వాని ఆయుస్సు ఆ సంక్రాంతి మొదలు మరు సంక్రాంతి వరలో సరి అని చెప్పవలెననుట నిర్ణయము.

(శ్లో) త్యక్త సంక్రమణోయస్ప మాస మేకం వహెత్స్వగః ।
మధ్యాహ్నాషరతోదేహి సకాలస్య ముఖం విశేత్ ॥ 44

(టీక) యెవరి స్వరం సంక్రమించి ఒక నెల నడిస్తె వానికి నెలమీద మధ్యాహ్నమందు మరణం.

(శ్లో) సంక్రాంతౌ షొడశశ్చైవ అహోరాత్రేతు నిష్వలం ।
యధా సంక్రమతే వాయు రహోర్ధం ప్రహర్షణః ॥ 45

(టీక) సంక్రాంతి మొదలు 16 దినములు దివారాత్రిళ్లు స్వరం నడిస్తె నిష్పలం అదిగాక - 16- దినములు దివారాత్రిళ్లు ఒక ఝామునడిస్తె ఫలం లేదు అనుట నిర్ణయం.

(శ్లో) బాహ్యమభ్యంతర శ్చైవకాల మాసదిదంమతం ।
చంద్రభాస్కర వారేణ జాయతే ఖలునాతతః ॥ 46

(టీక) బ్రహ్మాండపిండాండ వ్యాప్తులున్ను ఈ రెండున్ను ఒక ప్రకారం సూర్య చంద్ర స్వరం వల్ల నడుచునూ. ఇది వినాగా వేరే లేదు.

ఇత్యుమా మహెశ్వర సంవాదే స్వరచింతామణౌ
కాలప్రమాణ సంఖ్యానామ చతుర్ధోధ్యాయః.

శ్రీ పార్వతీ పరమేశ్వర సంవాదమునందేర్పడిన స్వరచింతామణి
గ్రంధమున తెలిపిన కాలప్రమాణం సంఖ్యానామం
నాల్గవ అధ్యాయం ముగిసెను.



# 5. పంచమాధ్యాయం

(శ్లో) అధాతసంప్ర వక్ష్యామి నాడీశుద్ధి మతః పరః ।
అజపాలక్షణం చైవయోగ లక్షణ ముత్తమం ॥ 1

(టీక) ఆ తర్వాత నాడీ శుద్ధిన్ని తర్వాత అజపాలక్ష ఉత్తమమైన యోగ లక్షణమున్ను లెస్స చెప్పుతున్నాను.

(శ్లో) రేచకం పూరకం చైవ కుంభకం చయధాక్రమం ।
జ్ఞాతవ్యం యోగిభిర్ని త్యంస్వ దేహశుద్ధికారకం ॥ 2

(టీక) రేచకపూరక కుంభకమనే 3 విధములున్ను తన యొక్క దేహశుద్ధికొరకు యోగీశ్వరడైన వాడు నిత్యమున్ను తెలియ వలెనూ.

(శ్లో) రేచక త్పూర్య మార్గేణ చంద్ర మార్గే ణ చంద్ర మార్గే ణ పూరయేత్
ఏవమభ్యస్ప మనసాసంగ్రహే శోచనేక్షమః ॥ 3

(టీక) సూర్యమార్గ మందువాయువు వెడలనిచ్చి చంద్ర మార్గ మందున వాయువు పుట్టనించి ఈ క్రమం మనసుచేత అభ్యశించి పట్టివిడిచే మార్గములు తనయేచ్చరికె మీంద వుండవలెనూ అని తెలియవలెనూ.

(శ్లో) వామస్సోమా త్మికప్రోక్తః దక్షిణారవిసం భవెత్ ।
మధ్యమాచభవె దగ్గిఃజ్వలంతికామరూపిణీ ॥ 4

(టీక) యడమ ముక్కు శ్వాసము చంద్రుడనబడును. కుడిముక్కు స్వాసం సూర్యుడు. రెండు ముక్కులయందున్ను ఏక కాలముగా వచ్చె శాసం అగ్నియనబడునూ. అదికామరూపముగా జ్వలించునూ అని తెలియవలెను.

(శ్లో) తమేరజంచ సత్వంచరుద్రోవిష్ణు విధి క్రమాత్ ।
రేచకంపూరకం చైవకుభకస్యాది దేవతాః ॥ 5

(టీక) తమమ. నిరజమని, సత్వమని మూడింటికి మిత్రత్వమని రుద్రుడు విష్ణువు బ్రహ్మ. రెచకపూరక కుంభకవ.. లకు అధిదేవతలు.

(శ్లో) సంహారోరేచక శ్చైవవుత్పత్తీ పూరకస్తధా ।
కుంభకస్తి తిర్యుక్తం ఇత్యేవవర వర్ణని ॥ 6

(టీక) రేచకం, సంహారము, పూరకం, వుత్పత్తి, కుంభకం, స్థితి యని ఈ క్రమం నీకు చెప్పెబడునూ.

(శ్లో) బద్ధ పద్మాసన స్వస్తోబద్ధమభ్యోద్ధి మాణకం ।
రేచకత్సహ జావాయుర్యధా శక్త్యావ్రతాతతః ॥ 7

(టీక) నడుము వెడ్యాణముగా కట్టుకొని పద్మాసనమందు కూర్చుండి స్వస్త చింత్తుడై సహజముగాను తన సత్వము కొద్ది వాయువు యేమట్టుకు వచ్చునో ఆవరకు రెచకం చేయవలెనూ.

(శ్లో) అనామిక కనిష్ఠా భ్యాంవామ రంధ్రం ఫిధోయచ ।
సుస్వన్య దక్షిణం రంధ్రః అష్టైసైవ యోజయెత్ ॥ 8

(టీక) అనామిక కనిష్ఠాంగుళములచే తను యెడమ ముక్కు రంధ్రం అణిచిమూశి తన అంగుష్ఠంచే తన కుడి ముక్కుమీద తాకితాకనట్లు పట్టి వాయువున బయలు పరుచుటకు సాధకంచేయవలెను.

(శ్లో) నివారితం ఘోడశాంగుళా కోష్ట్యా స్వర్శనైశ్శనైః ।
స్వరేచ ఇతిప్రాజ్ఞః ప్రణితంపవనేగతిః ॥ 9

(టీక) శరీరమందు వున్న వాయువు మెల్లనే ప్రయత్నముగాను బయలుదేరేటట్టు చేస్తె ఘోడశాంగుళప్రమాణం. అది రేచకమని ప్రాజ్ఞులు వాయువు గతిని చెప్పుదురు

(శ్లో) రేచకం హరతే పాపం కృతంయోగం పదే పదే ।
పశ్యాకర్షణ సంగ్రామలయం వేదంచ సాధయెత్ ॥ 10

(టీక) రేచకం చేస్తే అడుగు అడుగుకు చేశిన పాపములు పొవును. అకర్ష ణం యుద్ధం, లయం, వేదం మొదలైన కార్యములు సాధించవచ్చునూ

(శ్లో) బాహ్యేన వాయునాదెవంధృతి మాన పూరయెత్ భృశం ।
సర్వేవాయుష సంపూర్ణ పురాణ పూరకస్మృతః ॥ 11

(టీక) బయటవుండే వాయువు, ధైర్యంగల పురుషుడు శరీరమంధు వున్న దశవాయువుల స్తానములు నిండేటట్టుగా వాయువు పుట్టితె అది పూరకమన బడునూ.

(శ్లో) పూరకం కురుతెపుష్టి ధాతుసామ్యం తధైవచ ।
బలవర్న ద్వీపనంచ పురుషత్వం ప్రదాపయెత్ ॥ 12

(టిక) పూరకం, పుష్ఠ-ధాతు సామ్యం, బలం- దేహకాంతి - పురుషత్వం ఇచ్చునూ.





(శ్లో) నిరుధ్యవస్థితం కృత్వాత్స్వస్థానం బీజ పంచకం ।
కుంభయేని ర్భయ స్సోయం కుంభకః పరికీర్తి తః ॥ 13

(టీక) వాయువు నాభిపంకజమందు స్థిరముగా నిలిపి అత్యంత సత్వంగాను వాయువు నుంచి వెడల నీకు పట్టినది కుంభకమని చెప్పబడునూ.

(శ్లో) నముంచతిన గృంహ్యాతివాయుమంత బహిస్థితం ।
అపూర్వ కుంభవృత్తి ష్ఠదచలస్థిత కుంభవత్ ॥ 14

(టీక) బయిటి వాయువును లోపలికి తీశినించి కదలినీక కుంభంవలే నుండుట కుంభకమనబడునూ.

(శ్లో) కుంభకంతు విషంహంతిక రోత్యగ్నిబలం తధా ।
దోషంహంతిప చత్యేనం నాత్రకార్యవిచారణాత్ ॥ 15

(టీక) కుంభకం, విషం తిరును, అన్నిపటుత్వంకలుగును - దోషములను హరించును. అన్నం జీర్ణానికి వచ్చును సందెహం లేదు అని చెప్పబడును.

(శ్లో) జ్వరార్లై చాంగబాధాచశూలే చాజీర్ణ కస్సదా ।
విరోధస్తస్యతీనూనం శితార్తె వాపిసర్వదా ॥ 16

(టీక) జ్వరబాధులకు వొళ్ళు నొప్పులకు, ఉదర శూలకు అజీర్ణం శరీరం శైత్యానకు కుంభం చేస్తె ఈ రోగాలు మానును. నిశ్చయం.

(శ్లో) నద్యామపిత ధాకేన అన్యవాశీత ళోదకే ।
నిమజ్జతి నిరోదగ్నో బద్ధపద్మాసనోపిసన్ ॥ 17

(టీక) నదులు, చెరువులు, గుంటలు, నడబావి మొదలైన నీళ్లయందు వాయువునిరోధం చేశే పురుషుడు పద్మాసనమందు కూర్చుండి ముణుంగును.

(శ్లో) హకారోనిర్గ మఃప్రోక్తః సకారోంతః ప్రవేశకె ।
హకార శ్శంభు రూపేణ సకారశ్శక్తిరూపిణి ॥ 18

(టీక) హకారం, స్వరం పోవుట సకారం, హకారం శివ రూపం సకారం శక్తి రూపమనబడునూ.

(శ్లో) అయుతంద్వ సహస్రేకం షడ్మితా నిత్యహర్ని శం ।
వహతే మనజానాంచ సాజపాపవనాశనీ ॥ 19

(టీక) రాత్రి రెండు లక్షల పదునారువేల జపం మనుష్యులు చేయవచ్చును. ఆ జపాలు పాపనాశనమౌను.

(శ్లో) పూర్వం చంద్రోర్ధ సూర్యేవ మధ్యేచైవ నిరాకృతిః ।
గతేచంద్రేచ సూర్యేచ తదెవ పరమంపదం ॥ 20

(టీక) పొడుగున చంద్రుడు దిగువున సూర్యుడు మధ్య మందు నిరాకారం, సుషుమ్న సూర్య చంద్రుల సంయోగం పరమ పదమనబడును.

(శ్లో) చంద్ర సూర్య నిరోధగ్నోవాయు సంగ్రహతేరతః ।
చంద్ర సూర్యాది నాక్షిప్య క్షోభయే చంద్రమండలం ।
ఏవ మధ్యస్య మానస్య జరామరణనాశనం ॥ 21

(టీక) సూర్యచంద్ర స్వరం తెలిశినవాడు వాయువును సంగ్రహించి నడిచేవాడు చంద్రుడియందు సూర్యుని నిలిపి చంద్రమండలం యెకీభావం చేయుట ఈ క్రమం అభ్యాసం చేశిన వానికి జరామరణాదులు లేవు.

(శ్లో) చంద్రా దిత్యగతేయేన గురుతేభ్యాసయోగతః ।
కాలోఫి వంచితస్తేన నాస్తితస్యాన్య ధాగతిః ॥ 22

(టీక) చంద్ర సూర్య స్వరగతిని యవరు జయిస్తున్నాడో గురోపదేశాభ్యాసం వల్లనూ వాడు కాలమును జెయించును. ఆయోగికి వేరేగతి లేదని తెలిశేది.

ఇత్యుమా మహెశ్వర సంవాదేశ్వర చింతామణానాడి శుద్ధి
అజపలక్షణోనామ పంచమోధ్యాయః.

ఇది ఉమామహేశ్వర సంవాదమునందు స్వరచింతామణియను
గ్రంధమునందు నాడిశుద్ధి అజప లక్షణముల వివరములు గలిగినట్టి
అయిదవ అధ్యాయం ముగిసెనూ.



# 6. షష్టాధ్యాయం

## స్వరకర్మం

(శ్లో) స్వరకర్మం ప్రవక్ష్యా మిశ్రుణుదేవిసమాహితః ।
చంద్రసూర్యే చకర్తవ్యం క్రమాద్యక్ష్యామి సాంప్రతం ॥ 1

(టీక) పార్వతీ స్వర కర్మము చెప్పుతున్నాను. ఏక చిత్తముగా వినుము. చంద్ర సూర్య స్వరములు చేయతగినది వరుసగా చెప్పుతున్నాను. శ్రద్ధతో వినుము.

(శ్లో) స్థిర కర్మాణ్యాను కూలేద్యూతద్వానేచ సంగరే ।
శాంతికే పౌష్టిక చోపనయనే చార్ధ సంగ్రహే ॥ 2

(శ్లో) గ్రహప్రవేశే స్వామీనందర్శనే బీజవాపినే ।
దేవతాది ప్రతిష్ఠా సువిహధీచసు కర్మసు ॥ 3

(శ్లో) శుభకర్మాణి సంధిశ్చ వస్త్రాలంకార భూషణం ।
యోగాభ్యాసాది కార్యేఘదివ్యౌషద రసాయనే ॥ 4

(శ్లో) విషార్తే జ్వరతేమూర్ఛే సుజనాసుచ భోధనే ।
ఏవమాది శుభం కర్మకర్త వ్యంతునిశాకరే ॥ 5

(టీక) స్థిర కర్మములు అనుకూలం అగును. ద్యూత ప్రయాణం యుద్ధానకు పోవుట శాంతి పౌష్టికం వుపనయనం. అర్ధ సంగ్రహం, గృహ ప్రవేశం రాజదర్శనం, విత్తులు చల్లుట, దేవతా ప్రతిష్ఠ వివాహాదిశుభ కర్మములు సంధిచేయుట, వస్త్రం, అలంకారం, భూషణం, యోగాభ్యాసకార్యం - అవుషధ సేవ లేహ్యాతైల చూర్ణ ములు విషచికిత్సకు ప్రారంభించుట, జ్వర దోషంమూర్ఛ సజ్జనోపదెశం ఇది మొదలైన కార్యములు చంద్ర స్వరమందు చేయవలెనూ.

(శ్లో) సూర్యకాలం విద్యారంభేచ దీక్షాయాం సేవావాణిజ్య కర్మణి ।
శస్త్రాభ్యాసేవిసం వాదేద్యూత భేదేచ కార్యకే ॥ 6

(శ్లో) వాహనేగజవాజీనాం రథయం త్రాది శిల్పికే ।
లిపిలేకన గీతాచ మంత్రయంత్రాది సాధనే ॥ 7

(శ్లో) నియుద్ధ భేషజే శాస్త్రే స్త్రీణాంచైవ ప్రసంగకే ।
సర్వ విక్రయపణ్యాసున్నాన భోజన సంగమే ॥ 8

(టీక) విద్యారంభం, దీక్ష కొలువు, వ్యాపారం, శస్త్ర అస్త్ర విద్యాభ్యాసం, యుద్ధం, జూదం, ఖేదం, దొంగలించుట, పల్లకీ యేనుగ గుఱ్ఱములు- కొలారు బండ్లు యెక్కుట, తేరులు చేయుట, చిత్రములు వ్రాయించుట, వింతపనులు చేయను పుస్తకములు వ్రాయను వ్రాలునేర్పను పాట చెప్పను - మంత్రోపదేశం చేయుటకు రక్షాబంధనంనకు ఇచ్చాటనం జెట్టీలపోట్లాట, ద్వందయుద్ధం - వైద్యం అభ్యషించుట - స్త్రీల ప్రసంగం - సకల విదములైన విక్రయం - అంగళ్లు వేయను - ఆరోగ్య స్నానం చేయుట, భోజనం చేయుట, సంగమం మొదలైన కార్యంములు సూర్య స్వరమందు చేయతగినది. పైన చెప్పబడిన కార్యముల నెల్లను సూర్య స్వరమునడుచునప్పుడే ప్రారంభించుట శ్రేష్టమని విజ్ఞులతలంపు.

(శ్లో) దైవజ్ఞేన వినారజ్యం వినామూలేన యత్తరుః ।
వినాస్నేహేనయ జ్యోతి వినాభాయస్య కామిని ॥ 9

(టీక) దైవజ్ఞుడు లేని రాజ్యం వేరులేని చెట్టువలేనూ. నూనలేని దీపం వలెనూ. ప్రీతి లేని స్త్రీవలెనూ. ప్రకాశించదు.

(శ్లో) ఏతేన సర్వంన శోభంతే సర్వజ్ఞె ఏవకారణం ।
తస్మాత్సర్వజ్ఞ విజ్ఞానం లక్షణం కథయా మ్యహం ॥ 9(a)

(టీక) ఇదియే రీతునశోభించదో యిందుకు సర్వజ్ఞుడే కారణము. కాబట్టి సర్వజ్ఞుడు యీ లక్షణం చెప్పెనూ తెలిసికొనుము.

(శ్లో) దేవతాగురుభక్తిశ్చ సుశిలశ్చ సుభావహః ।
వితంధృడ వీర్యోమహేత్సాహిగణిత జ్ఞోవిచక్షణః ॥ 10

(శ్లో) ప్రజ్ఞావంత్రో మహెత్భ్రియా అక్రూరశ్చ బహుశ్రుతః ।
జ్యోతిజ్ఞాన మహాశాస్త్ర శ్రుతేనైవ పరిశస్ఫుటః ॥ 11

(శ్లో) జ్వరజ్ఞశ్చ నిరాలస్యమంత్ర తంత్ర దిశారద ।
సువాక్యామృత హస్తశ్చ సర్వజ్ఞానజి తేంద్రియః ॥ 12

(టీక) దేవతా గురుభక్తి ఆచారవంతుడు, శుభం చెప్పేవాడు, దృఢమైన ఇంద్రియములు గల





వాడు, మహోవుత్సాహగణిత శాస్త్రం తెలిశినవాడు - బుద్ధిమందుడు - బహుయాళువైన వాడు - క్రూరత్వం లేనివాడు బహుగా పొగడదగిన వాడు - బహు కీర్తి గలవాడు - జ్యోతిజ్ఞానం మొదలైన మహాశాస్త్రములు తెలిశినవాడు - జ్వరజ్ఞుడు - ఆలస్యం లేనివాడు - మంద్రతంత్రములు తెలిశినవాడు, మంచి వాక్కుగలవాడు, అమృతహస్తం గలవాడు. ఈ గుణములుగల వాడు జితేంద్రియుడును అగు సర్వజ్ఞాని అనబడునూ.

(శ్లో) స్వరహీనంచదైవజ్ఞు అర్ధ హీనంచ యవ్వనం ।
శాస్త్ర హీనంచయద్వస్త్రం శిరోహీనంచ యత్తనుః ॥ 13

(టీక) స్వరం తెలియనిదైవజ్ఞుడున్ను - అర్ధం లేని యవ్వనమున్ను శాస్త్రంచదవని ముఖమున్ను శిరస్సు లేని దేహమున్ను ఇది ఆద్యంతం వ్యర్థం సందెహం లేదు అని తెలియవలెను.

ఇత్యుమామహెశ్వర సంవాదేస్వర చింతామణౌ
స్వరకర్మ దైవజ్ఞ లక్షణం నామషష్ఠాధ్యాయః.

ఇది ఉమామహేశ్వర సంవాదమునందు స్వరచింతామణియను
గ్రంధంనందు స్వరకర్మ దైవజ్ఞ లక్షణం అను వివరములు కలిగిన
ఆరవ అధ్యాయం ముగిసెను.

# 7. సప్తమధ్యాయం

## ఆకర్షి కస్వరం

(శ్లో) అధవక్ష్యేమహాదేవి స్వరకస్మిక లక్షణం ।
ఏతత్సాధారణ ప్రశ్నమయాప్రోక్తం విశేషతః ॥ 1

(టీక) ఓ పార్వతీ అనంతర మందు స్వరోకస్మికం యొక్క లక్షణం ఇది అనాదానమైనది. ఈ ప్రశ్ననాచేత నీకు చెప్పబడెనూ.

(శ్లో) వృషమాతంగ హంసాది వాజికోదండ దుందుభిః ।
ప్రశ్నకాలేశ్యతేనాదౌ శుభకృద్దర్శనం భవేత్ ॥ 2

(టీక) దూత వచ్చి ప్రశ్న అడిగె సమయాన వృషభం, యేనుగ, హంస, గుర్రం, విండ్లు, భేరి - మృదంగము - ధ్వని వినబడితె శుబంచూచినప్పటికిన్ని లెస్స అని ప్రాజ్ఞులు తెలిపెదరు.

(శ్లో) ఇడా చంద్రస్థితం వామ పింగళా భానువాహిని ।
సుషుమ్నా మధ్యమానాడి శివరూపేణ సంస్థితః ॥ 3

(టీక) ఎడమ నాడి చంద్రుడు. అది ఇడానాడి అని స్థిరమన బడును. దక్షిణ నాడి సూర్యుడు. అది పింగళ అని చరమనబడును. సుషుమ్నానాడీ ఈ రెండికిన్ని నడుమ శివరూపంగా ఉండునూ - అదియే ఉభయ మనబడును.

(శ్లో) చంద్రాద్య మారుతుభం స్యాత్ సురాదంత పరంవిషః ।
విషం చంద్రే మృతం సూర్యేసూర్య స్యాంతర్గత శ్యశిః ॥ 4

(టీక) చంద్రస్వరం వచ్చేవేళప్పుడున్ను సూర్య స్వరం, పొయ్యేటప్పుడున్ను, మహా విషం. సూర్య స్వరం వచ్చేటప్పుడున్ను చంద్ర స్వరం పోయ్యేటప్పుడున్ను అమృతం. చంద్రుడు విషం. అమృతం సూర్యుడు. సూర్యునిలో చంద్రుడు చంద్రునిలో సూర్యుడు ఈ క్రమం తెలియతగినది.

(శ్లో) చంద్ర స్యాంతర్గ తేర్భామః రవిరంతర్గ తేశశిః ।
ఆచార్యముఖతో న్యూనం నాన్యశాస్త్రార్ధ కోటిభిః ॥ 5

(టీక) చంద్రునిలో సూర్యుడు వుండును. సూర్యునిలో చంద్రుడు ఇది గురుముఖం వల్ల తెలియదగినది. గాక కోటి శాస్త్రములు చూచినా తెలియదు తెలిసికొనుటకు వీలుగాదు.





(శ్లో) వామేవాయదివా వక్ష్యేశిత చంద్రోహ్యదోవహః ।
రవిరుష్టం వహత్యార్ధం రహస్యం కధితం మయా ॥ 6

(టీక) సూర్యనాడిగాని చంద్ర నాడిగాని శైత్యం కిందుగా పోతే చంద్రుడన బడును. వెడిగా పొడవున బారితే సూర్యుడు అనబడును. ఈ రహస్యం నాచేత నీకు చెప్పబడెనూ.

(శ్లో) వామదక్షణయో రేవశీతళేవహతేమరుత్ ।
తధా సర్వాణి కార్యాణి సాధయే లీలయానకః ॥ 7

(టీక) చంద్రసూర్యుల నాడి అతిశైత్యముగా కొట్టితేఅప్పుడు కలహ కార్యములున్ను మనుష్యులకు సులభముగా సాధించవచ్చునూ. అనుభవం మీద తెలియవలెను.

(శ్లో) అధోష్టం వహతే వాయుః నిరంతర్యేణ లక్షితః ।
నాశయేత్స కలం విశ్వంకింపునః సూచితేఫలం ॥ 8

(టీక) రెండు నాడులున్ను అధోముఖమై వుష్ణముగా యెడతెగక స్వరం కొట్టితే అప్పుడు లోకం చెడునూ ఇకను ఫలం యెన్ని మారులు చెప్ప దగ్గది యెమివున్నది. ప్రయోజనంలేదు.

(శ్లో) సూర్యోదయే వహేశ్చంద్రః చంద్రోదయతు సూర్యయః ।
నిరుద్యోగోమహా హానిమనస్తాపాధికం భవేత్ ॥ 9

(టీక) సూర్య స్వరం వచ్చె వేళ చంద్ర స్వరం వుదయించుట చంద్ర స్వరం వచ్చేవెళ సూర్య స్వరం వచ్చుట నిరుద్యేగం మహా హాని భ్రమ మొదలైనది కలుగును. ఈ విషయంమున సందేహం వలదు.

(శ్లో) చంద్రస్య మాక్షరః పూర్ణః సూర్యోదవిషమాక్షరః ।
పూర్ణేధ్యతె శుభం వింద్యాన్మోతీ తేనిర్గ మెపిచ ॥ 10

(టీక) చంద్ర స్వరం సమాక్షరములు ముఖ్యం. కార్యములు సంపూర్ణమగుట. సూర్య స్వరములు విషమాక్షరం ముఖ్యం పూర్ణ నాడి ప్రవేశం శుభం సూర్యుడైతె ఫలంలేదు.

(శ్లో) చంద్రస్సు మస్త విజ్ఞేయః సూర్యస్త విషమస్తధా ।
చంద్ర స్త్రీ పురుష సూర్యో చంద్రః కృష్ణోర విస్తతః ॥ 11

(టీక) చంద్రుడు సమం, సూర్యుడు విషమం - చంద్రుడు స్త్రీ కృష్ణవర్ణ సూర్యుడు పురుషుడు తెల్లవర్ణం.

(శ్లో) వామేచైవ సితఃపక్షః కృష్ణ పక్షస్తు దక్షిణె ।
నిశావామంగతః పౌణః దక్షిణాహ ప్రకీర్తితః ॥ 12

(టీక)చంద్ర నాడి శుక్లపక్షం సూర్యనాడి నడిస్తె కృష్ణపక్ష చంద్రుడు రాత్రి, సూర్యుడు పగలు.

(శ్లో) లాభశ్చం ద్రవిజానీయ్యాత్పూర్యే హాని విర్దిశేత్ ।
మధ్యే జరాగతం కార్యం వేదితవ్యం ప్రయత్నతః ॥ 13

(టీక) చంద్రునియందు ప్రశ్నలాభం సూర్యుని యందు హాని - ఈ స్వరంమందు తడయని సావధానంగా తెలియవలెను.

(శ్లో) సూర్యే చవిషమావర్ణ స్సమవర్ణ నిశాకరే ।
వహే న్యోన్యచ్చ తేదూతేసదాలాభోన్య ధానహి ॥ 14

(టీక) సూర్యుని యందు ప్రశ్న విషమాక్షములు శుభం. చంద్రునియందు సమాక్షరములు ప్రశ్నచేయ సదా లాభం. అన్నధా అయితె లేదు. ఫలం లేదు.

(శ్లో) పక్షస్వరవు భావాహేదిక్షు వక్ష్యేద్య ధానరః ।
చంద్రస్యాదనవా సూర్యాః తస్యశీధిర్న సంశయః ॥ 15

(టీక) శుక్ల కృష్ణపక్షములకు స్వరాలు ఆదిక్కున నుండి సూర్య చంద్రుల యందు ప్రశ్నచేయ అతనికి కార్యసిద్ధి కలుగునూ. సందేహం లేదు.

(శ్లో) క్షణం వామక్షణం దక్షయదావహ తిమారుతః ।
విషవేణ సమాజ్ఞేయః స్వకార్యాది వినాశనం ॥ 16

(టీక) క్షణం చంద్రుడు - క్షణం సూర్యుడు ఈ రీతున యెప్పుడు స్వరం కొట్టుతున్నదో అది సంక్రమానికి సమానం. అది అన్ని కార్యములున్ను చెరుచునూ.

(శ్లో) క్షణం చంద్ర క్షణం సూర్య క్షణం వ్యోమశ్చ వర్తతే ।
అశుభశ్చ శుభం ప్రోక్తం శుభం స్యాప్య శుభం మతం ॥ 17

(టీక) ఒక క్షణం చంద్రుడు ఒక క్షణం సూర్యుడు ఈ రీతిని రెండు నాడులున్ను ఆకాశతత్వమాటి నడిస్తె ఆశుభం శుభమౌ శుభం అశుభమౌను.

(శ్లో) విఘువస్పోదయే యాత్రమనసాపిన కారయేత్ ।
యదివాక్రియ తేయస్య హానిమృత్యుశ్చ జాయతే ॥ 18

(టీక) సంక్రమ స్వరమందు యాత విషయం మనస్సునసైనా స్మరించుదు. అధవా పోతే హాని. మృత్యువు శిద్ధించును. మరణం సంభవించునని పెద్దలు చెప్పుదురు.





(శ్లో) యాత్రయాంక్షు త్విపాసస్యాత్ కార్య హానిశ్చజాయతే ।
ఇష్టనా శోభయత్రాసో సంక్రాంతావేవ నిశ్చితం ॥ 19

(టీక) సంక్రమ స్వరమందు యాత్ర చెస్తే ఆకలి దప్పులున్ను కార్యహాని పుట్టునూ. ఇష్టులకు నాశభయం వణుకు నిశ్చయముగా కలుగునూ.

(శ్లో) జీవనే మరణ ప్రశ్నేలాభా లాభా జయా జయే ।
విఘుపీవరితః స్యాస్మరణే పేస స్వరం తధా ॥ 20

(టీక) బతుకువున్న చావు లాభం నష్టం జయం. యాత్రలకు సంబందించిన ఈ ప్రశ్నలకు సంక్రమ కాలమందు అడిగితె విపరీతం. అప్పుడు భగవస్మరణశేయ వలెన. విపరీతభంగం కలుగును.

(శ్లో) సంక్రమె బహవోగచ్ఛేత్ సుఖందుఃఖం సమంభవేత్ ।
వుభయోస్తది భారస్య అపమృత్యు సమీపగః ॥ 21

(టీక) సంక్రమం బహుశేపు నడిస్తేను సుఖదుఃఖములు సమముగా వుండును. అసంక్రమం అతి భారముగా వుదయాస్తమానములు నడిస్తే అప్పుడు మృత్యువు వచ్చెనూ.

(శ్లో) శ్వాస ప్రవేశ కాలెతుదూతో జల్పతి వాంఛితం ।
తస్పార్ధ పధిమా యాంతిని ర్గమేనాస్తి వల్లభే ॥ 22

(టీక) స్వరం ప్రవేశ కాలమందు యవరైనా ప్రశ్న అడిగితే వాని కార్యం సిద్ధించును - స్వాసం పొయ్యే కాలమందు అడిగితే కార్యం లేదని పార్వతి చెప్పుట.

(శ్లో) దక్షిణేన యధా వాయుః దూతోరాష్ట్ర క్షయం వదేత్ ।
కధిజీవతి జీవోసా చంద్రే శుభ ఫలం భవేత్ ॥ 23

(టీక) సూర్యనాడి ప్రవేశ కాలమందలి దూత రాజప్రశ్న చేసిన యెడల క్షయమని చెప్పుట. చంద్ర నాడి ప్రవేశమందలి ప్రశ్నకార్యం జీవం బ్రతుకునూ. దేహం స్వస్త పడునూ.

(శ్లో) సంగ్రామేదర్శంనేయానే ప్రవేశే క్రూర కర్మణి ।
అపూర్వ కుంభతే వాయోః సర్వకర్మాణి సాధయెత్ ॥ 24

(టీక) యుద్ధమందు భేటియందు గుర్రం మొదలైన వాహనములు యెక్కేటి కాలములయందు గమన మందలి క్రూర కార్యములు సాధించవచ్చునూ. వాహనముల వాయువును, గమనమును పూరకం చేసినించితె సమస్త కార్యములు సాదించవచ్చును.

(శ్లో) వాయురాగమనే పుంసాం కార్యసాధన సర్వదా ।
గతప్రాణగతే పుంసాం అర్థనాశాయ సర్వదా ।
వుభయో రేవనాద్యోద అహితః ప్రాణినిర్గమః ॥ 25

(టీక) శ్వాసం వచ్చేవేళ అడిగితె కార్యం సాదాకానికే వచ్చును. మనుషులకు శ్వాసం పొయ్యేవేళ సర్వకాలలలో అడిగితే అర్థనాశనం - సుషుమ్న నాడి పొయ్యే వేళ అహితమన బడునూ.

(శ్లో) పూర్ణ నాడిగతోయస్య చ్ఛతి శుభా శుభం ।
త త్సర్వం శిధిమాయాంతి శూన్యే శూన్యన సంశయః ॥ 26

(టీక) దూతపూర్ణస్థాన మందుండి యేమి అడిగినా ఆ కార్యములు సిద్ధించును. ఆ దూత శూన్యస్థానమందుండి అడిగితే ఆ కార్యములు నాశనమగుననుట తెలియవలెను.

(శ్లో) స్థితః పృచ్ఛతి సంపూర్ణే పశ్చా శూన్యంభవేద్యది ।
నిష్ఫలం తద్విజానీయ్యాత్సర్వ కార్యేషు సర్వధా ॥ 27

(టీక) దూత పూర్ణ స్థానమందుండి అడిగితే వెనుక శూన్యస్థానాన నిలిస్తే వాని కార్యములున్ను విఫలమని తెలియవలెను.

(శ్లో) అధశూన్యగత ప్రశ్నే పశ్చాత్పూర్ణ భవేద్యది ।
తధాసర్వార్థ సిద్ధి స్యాత్మధికం తువరాననే ॥ 28

(టీక) ఓ పార్వతి, దూత ప్రశ్న సమయమందలి శూన్య మందుండి తర్వాతను పూర్ణస్థానమందుండి తర్వాతను పూర్ణస్థానమందుండి నట్లాయనా అప్పుడు అన్ని కార్యములున్ను సిద్ధియౌను.

(శ్లో) ప్రయోజనం భూపతియస్తు నిర్గమే ।
విషుంకాల రాహుం కాలరేఖాతి వర్జం ॥ 29
ప్రయాణదిక్శూల విరుద్ధ శాకునం ।
స్వరేను కూలేసు గతిశ్చకార్యే ॥

(టీక) ఏ రాజైనప్పటికిన్ని కార్యనిమిత్తం బయలుదేరు సంక్రమమున్ను కాలరాహున్ను కాలరేఖాను విడిచి వైనం వారశూలనున్న విరుద్ధ శకునములున్ను సిద్ధి వర్జించి అనుకూల స్వరమందు పయినంబోవ కాలసిద్ధి అవునూ.

(శ్లో) దూరదేశేహి గర్తవ్యం గమనంతుహి నాద్యుతౌ ।
అభ్యర్ణదేశే చస్తేచ భాస్కరా దేవ కార్యయేత్ ॥ 30

(టీక) చంద్ర స్వరం నడిచే వేళ దూరయాత్ర చేయవలెను. సమీప యాత్ర ధీరుండై సూర్య స్వరమందు చేయవలెను.





(శ్లో) పూర్ణే పూర్ణం పదః కార్యే రేచకేరేచకస్వరః ।
నిగ్రహే కలహేద్వేగే కంఠకేన నభిభ్యతి ।
నివర్తంతే సుఖేనైవ సర్వో పద్రద వర్జితః ॥ 31

(టీక) చంద్ర స్వరమందు పూరకం చేసుకొని యెడమ కాలుముందు వుండి నడిచేది. సూర్య స్వరమందు రేచకం చేసుకొని కుడికాలు ముందువుంచి నడిచేది. ఈ లాగు నడిస్తే నిగ్రహమందు కలహమందు కాలున ముల్లు నాటక భయముచే కొనివు పద్రవం లేక సుఖంగా తిరిగి వచ్చునూ.

(శ్లో) సందేహి స్తావుబౌమార్గా శూన్య భారంపరిత్యజ్యేత్ ।
గమ్యతే పూర్ణ భావేనతన్మార్గం నిశ్చయంభవేత్ ॥ 32

(టీక) దోవన నడిచేటప్పుడు రెండు దోవలు వుండి దోవ సందేహపడే వేళ స్వరం చూస్తే శూన్యభాగం విడిచి పూర్ణభాగం దోవను పోవనిశ్చయ మౌను.

(శ్లో) దిశఃశ్చత్రేసః పుల్లింగాః స్త్రియశ్చ విదిశస్తధాం ।
దిశశ్చతస్త్రః శుభవః విదిశశ్చా శుభప్రదః ॥ 33

(టీక) దిక్కులు - 4న్ను పురుషులు మూలలు నాల్గున్ను స్త్రీలు. దిక్కులు శుభములు. విదిక్కులు అశుభములు.

(శ్లో) యదివాప్ర భతెదూతః పరచక్ర సమాగతే ।
మృగాంకేతు భవేత్సత్యం అసత్యం భాస్కరోదయె ॥ 34

(టీక) ఎవరైనా దూతవచ్చి పగవాడి దళం ఇదిగో వచ్చెనని చెప్పితే అప్పుడ చంద్ర స్వరమాయనా ఆవాక్యం నిశ్చయం - సూర్య స్వరమైతే అబద్ధమనుట.

(శ్లో) పరచక్రం భవేచ్చంద్రః స్వచక్రందక్షణోదయే ।
పూర్ణే శుభం విజానియ్యా గోతితేని ర్గమేవచ ॥ 35

(టీక) ప్రశ్నకాలమందలి దళం వచ్చెననుటకు చంద్రుడు - స్వరము చంద్ర స్వరం, ఆ స్వరం వచ్చేవేళ శుభం, పొయ్యేవేళ అశుభం.

(శ్లో) గురుబందు నృపామాత్యా అస్యతత్సుత దోయినః ।
పూర్ణేగేకలు కర్తవ్యం కార్య శిద్ధి శుభప్రదం ॥ 36

(టీక) గురువు, బంధువులు, రాజులు ప్రధాని, మరిన్ని కుమారులు కొమాళ్లు దాయాదులు మొదలైన వారికి స్వరం పూర్ణ మందువుండగాను కార్యశిద్ధి బహు సుఖముగా అవును. సందేహముక్కరలేదు.

(శ్లో) అరిచోరధమర్ణవ్య అన్యే అద్భుత విగ్రహః ।
కర్తవ్యాఖలు శూన్యాంగేజయ లాభసుఖాదిభిః ॥ 37

(టీక) శుత్రుచోరులు అప్పుయెచ్చే వార్కి మరిన్ని అద్భుత దేహంకల వార్కి జయా, లాభం, సుఖం మొదలు క్రమముగా శూన్యభాగముంచి చేయవలెనూ.

(శ్లో) పశుపశ్చత్రయో భూపాః బలౌవా వ్యవహారిణః ।
ఏతే శూన్యగతా సౌమ్యాః పూర్ణ స్థాస్యుభయంకరః ॥ 38

(టీక) పశువులు శత్రు రాజులు దుర్జనులు, వ్యాజంగలవారు, విల్లును శూన్యాంగ మందు వుంచి చేయ వశ్యులు పూర్వ భాగమందుంచ భయంకరులు.

(శ్లో) జయంచోరాగమే వైరిచయం స్యాపూరకేద్వయే ।
నిర్గమ స్యాతవాసౌమ్యా శూన్యే చైవశుభావహం ॥ 39

(టీక) జయమునకు దొంగలు వచ్చుటకు శత్రు భయానకు రెండు నాడులు పూరక మందు వుంటె అశుభం, స్వరం పొయ్యేటప్పుడు సౌమ్యం - శూన్య భాగం జయము.

(శ్లో) చోరేహనది విజ్ఞానేద్వయోః పూర్ణ ప్రవేశితః ।
తస్కరేన్యానిర్గమేచ శూన్యేనపిచ భాషితే ॥ 40

(టీక) దొంగవున్నాడనుటకు పూర్ణముగా రెండు వాడులున్న ప్రవేశమైతే ఇక్కడ వున్నాడు. స్వరం పొయ్యేవేళలను శూన్యభాగమందున్న దొంగకాదు. లేదనుట.

(శ్లో) చంద్ర సూర్య స్వరాభ్యాసం యోవానిత్యం ।
కరిష్యతి అతీతానాజ్ఞాన తస్యహస్త గతాస్సదా ॥ 41

(టీక) ఎవరైనా చంద్ర సూర్య స్వరములు అభ్యాసం నిత్యం చేస్తున్నారో వార్కి ఆగత అనాగత జ్ఞానం హస్తగతముగా వుండునూ.

ఇత్యుమా మహేశ్వర సంవాదేస్వర చింతామణౌ
స్మరాకస్మికన్నామ సప్తమోధ్యాయః.
ఏడవ అధ్యాయం ముగిసెను.



# 8. అష్టమాధ్యాయం

## వారస్వరం

(శ్లో) అథవక్ష్యే మహాదేవి వారస్వరమనుత్తమం ।
యస్య విజ్ఞాన మాత్రంతు సర్వసిద్ధి కరం భవేత్ ॥ 1

(టీక) ఓ పార్వతీ ఆతర్వాత అత్యుక్తమైన వారస్వరము తెలిశిన యెడల సకల సిద్ధి అవునూ.

(శ్లో) వారేవారబలం ప్రాప్తం పక్షేచైవదినత్రయం ।
అయనే తద్దినం ప్రోక్తం అబ్దేచాష్ట దినం భవేత్ ॥ 2

(టీక) వారానికి నాటిఫలం, పక్షానికి మూడు దినములు అయనానికి 3 దినములు సంవత్సరానికి 8 దినముల ఫలం.

(శ్లో) బలం చతుర్విధం ప్రోక్తం వారపక్షాయనాబ్ధికం ।
ఏవం స్వరం బలందేవి శాకునంతరం బలమ్ ॥ 3

(టీక) ఓ దేవి వారం, పక్షం, అయనం - సంవత్సరం అని బలం నాల్గు విధములు. ఈ క్రమ్మం తర్వాత శకున బలం.

(శ్లో) బాహ్యా మభ్యంతరే దైవకాలమాన ద్విభామతః ।
చంద్రభాస్కర చారేణ జాయత్యే బలునాన్యతః ॥ 4

(టీక) బాహ్యమనిన్ని - అభ్యంతర మనిన్ని రెండు విధములు నిలవరం చేయ బడెనూ. సూర్య చంద్రుల చేత తెలిపేది వేరెలేదు.

(శ్లో) బాహ్యాబ్రహ్మాండ మిత్యుక్తం పిండమభ్యాం తరంమతం ।
బోధకాలస్తు పిండస్య బ్రహ్మాండం భాస్కరోదయే ॥ 5

(టీక) బాహ్యాము బ్రహ్మాండ మనబడును. బోధకాలం పిండమనబడును. ఇదియే అభ్యంతరం. బ్రహ్మాండం సూర్యోదయ మనబడును.

(శ్లో) భానుఃకు జోగురుశ్చేతి వారాః భానుస్వరేరితా ।
సోమేబు ధోభృగుశ్చేతి వారాశ్చంద్ర స్వరేరితః ॥ 6

(టీక) ఆదివారం, మంగళవారం, గురువారం. ఈ మూడున్ను సూర్య స్వరం. సోమ, బుధ, శుక్ర. ఈ వారాలు చంద్ర స్వరం.

(శ్లో) నపుంసక శ్శనిర్వారే సూర్యచంద్రాత్మ కోభవేత్ ।
తస్మాదహాని సూర్యాస్తురాత్రౌ శశిరితిస్మృతః ॥ 7

(టీక) శనివారం నపుంసకమన బడును. ఆదివారం స్వరం పగలు. సూర్యుడున్ను, రాత్రి చంద్రుడున్ను. ఈ రీతి వుభయాత్మకముగా వుండును.

(శ్లో) ఘుప్తకాలేచియా నాడితస్యా న్నాప్యాప్రసుప్తయే ।
బోధకాలేచయానాడీసమ్య జ్ఞాయేవిక్షణః ॥ 8

(టీక) నిద్రవేళయే స్వరం వుండవలెనో ఆ స్వరమందు పండుకొవలెను. ఆస్వరాన లేవవలెనూ. యీవివేకి అయిన వాడు లెస్స తెల్సుకొనునూ.

(శ్లో) సుప్త కాలస్వరోమ్రృత్యుః బోధకాల స్వరం శుభం ।
తస్మాదేక స్వరం త్య క్త్వా భిన్నేసిధ్యతి నాన్యధా ॥ 9

(టీక) సుప్తకాల స్వరం మృత్యువనబడునూ. బోధకాల స్వరం జీవమంనంబడునూ. కాబట్టి సుప్తకాల బోధకాలమందు ఏకస్వరం లేక భిన్నస్వరం అయితె కార్యసిద్ధి అగును అనుట.

(శ్లో) భానువారే యధా భానుఃసోమ వారే చంద్రః ।
ఉషఃకాలే బోధయేచ భవేత్రిఃస్సర్వ తోముఖం ॥ 10

(టీక) *సూర్యవార మందలి సూర్య స్వరము సోమునివారమందలి చంద్ర స్వరము ఉషః కాలమందున్ను వుదయకాల మందున్ను వుంటే దానికి అన్ని దిక్కుల శ్రేయస్సు వచ్చునూ అని విజ్ఞాన పూర్వకముగా తెలియును.

(శ్లో) భానువారే భానువాడి నాయం సుప్తే విలక్షయేత్ ।
సోమవారే సోమనాడి సోయంసుప్తే నిరీక్షయేత్ ॥ 11

(టీక) సూర్యుని వారముల యందలి సూర్య స్వరమున్ను చంద్రుని వారముల యందలి చంద్ర స్వరమున్ను రాత్రి నిద్రకాలమందలిన్ని సాయంకాలమందున్ను కనిపించును.

* సూర్యవారం - ఆదివారం



స్వరచింతామణి

(శ్లో) ఉషఃకాలశ్చ మధ్యాహ్నా సాయంకాల ఇతీతిధా ।
కాలత్రయే స్థితం దృష్ట్వాస్వరం వక్ష ఫలంతధా ॥ 12

(టీక) ఉదయకాలమున్ను మధ్యాహ్నకాలమున్ను సాయంకాలమందువున్న స్వరం చూచి ఫలం చెప్పబడునూ.

(శ్లో) ఏకకాలేస్వరే భిన్నే స్సోధిస్సఫలా భవేత్ ।
ద్వికాలేచ స్వరేభిన్నేవా పాతార్ధం ఫలంభవేత్ ॥ 13

(శ్లో) ద్వికాలేచ స్వరేభిన్నేవా పాతార్ధం ఫలాభవేత్ ।
రాత్రివెళాస స్వరేభిన్నే మధ్యభాగ ఫలంభవేత్ ॥ 13(a)

(టీక) ఏక కాలమందు స్వరంభిన్నమైతే ఆదినం సమఫలమౌను. రెండు కాలముల యందు భిన్నమైతే తలచిన ఫలమందు సర్వం సిద్ధించును. మూడో కాలం భిన్నమైతే మధ్య ఫలమని చెప్పుట.

(శ్లో) రాత్రి కాలేచ స్వరేభిన్నే పూర్ణ స్థిత ఫలంభవేత్ ।
యస్మిన్ కాలేస్వరేనాస్తిత స్యాహాని తధా భవేత్ ॥ 14

(టీక) మూడు కాలములయందలి స్వరంభిన్నమైతే అది సంపూర్ణ ఫలమౌను, యేక కాలమందు స్వరం లేదో అప్పుడు ఫలం సిద్ధంచదు.

(శ్లో) వారేవి చింతితం కార్యం స్వస్తానే వర్తతే స్వరే ।
అన్యస్య కార్యసిద్ధిస్యాత్ అన్య ధావర్తతే స్వరః ॥ 15

(టీక) వారమందు తలచిన కార్యం స్వరం లెస్సగా వుంటె వున్న దిక్కున కార్యమౌను - స్వరం దుష్టివుంటె అన్యత్ర కార్యమౌను.

(శ్లో) చంద్ర భాస్వరయోర్వారేస జీవౌ చంద్ర భాస్కరా ।
విపరీతే భవేన్మృత్యుః సత్యమే తద్వరాననే ॥ 16

(టీక) సోమవారం చంద్ర స్వరమున్ను ఆదివారం సూర్యస్వరమున్ను ఈ రీతి వుంటే జీవ స్వరమనబడును. స్వరం విపరీతమైతే మృతంయిది నిశ్చయం. ఓ పార్వతి ఈ విషయం చక్కగా గమనించి తెలియవలెను.

(శ్లో) తస్మిన్ వారే యధానాడి అహో రాత్రంవ హేన్యది ।
శుభతత్వం శుభప్రోక్తం అశుభేత్వ శుభంమతం ॥ 17

(టీక) యే వారమందు యే స్వరేమో ఆ స్వరం దివారాత్రిళ్లు ఉన్నట్టు అయితే శుభతత్వం. శుభం కలుగును. అశుభమైతే అశుభమౌను.

(శ్లో) సోమవారే యధాభానుఃభాను వారే చంద్రమాః ।
అశుభం తద్దినేదే విరుజాహసిస్తు జాయతే ॥ 18

(టీక) సోమవారం నాడు సూర్యనాడి భానువారం నాడు చంద్రనాడిగా వుంటే ఆదినమందు అశుభం, రోగం, కార్య విఘ్నం, మనస్తాపం, హాని కలుగునూ.

(శ్లో) సోమవార స్యరాత్రౌతువర్త తేయస్య భాస్కరః ।
భాస్కరస్య ప్రభాతేతుచంద్ర మామధ్యమం ఫలం ॥ 19

(టీక) సోమవారం నాడి రాత్రి సూర్య స్వరమున్ను భానువారం వుదయమందు చంద్ర నాడిగా వుంటె మధ్యమ ఫలం.

(శ్లో) భాస్కరస్య చరాత్రౌతువర్తతే యస్య చంద్రమాః ।
చంద్రమస్య ప్రభాతేచ భాస్కరస్య మృతిర్భవేత్ ॥ 20

(టీక) ఆదివారం రాత్రి సుప్తకాలం చంద్ర స్వరం సోమవారం ఉదయం భానుస్వరమైతె మృతి కలుగును.

(శ్లో) ద్వౌకాలేచ భవే చంద్రేసాద్వయో మృతి మావసేత్ ।
దౌకాలేతు భవేత్సూర్యం సర్విత్తానోన బలంభవేత్ ॥ 21

(టీక) సుప్తబోధకాలముల యందు చంద్ర స్వరం వుంటే యిద్దరికి మృతి చెప్పవలెను. ఈ రెండు కాలములయందును సూర్యుడు వుంటే తనకు బలం లేదు అనుట స్థిరముగా చెప్పదగినది.

(శ్లో) సుప్తేచ చంద్ర సూర్యోవా బోధయేద్వో స్వరేతధా ।
వుభయోరేవ యుద్ధేతు జీవితంచ భవే ధృతం ॥ 22

(టీక) సుప్తకాలం బోధకాలమందలి వుభయ స్వరములు వుండే యుద్ధమందు ప్రాణము బ్రతుకునూ అనుట నిశ్చయం.

(శ్లో) సుప్త కాలేస్వరే ద్వంద్వే బోధకాలేని శాకరే ।
యుద్ధకాలే వుభారేవమహాఘా తశ్చజీవతి ॥ 23

(టీక) సుప్తకాల మందు చంద్ర సూర్య స్వరమైతే బోధకాలమందు చంద్ర స్వరమైతే యుద్ధమందు బహుగాయమై యిద్దరున్ను బ్రతుకుదురు. యిది నిశ్చయం.

(శ్లో) సుప్త వేళాస్వర ద్వంద్వే బోధకాలేచ భాస్కరే ।
యుద్ధకాలేజయోనాస్తి పరాజిత ఫలంభవేత్ ॥ 24

(టీక) సుప్తకాలమందు స్వరం పొల్లి చంద్రుడైతే బోధకాలమందు సూర్య స్వరమైతే యిద్దరికిన్ని జయం లేదు - భంగం వచ్చునూ.





(శ్లో) సుప్తేనిశాకరే చైవబోధే సూర్యని శాకరే ।
ధ్వజిత్వామృతిస్త స్యాకార్యం భూత్వవినశ్యతి ॥ 25

(టీక) సుప్త కాలం చంద్ర స్వరమై బోధకాలం చంద్ర స్వరమై పొల్లి సూర్యండైతే యుద్ధమందు గాయపడి జెయించి కార్యం ఫలించక మృతి బొందును.

(శ్లో) సుప్తేదివాకరే చైవబోధే సూర్య నిశాకరౌ ।
యుద్ధేజిత్వాతతో భంగు కార్యఘాతంసు జీవతం ॥ 25(a)

(టీక) సుప్తకాలంనందు ఒక స్వరం వుండి నిద్రపొర్లేటప్పుడు మరి ఒక నాడిమైతోడు తోమేలు కుంటే తనకు సమీపమున ఒక పగవాడువున్నాడని తెలిసికొనవలెను. ఇద గమనించుట ముఖ్యము.

(శ్లో) సుప్తేదివాకరే చైవ బోధే చంద్ర దివాకరౌ ।
యుద్ధేజిత్వాతతో భంగు కార్య ఘాతం సుజీవితమ్ ॥ 26

(టీక) సుప్తకాలమందు సూర్య స్వరమై బోధకాలమందు సూర్య స్వరమై పొల్లి సూర్యండైతే యుద్ధమందు గాయం తగిలి బ్రతుకునూ.

(శ్లో) ప్రసుప్తే చైకనాడ్యశ్చ నిద్రామధ్యేన్య నాడికౌ ।
ప్రభోదయతి వేగేన తధాతిని కటోరిపుః ॥ 27

(టీక) సుప్తకాలమందు వొక స్వరముండి నిద్రపొల్లెటప్పుడు మరివకనాడియై తోడుమేలు కొంటె తనకు సమీపములో పగవాడు వున్నాడని తెలిశేది.

(శ్లో) సుస్వరంవామ నాడిన్యాదేక లీలాసదాగతిః ।
బహుశం సూర్యవాహస్యా తధాతిని కటోరిపుః ॥ 28

(టీక) వామనాడియేక విధముగా సుస్వరముగానబడిన తోడుగా సూర్యస్వరం నడిచేనా శతృసమీపమున వున్నాడనుట.

(శ్లో) మరణంత్రాస సంయుక్తం ప్రాణాం తికమధావిభో ।
యేవయంద్రోయధా దృష్టేబంధమౌ చనమేవచ ॥ 29

(టీక) మరణమున్ను, భయమున్ను, ప్రాణ పర్యం తరానకున్నూ. ఈక్రమం సూర్య నాడియేక విధముగా నిండారుగా చంద్రుడు కనిపిస్తే చెరసాల విడువబడిన వాడు అనుట.

(శ్లో) యుద్ధయాత్ర భవేద్దస్యా అన్యదైవ తథాభవేత్ ।
యేతత్సత్యంమయా దేవి రహస్యం కథితంతదా ॥ 30

(టీక) సూర్యస్వరం యేక విధముగా సుస్వరమై తోడుతో నిండారుగా చంద్ర స్వరం నడిచే వేళ యుద్ధమున్నుయాత్రాయును కారాదు తక్కిన కార్యములు అవును. వో పార్వతి రహస్యం నీకు చెప్పబడెనూ.

(శ్లో) వర్జ యేత్ స్వరశూలంచవార శూలంశనింతథా ।
కుపాళ కాలం రాహుశ్చకాల రేఖాచవర్జయేత్ ॥ 31

(శ్లో) యోగినీచ పరిత్యజ్య యాత్రా భవతి సిద్ధివా ॥ 32

(టీక) స్వర శూలంవారశూలం శనింకపాలంకాలరాహు కాలరేఖ యోగిని ఇది మొదలైన దోషములు పరిహరించి యాత్రశాయ కార్యసిద్ధియనుట.

(శ్లో) స్వరశూలః. వామనాడి ప్రవాహే ననిగచ్ఛెపూర్వముంతరం ।
రాహుతిష్ఠ తితత్త్రైవ జయే భంగ ప్రజాయతే ॥ 33

(టీక) వామనాడి యందు తూర్పు వుత్తరం స్వరశూల అక్కడ రాహువుండును. ఆ దిక్కున పోతే భంగంపరాజయమౌను. సూర్య నాడియందు దక్షిణ పడమర స్వరశూల అక్కడ పరిఘం వుండునూ. ఆ దిక్కు పొతె హాని మృత్యువు వచ్చునూ.

(శ్లో) దక్షనాడి ప్రవాహేన నగచ్ఛె ద్యామ్యపశ్చిమం ।
పరిఘూతిష్ఠతేత త్రహాని మృత్యుస్య జాయతే ।
గురుశ్చ క్షిణే శూలే వుత్తరేబుధ జామయోః ॥
మృగాంకే మందయోః పూర్వం పశ్చిమే భానుశుక్రయోః ॥ 34

(టీక) గురువారం దక్షిణం మంగళ బుధ వారం ఈ రెండున్ను ఉత్తరం, సోమ శని ఈ రెండున్ను తూర్పు - భాను శుక్ర రెండున్ను పడమర శూలలుగాన ఈ శూలలు గలదిక్కునందు ప్రయాణం కూడదు. పోయినచో భంగం. శుక్ర పడమర యిదివారశూలలు.

(శ్లు) సముఖం వారశూలస్య వామహాని కరం సదా ।
విముఖం దక్షభాగస్థః సర్వసిద్ధికరం పరం ॥ 35

(టీక) శూలకు యెదురున్ను యడమ భాగమున్ను హాని వెనుక దక్షిణ భాగం సర్వ సిద్ధి కలుగును.





(శ్లో) స్థిరవారంచ పూర్వాదిగణితంసం స్థితం శని ।
శని స్థిత దిశం హత్వాతు శుభమాప్నుయాత్ ॥ 36

(టీక) శనివారం మొదలు తూర్పు మొదలు యెంచగ ఆవారమున యేదిక్కున వచ్చునో ఆ దిక్కున వుండును. శనియున్నదిక్కు వినాతక్కిన దిక్కులయందు పయనం శుభం పొందునూ.

(శ్లో) తిధిరుద్రముఖం ప్రోక్తం తిధిర్వేదకఫా లకం ।
తిధిరహదశ ఖండం ఆదినాదస్య చాలనం ॥ 37

(టీక) తిధికి 11 కూర్చి దిక్కుల భాగించగా *శేషం దిక్కు - తిధిని నాల్గు గూర్చి భాగించగాక పాలం, తిధిని 10 కూర్చగా ఖడ్గం, యిది ఆదినాధుని యొక్క చలనమనబడునూ.

(శ్లో) తద్వ్యైవ సమ్ముఖం వామాగత శ్చమృత యతెనరః ।
దక్షిణేపృష్ఠ భాగేచజయతే నాత్ర సంశయః ॥ 38

(టీక) ఆదినాధునికి యెదురున్ను వామభాగమున్ను మృతి వెనకల దక్షిణ భాగం జయం సందేహంలేదు.

ఇత్యుమా మహేశ్వర సంవాదెస్వర చింతామణౌ
వారస్వరన్నామ అష్టమాధ్యాయః.

ఎనిమిదవ అధ్యాయం ముగిసెను.

* శేషందిక్కు - దిక్కు ముఖం.

# 9. నవమాధ్యాయం

## కాళరాహు

(శ్లో) రవౌగురౌచ పూర్వస్థః సోమ శుక్ర చదక్షిణే ।
బూమేచ పశ్చిమే తిష్ఠః శనిసౌమ్యచ ఉత్తరే ।
కాళరాహుప్రకీర్తే తతాందేశం వర్జయేద్బుధః ॥ 1

(టీక) కాళరాహు - ఆదివారం గురువారం తూర్పు - సోమ శుక్ర యీ 2న్ను దక్షిణం. మంగళవారం పడమర - శని బుధ యీ 2న్ను వుత్తరం - ఆ దిక్కు వినాగాయాత్ర చేంయపలెను.

## కాళ రేఖా

(శ్లో) శక్తిరూపస్థితం చంద్రః శివరూపదివాకరః ।
శశిభాస్కరయోర్మధ్యే కాళరేఖా విధీయ్యతే ॥ 1

(టీక) శక్తి రూపం చంద్రుడు, శివ రూపం సూర్యడు - యీరెంటికి మధ్యమం కాళరేఖా. దీనికి పైన మాతృకలో చోటు విడిచి వుండును.

## తత్వజ్ఞానం

(శ్లో) తత్వజ్ఞానం ప్రవక్ష్యామిత్రై లోక్యం జ్ఞానముత్తమం ।
మమ పంచముఖాన్యేవత త్వంరూపేణ సంస్థితః ॥ 1

(టీక) తత్వజ్ఞానము *పలకరిస్తున్నాను. మూడు లోకములలలో వుత్తమమైనది. నాయొక్క పంచముఖము లనెడి పంచతలుగా వుండునూ. అని యీశ్వరుడు పార్వతికి చెప్పునట్టి క్రమం.

(శ్లో) సద్యోవామ మహోరంచ తత్పురుషేచా నమేవచ ।
మమ పంచముఖాన్యేప పంచమార్గేణ వైస్థితిః ॥ 2

(టీక) సద్యోజాతం, వామదేవం, లఘోరం తత్పురుషం, ఈశానం -5- ముఖములున్ను అయిదు మార్గములుగా వుండునూ.

---

* పలకరిస్తున్నాను - చెప్పుచున్నాను.





(శ్లో) పృథివ్యాపస్త ధాతేజఃవాయు రాకాశమేవచ ।
పంచతత్వం తికందేహంజ్ఞాతవ్యం వరవర్ణికం ॥ 3

(టీక) పృథివి - అప్పు-తేజువాయువు ఆకారమనేది దేహమని తెలియుము. వో పార్వతి.

(శ్లో) తేషాంవర్ణ గతిం స్వాదు మండలంస్థానకం ధ్రువం ।
కార్యాకార్యా వికారశ్చవిదుతో పిరచన్మహి ॥ 4

(టీక) భూతముల యొక్క వర్ణన - గతిస్వాదుమండలం ధృవం కార్యాకార్యా విచారములు తెలిచిన భూమిని లెస్స సంచరించునూ. నిజం.

(శ్లో) పీతగౌరంచ తుష్కోణాంజగతి ద్వాద శాంగుళం ।
మధ్యేవద తిసాదయా కృషికర్మాణి సాధకృత్ ॥ 5

(టీక) పృధి విబంగారు ఛాయమండలం నాల్గు మూలలు 22 అంగుళశ్వాసం, నాసిక మధ్య మందునాశం కృషికర్మాలకు లెస్స శ్రేష్ఠము అనబడును.

(శ్లో) అర్ధ చంద్రాకృతింశ్వేతం కాషాయం షోడశాంగుళం ।
అధోవహతి నాసాయః ఆపశాంతి చకారయెత్ ॥ 6

(టీక) అప్పు తత్వమండలం అర్ధ చంద్రాకృతియగును. తెలుపు వర్ణము, స్వాదువొగరు ప్రయాణం 16 అంగుళాలు ముక్కు కింద అయినట్టి నాశం అనుట. వుదక, శాంతి కర్మాలు చేయుట లెస్స వుత్తమం. ఇది అప్పుసంబందమైన వర్ణన.

(శ్లో) త్రికోణో లోహితో తృష్టం బహిరష్టాంగుళం మతం ।
ఊర్ధ్వోవహతినా సాయఃశ్రౌత కర్మాణి కారయేత్ ॥ 7

(టీక) అగ్నిమండలం త్రికోణం రక్తవర్ణం సాదుకారం 8 ప్రమాణం 8 అంగుళం ముక్కు పోగున శ్వాసం పొయ్యేది శ్రౌత కర్మాలు శేయ లెస్స.

(శ్లో) ఆమ్లషట్కోణ నిలశ్చమారుతశ్చ తురంగుళః ।
తిర్యగ్వహతి నాసాయః కరజాస్య ఫలాయనం ॥ 8

(టీక) వాయుతత్వం స్వాదుపులుసు షట్ కోణమండలం నీలవర్ణం ప్రమాణం నాలుగు అంగుళములు ముక్కులో నడ్డముగా పుట్టేది పారేకార్యములకు లెస్స అయినది.

(శ్లో) అప్రమాణమ నాకారమపణాం అరసంచతత్ ।
కధ్యతేసర్వగమ్యో మధ్యానంజా ప్యంచకారయేత్ ॥ 9

(టీక) ఆకాశతత్వం ప్రమాణం - ఆకారం లేక విరసం లేక వుండునూ. ముక్కులోన నిండి పారును జపధ్యానములు శేయలెస్స ఉత్తమం.

(శ్లో) వాయుతోయ సమాయోగదతిచోర బహిర్ముఖః ।
ప్రాణఃకాలేతు విజ్ఞానే సర్వకార్య వినాశనం ॥ 10

(టీక) అప్పు వాయువులు కూడి అతికముగా రెండు నాడులయందున్ను నిండారుగా బయలు దేరేవేళ వాయుకుళాయన బడునూ, అప్పుడు సకల కార్యములు నాశం.

(శ్లో) పృధ్వితోయశ్చ సంయోగః దతిచార గతోమరుత్ ।
వామదక్షో దక్షనామ కాలదండక్ష యంకరః ॥ 11

(టీక) పృధ్వీయములు కూడి అతికముగా ముక్కు నించె బయలు దేరేవేళ రెండు ముక్కుల వెంట వామనాడికుడి పార్శముగా నున్న సూర్య నాడి యెడమ భాగముగా నున్న ఏక కాలమందు బయలుదేరితే, కాలదండ మనిపించు కొనును, కార్యక్షయం చేసును.

(శ్లో) వహ్నిమారుతయోగాధ్వా శృంగనా దోవహేద్యది ।
తదోపరాగోవిజ్ఞేయః ద్వయోర్మృత్యుర్ప వేస్ఫంటం ॥ 12

(టీక) తేజ మారుతములు కూడేవేళ కొమ్ము పెట్టిన రీతిని ధ్వని వింటె రెండు నాడులయందున్ను బయలుదేరును. అప్పుడు గ్రహణకాలమని పంచుకొనును. అప్పుడు మృత్యువువచ్చెనని చెప్పెది.

(శ్లో) కృశ్యాకాశం వహేద్వాయుః అంత స్తోపిన దృష్యతే ।
వుబయోరేక నాడిస్యాత్స ధూమ్రమ సర్వనాశనం ॥ 13

(టీక) రెండు నాడులున్ను కొంచమై ఆకాశం విడిచి వాయులోకాల వుండె టట్టుగా కనిపించకనే వుంటే అది ధూమ్రమనిపించుకొనును. సర్వకార్యనాశం.

(శ్లో) అధవక్ష్యే మహాదేవి తత్వానాంధర్శన క్రమం ।
వురునస్యాపి చుబుకం ఏక వాద్యంగళాం తరం ॥ 14

(టీక) వో పార్వతి తర్వాత పంచతత్వములు చూచే క్రమం చెప్పేను, కదలక బోడి గండం వక అంగుల ప్రమాణ విస్తారం.





(శ్లో) చుబుకాగ్రేకృతా దృష్టివామదక్షణ సన్ముఖం ।
హనుమంతి చుబూకాగ్రేతర నాడీసు సన్ముఖం ॥ 15

(టీక) యడమ ముక్కు గడ్డానికి సరిగా దృష్టిని పెపి చూచేది హర. నాడివోరగా చూచెది హనుమంత నాడియనుట.

(శ్లో) మధ్యేపృధ్వి అధశ్చాపఃవోర్ధ్వవహతి చానలః ।
తిర్యగ్వాయు ప్రవాహశ్చక స్వృష్టావస్వ ష్టావత దంబరం ॥ 16

(టీక) ముక్కునడమ పృధ్వి దిగువగా అప్పు మీదుగా పొయ్యేది తేజస్సు - అడ్డముగా వచ్చేది వాయువు ముక్కు అంటీ అంటకా పారేది ఆకాశము. ఇది హనుమంతనాడి క్రమం. అని వివరంముగా తెలిసికొనేది.

(శ్లో) పృధివ్యాపస్త ధాతేజోవాయురాకాశ మేవచ ।
చతుస్రాంగుళయః సఖ్యానాభాదిక్రమ శోర్ధ్వగాం ॥ 17

(టీక) నాభిమొదలు 4 అంగుళములు ఉపర్యుపరిక్రమముగా పృధివ్యాది 5 తత్వములున్ను వుండునూ.

(శ్లో) నాసాకందం సమాశ్రిత్యాధరా వహతి వార్యవః ।
ఊర్ధ్వ మగ్నిమరుత్తిర్యక్ నిరాలంబంత ధాంబరం ॥ 18

(టీక) పృధ్వి ముక్కు దండం అంటిపారునూ, అప్పు కిందుగా నుండును. తేజస్సు పొడవుగాను, వాయువు అడ్డముగాను ఆకాశం ముక్కునిండి లోపలనే చెదరి పారును. ఇది నంది నాడి.

(శ్లో) యేవం విలక్షయేదేవి నంది నాడిమనుత్తమం ।
రహస్యం కధ్యతే స్మాభిఃతత్వ సంస్పర్శన క్రమాః ॥ 19

(టీక) ఓ దేవి యీక్రమం చూడవలెనూ. ఉత్తమమైన నంది నాడి, రహస్యమైనది. మావల్ల తత్వములు పుట్టిన క్రమంచెప్పుతున్నాము.

(శ్లో) కించి దుష్ణ స్థిరాపృధ్వి సంపూర్ణోష్ణం హుతాశనం ।
కించిచ్ఛైత్యం భవేద్వాయుః సంపూర్ణ శీతళంజలం ॥ 20

(టీక) కొంచంవుష్ణం పృధ్వి స్థిరం, నిండా వుష్ణం అగ్ని, కొంచం శైత్యం వాయువు, అతి శీతళం జలమనెది.

(శ్లో) ప్రవాహితత్వమేకం వాద్వంద్వజం నాస్తి సర్వదా ।
స్వేస్వేస్థానాశ్చ చతురః విషాహి సర్వ జింహ్వాగాన్ ॥ 21

(టీక) నాడీ బయలుదేరే టప్పుడు వోకత్వముట్టే నడుచును. రెండు తత్వములు సర్వదా వుండదూ, ఏకతత్వము ఆయస్తానం ముట్టి చూచట నేర్పు, రెండు తత్వాలు పామునాలికల వంటి విషం అనుట.

(శ్లో) చంద్ర సూర్య వ్యోమ తేజం వాయువొభాస్కరోత్తమే ।
అన్యత్రపూర్వ తత్వానిజ్ఞాత వ్యాధః క్రమాద్బుధైః ॥ 22

(టీక) ఆకాశ తేజ వాయువులు పూర్ణ తత్వములు. యీక్రమము వరిసగా పెద్దలచేత తెలియ బడినది యనుట.

(శ్లో) చంద్రేధరా యాప్రధామాద్వితీయ్యో వరుణం మితం ।
తృతీయ్యోతేజసి ప్రోక్తం చుతుర్ధే మారుతస్తధా ।
పంచమంన భసిప్రోక్తం తత్వానాం ఘటికాక్రమాః ॥ 23

(టీక) చంద్ర స్వరమందు ఒక ఘడియ భూమి, రెండు జలం, 3 తేజము 4 వాయువు - అనుట. 5 ఆకాశం యీ క్రమం తత్వములు తెలియ తగినది.

(శ్లో) వాయువాద్య ఘటికాచా దొద్వితీయ్యే ఘటికాభువి ।
తృతీయ్యే వరుణజ్ఞెయః చతుర్ధ ఘటికానలః ।
ఆకాశం పంచమంప్రోక్తం భానునాడ్యా మిమంక్రమాత్ ॥ 24

(టీక) ... సూర్యనాడియందు మొదటి ఘడియ వాయువు రెండవ ఘడియ భూమి 3 ఘడియ జలం 4 ఘడియ అగ్ని 5 ఘడియ ఆకాసం. యీ క్రమం నడుచునూ.

(శ్లో) చంద్ర పృధివ్యాం సౌమ్యస్యాదప్సు స్సోమః ప్రకీర్తితః ।
తేజేతు భార్గవ ప్రోక్తోవాయు ర్గురురితి స్మృతం ।
ఆకాశే కేతురిత్యుక్తం, వామ నాడ్యామిదం క్రమాత్ ॥ 25

(టీక) చంద్ర స్వరంమందు పృధ్వి బుధుడు - జలం - చంద్రుడు తేజస్సు శుక్రడు - వాయువు బ్రహస్పతి - ఆకాశం కేతువు- యీ క్రమం చంద్ర స్వర తత్వ గహాక్రమం అనుట.





(శ్లో) సూర్యే పృధివ్యాం సూర్యస్తు సలిలే సౌరిరుచ్యతే ।
తేజస్యంగారక ప్రోక్తఃవాయురాహుః ప్రకీర్తితః ॥ 26

(టీక) సూర్య స్వరమందు పృధ్వి సూర్యుడు - అప్పుశని తేజుడు వాయువువ రాహువు ఆకాశం కేతు, యీ క్రమమున గ్రహములుండును.

(శ్లో) ఇడావహతి సౌమ్యేనమహీచ వరుణాగ్నిభిః ।
తధాస్సర్వార్ధ స్సిద్ధి స్యాత్సూర్యే హాని వినిర్ది శేత్ ॥ 27

(టీక) చంద్రనాడియందు పృధివి, అప్పు తేజములు, సౌమ్యములుగా నడిచి నప్పుడు సకల కార్యములు సిద్ధించును. సూర్యుని యందు హాని అని తెలిసికోవలెను.

(శ్లో) సూర్యేత్రయదినేర్దిష్టం సౌమ్యేహానిం సమాధిశేత్ ।
అనిన్మిన త్రయదాత్రుష్టే దీప్తె శుభకరంభవేత్ ॥ 28

(టీక) సూర్యనాడి యందు తేజ వాయువు ఆకాశములు సౌమ్యమైతే హాని, క్రూరముగా కనిపిస్తే శుభము అనుటలో సందేహం లేదు.

(శ్లో) పృధ్వీస్యాత్ప్రథమే యామ్యేద్వితీయ్యే సలిలంశుభం ।
తృతయ్యోచానలం సౌమ్యం చతుర్ధే వాయురంబకే ॥ 29

(టీక) ప్రధమ యామం ప్రధ్వి రెండవ యామం జలం, 3 యామం అగ్ని, 4 యామం వాయు రాకాశములు యీ క్రమమున ఆయా యామానకు ఆయా తత్వంశుభం అనుట.

(శ్లో) పూర్వపశ్చిమ యామ్యే చవుత్తరేచయ ధాక్రమం ।
ప్రధివ్యాదిని తత్వాని బలిష్ఠానియ ధాక్రమం ॥ 30

(టీక) ప్రధివితూర్పు, అప్పుపడమర, దక్షిణం తేజస్సు, వాయువు ఉత్తరం. యీ క్రమం ఆయా దిక్కున బలం కలిగినవని తెలిసి కొనవలెను.

(శ్లో) పూర్వస్యాభిముఖం తోయం పశ్చ మాభిముఖం ధరా ।
ఉత్తారాభి ముఖం తెజః వాయుర్ధక్షిణతో ముఖం ।
ఆకాశమూర్ధ భాగస్తం తత్వా నాముఖముచ్యతే ॥ 31

(టీక) తూర్పు ముఖం జలం, పడమటి ముఖం భూమి, దక్షిణ ముఖం వాయువు - ఉత్తర ముఖం తేజస్సు - ఆకాశం సర్వత్ర ఊర్ధ్వ ముఖముగా వ్యాపించునూ.

(శ్లో) పృధివ్యాంస్థిర కర్మాణియా నితాని శుభానిచ ।
దుర్గాణ్యాలయ హర్మ్యా పప్రాసా దోపవనానిచ ॥ 32

(టీక) పృధివియందు స్థిరమైన కార్యములు శుభకర్మములు - దుర్గములు యిండ్లు మేడలు ఉప్పరిగెలు వుద్యాన వనములు నిర్మించుట శుభం కలుగునూ.

(శ్లో) యుద్ధకాలే నృపస్త్రత్రజయా సిద్ధం కరాభవేత్ ।
యా యినస్తు భయాభం గోవిజ యాస్తాయి నోపిచ ॥ 33

(టీక) యుద్ధకాలమందు ధొరలకు పృధ్వితత్వమైతే జయం సిద్ధం వచ్చెపగవానికి భయం భంగంస్తలమందు వున్న వారికి జయం కలుగును.

(శ్లో) జలోదయే శుభం విద్యా ప్రశ్నకాలే సమాగతే ।
సిద్ధ్యంతి సర్వకార్యాణిమనసా చింతితాన్యపి ॥ 34

(టీక) అప్పుతత్వం నడిచే వేళ ప్రశ్నచేయ శుభం కలుగును. మనస్సు నందు చింతించినట్లు సకల కార్యములు జయమగును.

(శ్లో) వివాహే మంగళం యాత్రాపట్ట బంధ జయావహం ।
వాపికూపతటా కశ్చకూటముద్యా నమందిరం ॥ 35

(టీక) వివాహం మంగళం యాత్ర పట్టబంధం చేయుటకు నడబావి, గుంట, చెరువులు, శిఖరం పూలతోటలు ఇది మొదలైన కార్యములు జయతత్వమున ప్రశ్న చేయగ శుభం కలుగును.

(శ్లో) అభిషేకోనరాణాం చపురగ్రామాధి రోహిణిః ।
సముద్రేతరుణి యుద్ధేబీజానాంస్థాపనె తథా ॥ 36

(టీక) మనుష్యులయొక్క అభిషేకమందలి పట్టం గ్రామం ప్రవేశించనూ వోడయెక్కే దీవులకు పోను, భూమందలి విత్తులు చల్లునూ యిత్యాది కార్యములు జలతత్వ మందు శుభం కలుగును.

(శ్లో) దేవతాస్థాపనం చైవ శాంతి పౌష్టిక ముగ్మకం ।
వనితా సంగమం చైవకర్త వ్యంతుజ లోదయే ॥ 37

(టీక) దేవతా ప్రతిష్ఠ యుగ్మశాంతి పౌష్టికములు - ప్రసంగం యీ కార్యములు జల తత్వమందు చేయవలెనూ.

(శ్లో) తేజాగమే భవేధాని మరణం వ్యాధి సంభవే ।
కార్యహాని భవేత్రత్ర తాపితం నప్రరోహితం ॥ 38

(టీక) అగ్ని తత్వమందు శుభకార్యములు హాని మరణం వ్యాధి పుట్టునూ. కార్యం చెడునూ విత్తులు మొలవదు పాడైపోవును.



(శ్లో) వివాహే విధవాంచ స్యాస్తధా మృత్యు వశంప్రవజేత్ ।
వాపికూపతటా కాది సస్యశ్మష్యం తితేజసా ॥ 39

(టీక) వివాహం చేయ విధవ అవునూ. లెదా మృతి పొందునూ. భావులు, గుంటలు, చెరువులు తొవ్విన నీళ్లు రాదు. ప్రయాసపడినను లాభం లేదు.

(శ్లో) కుహేమృత్యు మాప్నోతి యాత్రా యానినివర్తతే ।
శుభ కర్మంచ యత్కించి తత్సర్వమ శుభం భవేత్ ॥ 40

(టీక) యుద్ధంచేయ మృతి కలుగునూ. యాత్రచేయ తిరిగుటలేదు. కొన్ని శుభకర్మములు చేయచెడును.

(శ్లో) వాయు తత్వసమాయోగే ప్రాణం సంచయతేయధా ।
చర కర్మాణి సర్వాణి కర్తవ్యా సదా బుధైః ॥ 41

(టీక) వాయుతత్వమందలి చరమైన సకల కార్యములున్ను పెద్దల చేత చేయ బడినది యల్లప్పుడున్ను.

(శ్లో) నవారోహణ యాత్రాణి చలనంశకట స్యచ ।
గోశ్వోష్ట్ర గజయానాని సిధ్యంతితస్య లీలయా ॥ 42

(టీక) నూతనముగా యెక్కేతూగుటయ్యాలలు బండ్లు నడవను యెద్దులు గుర్రములు పొట్టేలు యేనుగులు మొదలైన వాహనములు వాయుతత్వమందు ఆరోహణం చేయుట శుభం.

(శ్లో) ఉచ్చాటనంత థామోహవిద్వేషా కర్షణస్తధా ।
యుద్ధ యాత్రవివాహాదిదూరతః పరివర్జయేత్ ।
ఉచ్చాటనం మోహనం విద్వేషణం ।
ఆకర్షణం స్తంభనం స్తంభనం ॥ 43

(టీక) ఉచ్చాటనం, మోహనం, విద్వేషణం, ఆకర్షణం యుద్ధం యాత్ర వివాహం యీకార్యంలు వాయుతత్వమందు అనుసరించవలెనూ.

(శ్లో) సర్వసాధారణం వ్యోమనిష్కళం పరమేశ్వరం ।
శుభా శుభవినిర్ముక్తం లాభాలా భావివర్జితం ॥ 44

(టీక) సకల తత్వములకున్ను సమానమైన ఆకాశ తత్వం కల్మషమైన ఈశ్వర స్వరం రూపమై శుభా శుభములు, లాభ నష్టములు లేక వుండును.

(శ్లో) యోగజాశ్చలజ చిత్తానాంయేగినాం యోగదాంశకః ।
దేహేర్చ నతధా దానంప్రతిష్ఠా మంత్ర తర్పణం ॥ 45

(టీక) చల చిత్తులైన యోగిజనులకు పరమయోగం నిచ్చును. దేవ పూజదానం ప్రతిష్ఠా మంత్రోపదేశం తర్పణములు చేయ సిద్ధంచును అని తెలియవలెను.

(శ్లో) మోక్షోపదేశ విజ్ఞానం సిధ్యంతిదియ తిస్ఫుటం ।
యిద్ధం తత్వస్యకర్మాణి కధితానివరాననే ॥ 46

(టీక) మోక్షమార్గం వుపదెశం శిల్పి శాస్త్రం అభ్యసించుట సిద్ధించును, యీ క్రమం తత్వముల అయ్యె మర్మములు శ్రేష్ఠమైన ముఖముగల పార్వతి నీకు వివరముగా చెప్పుచున్నాను.

(శ్లో) పుత్రకం త్వదనిశ్వాసాకించల్లక్ష్యం స్పృశేద్యది ।
బాలస్వరం తధాగేయేన్మంధం మంధం ఫలం ॥ 47

(టీక) ఆ తర్వాత శ్వాసము కొంచెముగా లక్ష్యాన్ని తాకి వున్నట్టు అయితే అప్పుడు బాల స్వరమని పించును, అది తామసం మీద కొంచెం ఫలమిచ్చునూ.

(శ్లో) లక్ష్యస్తానంచ సంస్పృష్ట్వా ప్రశస్తేవహ తేమరుత్ ।
సకుమారస్వరజ్ఞేయః కార్యరూపం తధా భవేత్ ॥ 48

(టీక) లక్ష్యస్తానానికి లెస్స అంటి స్వరం ప్రబలముగా వుంటే, అది కాజస్వరం రెట్టింపు పదింతల ఫలము కలుగును.

(శ్లో) వహ తేసు స్వరేణైవవ్యాపితం ఖండితం తధా ।
వృద్ధ స్వరసవిజ్ఞెయః కార్యసంకులితం భవేత్ ॥ 49

(టీక) శ్వాసం లెస్సగా లక్ష్యస్తానానికి తాకి దురుసుగా కొట్టితే అది వృద్ధ స్వరమనబడునూ, అదికార్యమై చెడునూ.

(శ్లో) లక్ష్యాన ప్రాప్యతే శ్వాసః అధాప్య స్తంగతోపిచా ।
మృతాస్వరస్యధాజ్ఞేయః సర్వకార్యా వినాశనం ॥ 50

(టీక) శ్వాసముస్తానానికి కలగక నేకనిపించి అణిగిపోతే అది మృత స్వరమనిపించును, అప్పుడు సకల కార్యములు చెడునూ సందియంలేదు.





(శ్లో) రించిల్లా భఃకరోబాలఃకు మారస్వర్ధ లాభతః ।
రాజ్యేరాజ్యే ప్రదోవృధ్యాంమిశ్ర మృంతక్షయం భవేత్ ॥ 51

(టీక) బాలస్వరం కొంచెం లాభం కుమార స్వరం అర్థ లాభం రాజ స్వరం పూర్ణ ఫలమిచ్చునూ, వృద్ధ స్వరం మిశ్రఫలమిచ్చును, మృత్యు స్వరం కార్యనాశనము కలుగునూ.

(శ్లో) గృహంపృధివ్యాంజిహ్వాచ అపాంగే హంన్పలింగకం ।
తేజేలీశంతు నేత్రేచ వాయుర్గే హంతు వాసికా ।
వో స్తానంచ శృణీద్వంద్వంతత్వగేహ నిమానితు ॥ 52

(టీక) పృధ్వికి గ్రహంనాలికే- అప్పు గ్రహం మొగవాని లింగము - అగ్ని గ్రహం కన్నులు - వాయువు గ్రహం ముక్కు - ఆకాశం గృహం చెవులు యివి తత్వముల గృహములు అని విశదముగ తెలిసికొనవలెను.

(శ్లో) ఫలితం వక్రితం చైవస్ఫుటితం స్కలితం తధా ।
జ్వలితం ధసమానం చసుప్త మస్తమయం గతః ॥ 53

(టీక) మరిన్ని వక్రితమని స్ఫుటితం స్కలితం జ్వలితం, ధృవతంశం, సుప్తం - అస్తమయం - అనేది యెనిమిది గతులు స్వర్గమునకు కలదూ.

(శ్లో) గంధతో పరిసంస్పృష్ట్వా యధాసవహ తేమరుత్ ।
ఫలితం తద్విజానీయ్యాత్ సర్వ కార్యవినాశనం ॥ 54

(టీక) ముక్కు కొనమీద తాకియెప్పుడు శ్వాశం పారు చున్నదో అది ఫలమనబడునూ అది అన్ని కార్యములకు చెడుపు.

(శ్లో) వాయుతత్వం పరిత్యజ్య బాహు మూలం స్పృశేవ్యది ।
నివర్తతేత్యర్ధ వధే వక్రితం సర్వ హానిదం ॥ 55

(టీక) వాయుతత్వం విడిచి భుజంవరకు శ్వాసంపారి మధ్య నిలిచిపోతే అది వక్రితం కార్యములు అన్ని వక్రగతిగా పరిణమించుసని తెలిసేది.

(శ్లో) యజాతేశుభతత్వేన ద్విధమార్గే ఫలంయజేత్ ।
బ్రూయాత్కార్యం తధాజ్ఞాత్వా ద్విధామార్గణం శుభం ॥ 56

(టీక) శుభతత్వంతో కూడి రెండు శుభ తత్వములు నడిస్తె స్ఫుటితమనంబడును. రెండు మార్గముల వల్ల శుభం కలుగునూ. యీ విషయం గమనించవలెను.

(శ్లో) పూర్ణేనైవ విధానేనదీప్త తత్వం వహేద్యది ।
స్కలితం తద్విజానీయ్యాత్ క్రూరకా ర్యాద్విధా భవేత్ ॥ 57

(టీక) మునుపు చెప్పున పూర్ణతత్వమందు వుండి దీప్తతత్వం వున్నట్లైతే కార్యం రెండు విధములుగా ఎంత ప్రయత్నించినను చెడును.

(శ్లో) దృశ్యతే దృశ్యతే విద్యుత్ దివసంతృప్య తేమరుత్ ।
తధా పిస్కలితం జ్ఞేయం వుపఘూతం తనుభ్యతే ॥ 58

(టీక) స్వరం కనిపించి కనిపించకనే మరువు వలెనే నడమ తెగినటుల కనిపిస్తే అది ఫలిత కాల్యానకు అవగుణంగలుగును. ఇదియే వుపఘూతమన బడును కార్యహాని.

(శ్లో) తేజో తత్వం పరిత్యజ్యం దృశ్యతే ప్రజ్వలం త్యపి ।
కద్య తేజ్వలితం తంతు మహాఘూత తదుచ్యతే ॥ 59

(టీక) తేజ తత్వం విడిచి అధిక తీక్షణంగా కనిపిస్తె అది జ్వలితం మహాఘూతం మనంబడునూ.

(శ్లో) అత్యుష్ణం జ్వలితం తీవ్రం దృశ్యతేప్యగ్నిరుచ్యతే ।
యుద్ధచక్రేయతోభంగా భవేస్మృత్యుర్భ వస్తధా ॥ 60

(టీక) జ్వలితమై అత్యష్ణమై దురుసుగా తేజతత్వమంటినడిస్తే అది అత్యగ్నియనిపించుకొనును. అనలమందు అయితే భంగం మృత్యుసమానమౌను.

(శ్లో) సాసద్వారం సమాఃపూర్యరపూత్కృ తోపిన దృశ్యతే ।
ద్వంసమానేతి విఖ్యాతః కురుతే కార్యనాశనం ॥ 61

(టీక) శ్వాసం ముక్కునుండి వెడలకనే పడిశము పట్టినట్లు కనిపించి వుంటే ద్వంసమానం కార్యనాశనం చెందును.

(శ్లో) నాడీద్వయేక దీప్తస్తుమిళితా సూర్యనాడికా ।
ఏక ద్విరధికావర్ణం వర్ణైస్తు రిక్తపూర్ణతా ॥ 62

(టీక) రెండు నాడులున్న యెడముగా కూడివొక దిక్కున వుండి ఆ దిక్కుల సమవిషమాక్షరం వల్ల రిక్తిపూర్ణ మనితెలియతగినది.

(శ్లో) అధికాపూర్ణ రక్తాభాశస్తా ప్రవేశనిర్గమః ।
తాభ్యామత్పాత వరికాశృతినామతి సమ్మతః ।
వుత్తరొత్తర భూతేషుశ్రేష్ఠ పూర్వం గుణైస్సహ ॥ 63

(టీక) శూన్యపూర్ణ ములు ప్రవేశనిర్గమ ములకు అధికములు, దానికన్నా వుత్పాతములధికములు, పూర్వగుణములతో గూడి వుత్తరోత్తరముగా శ్రేష్ఠములు.





(శ్లో) పృధ్వీశాధిన సంఖ్యాచసలి లేఘటి కాభవేత్ ।
తేజేతుమాస సంఖ్యా స్యాత్ వాయో స్సంవశ్సరఫలం ॥ 64

(టీక) పృధ్వితత్వం దిన సంఖ్యా జలతత్వం ఘడియలు, తేజ తత్వం నెల సంఖ్యా, వాయుతత్వం, వర్షములు అనిపించుచున్నది.

(శ్లో) సంపూర్ణ ఘటికా సంఖ్యా పాద హీనదినంతధా ।
అర్ధేతుమాస సంఖ్యాతుపాద సంవత్సరం ఫలం ॥ 65

(టీక) తత్వం లెస్సగా తెలిస్తే ఫలం ఘడియల సంఖ్య వాయు తత్వము కాలువాశి నడిస్తే దినాల సంఖ్య అర్ధంనడిస్తే నెలల సంఖ్య కాలువాశి నడిస్తె సంవత్సరముల సంఖ్యన ఫలం యిచ్చునూ.

(శ్లో) యంతత్వం ప్రధమం స్పృష్ట్వా పశ్చా దాయంప్రజెత్కృ మాత్ ।
తేషాంశంకార కర్మాణిసువిచార్యేవ కారయేత్ ॥ 66

(టీక) ముందర తత్వాన్ని అంటి వెనక యేతత్వం కనుబడునో దానికి తగిన ఫలం పొందునూ. ఆ యాతత్వములందుచేయ దగ్గకర్మములు విచారించి శేయ తగినది అని తెలిసికోవలెను.

(శ్లో) పృధ్వీతత్వే సుఖాసీనం అప్పుతత్వం సమాగతః ।
అగ్నౌనిద్రాచన వాయౌ ఆకాశేధ్యాన సంస్థితిః ॥ 67

(టీక) పృధ్వీతత్వం కూర్చున్నాడు, అప్పు తత్వం యెదురుగా వచ్చును. తేజతత్వం నందు నిద్రా-వాయువు తిరుగాడుట అనుట ఆకాశతత్వమందు ధ్యానంచేయుట అని చెప్పేది.

(శ్లో) గచ్ఛదాపతత్వం స్యాత్క్షితి తత్వేవ సంస్థితిః ।
అన్యత్రాపిగ తోవాయుః రుజావక్కా మృతస్తు జే ॥ 68

(టీక) ఊరికి పోయిన వాని విషయమై ప్రశ్న చేసిన కాలం జలతత్వమైతే వచ్చును, పృధివితత్వం అయితె అక్కడనే వుండును, వాయువు అన్యత్రపోవును, తేజతత్వం రోగం పుట్టునూ ఆకాశతత్వం మృతి బొందును.

(శ్లో) లాభకార్యజతే చైవ భుక్తి ర్భోగేధరా (స్యదా) శుభా ।
తేజజయం భ సంగ్రామేమా రుతశ్చ ఫలాయనం ॥ 39

(టీక) అప్పుతత్వం లాభకాల్యం, పృధ్వితత్వం భోగానకులెస్స, తేజతత్వం యుద్ధమందు జయం, వాయు తత్వం ఫలాయన కార్యమునకు మంచిది అనితెలియ వలెను.

(శ్లో) పార్థివేచ భవేద్యుద్ధం సంధిర్భవతి వారుణి ।
విజాయోవహ్నౌ తత్వేనవాయౌ భంగామృతస్తుతే ॥ 70

(టీక) యుద్ధ ప్రశ్నయందు పృధివి యుద్ధం సిద్ధం, అప్పుతత్వం సమాధానం, తేజతత్వం భంగం, ఆకాశతత్వం మృతి కలుగునూ అని తెలిసికోవలెను.

(శ్లో) యాయినస్తు భయం భంగో పృధ్వీతత్వ వదాన్యవి ।
తన్మోత్సం గ్రామసమయే స్థాయీ జయతి నిశ్చయం ॥ 71

(టీక) పృధ్వీతత్వ మందలి వచ్చిన వానికి భంగం భయం వున్నవారికి యుద్ధ కాలమందు జయం కలుగునని ధైర్యముతో నుండవలయునని చెప్పవలెను.

(శ్లో) యధా సంగ్రామ కాలేతు ఆపతత్వం వహేద్యది ।
యయినస్తు జయం తత్వం స్థాయి భంగం మహా భయం ॥ 72

(టీక) యుద్ధకాలమందలి అప్పుతత్వం ఉన్నవానికి జయం, స్థలమందువున్నవానికి భయం మహాభయంకలుగును.

(శ్లో) వ్యోమతత్వం దేవజాతి అగ్నిస్తుక్ష త్రియోమతః ।
ఆపతత్వం వైశ్యజాతిక్షిత శూద్రయితిస్మృతః ॥ 73

(టీక) ఆకాశం దేవజాతి, అగ్నిక్షత్రియ జాతి, పృధ్వశూద్రజాతి యనబడునూ అనుట సహజము.

(శ్లో) తత్వానాంజాతి రేవస్యాత్సంక రస్తు ప్రభంజనః ।
యాతత్వం వర్త తేయస్య తస్య తజాతిరుచ్చతే ॥ 74

(టీక) తత్వముల జాతియే క్రమం, వాయు వుమిశ్రమం, ప్రవేశ కాలమందలియే తత్వం నడుచునో ఆజాతి అని విశదముగా చెప్పెది.

(శ్లో) ఏవం విలక్షయోద్యోగియేక చిత్త సమాహితః ।
జ్ఞానాగమ విచారేణధ్యానాహదేనవా పునః ॥ 75

(టీక) యోగి అయిన వాడు ధ్యానారూడుడై జ్ఞానాగమ శాస్త్రవిచారం వల్ల ఏకచిత్తస మాహితుడై లెస్సగా చూడబడినది. తత్వం లెస్సగా తెలిసిన వాడు అనబడును. ఈ తత్వవిచారమున సక్రమముగా ఎరిగి తత్వభేదములను వివరముగా తెలిసికొని ఫలనిరూపణగావించు కొనవలెను.

ఇత్యుమామహేశ్వర సంవాదే స్వరచింతామణౌ
తత్వజ్ఞాన నామనవమోధ్యాయః.
తొమ్మిదవ యధ్యాయము ముగిసెను.



# 10. దశమాధ్యాయం

## మూలస్వరం

(శ్లో) ద్వారేవైమూత్ర కృచ్ఛాభ్యా గదంహోగోళర క్రమాత్ ।
ప్రేక్షణీయ్యా స్వరత్తన్నేస్థానార్యే తేషు సప్తనూ ॥ 1

(టీక) మూల మూత్ర ద్వారములు గోళక దండములు ఇది మొదలైన ఆ స్థానమున్ను మూల స్వరస్థానములు.

(శ్లో) నాసికేనయ నేత్రోత్రో ముఖంమోద్ర గుదంతధా ।
గోళకాశ్చేతి విజ్ఞేయాస్తా నాన్యేతాని సప్తచ ॥ 2

(టీక) (ము)క్కు, కన్నులు, చెవులు, నోరు, లింగం, గుదం ఈ ఆరున్ను గోళకస్థాన మనబడును.

(శ్లో) మూలస్వరం విచారాజ్ఞా గోళకా చలిలాక్షయేత్ ।
పార్శ్వేచాస్తమితేనాడి లబనోద యమాదిశేత్ ॥ 3

(టీక) మూలస్వరం తెలిసిన జ్ఞాని, తనరెండు బీజములున్నుచారనిస్మక్క వుండే అస్తమానంచేయ తగినది.

(శ్లో) నమ్యకనాక్రమణంచైవ ఆకాశంచ యధోత్తరే ।
యధాప్రత్యూష కాలేచ చింతయేత్సత తంబుధః ॥ 4

(టీక) రెండు బీజములున్ను సమముగా యెప్పుడు వుండునో అప్పుడు క్రమమని పించుకొనును, యెప్పుడు వకటి తగ్గి, వకటి హెచ్చి వుండునో అది చూచెది, బుధులైన పెద్దలు ప్రత్యూషకాలమునందు తనకార్యం కొరకు సంకల్పం చేశిధ్యానం చేశి లెస్సగా చూశేది.

(శ్లో) రక్తేసూర్యాసితే చంద్రమూత్ర ద్వారే విలక్షయేత్ ।
రక్తెచ కార్యహానిస్యాస్సితె కార్యంచసిద్ధ్యతి ॥ 5

(టీక) మూత్ర ద్వారం చూచేటప్పుడు యెరుపుగా వుండె సూర్యుడు తెలుపైతే చంద్రుడు, సూర్యుడు కార్యహాని, చంద్రుడు కార్యసిద్ధియని తెలిసేది.

(శ్లో) ఏక ద్వారేభవేత్సిద్ధి బహుధారావిన స్యతి ।
నిశ్శబ్దే కార్యసిద్ధిస్యాచ్ఛబ్దే కార్యం వినస్యతి ॥ 6

(టీక) మూత్ర ద్వారం ఒకటికా వుంటే కార్యసిద్ధి, రెండు మూడుదారులైతే కార్యహాని, శబ్దంలేకున్న కార్యసిద్ధి, ధ్వని కలిగిన కార్యహాని అనివిశదముగా తెలిసికొవలెను.

(శ్లో) పూత్కారేకార్యసిద్ధి స్యాదుకారే కార్యనాశనం ।
శృంగనాదేభవెన్మృత్యుః కరనాదేచ రోగతః ॥ 7

(టీక) మలవి సర్జన కాలమందు పూత్కారధ్వని యైతే అర్థ అభిమాన లాభం - కార్యధ్వని కార్యనాశం, కొమ్ము బట్టినట్లు శబ్దం కలిగితే మృత్యువు వచ్చునను, కరనాదమైతే రోగం వచ్చునను.

(శ్లో) మూత్రం పురీషం వాయుశ్చ సముతో యాతిభూతలే ।
వీతదిన విషకృత్త స్యత్సప్త హంమ్రియతె ధ్రువం ॥ 8

(టీక) మూత్రం, మలం వాయువులున్నుయేకకాల మందు భూమిమీద జారితే ఆదినం విషానకు సమాన మనం బడునూ వారికి ఏడు దినములలో మృతివచ్చును.

(శ్లో) వామచారే శుభం విద్యాన దశుభం దక్షణావృతే ।
జయలా భోభవేద్వా మేమృత్యు హానిశ్చ దక్షిణే ॥ 9

(టీక) మూత్ర ద్వారం యెడమ పక్కగా పోతే శుభ జయం లాభం కలుగును. కుడిపక్కగా పోతే కుంభహాని, మృత్యు వచ్చును.

(శ్లో) నోష్ణనేతా ప్రసరతి సప్తశత్యదివాం దియేత్ ।
మూలస్వరకృతా భ్యాసఃయేక రోతి సుబుద్ధమాన్ ॥ 10

(టీక) ఆత్యుష్ణముగాక శైత్యముగా మూత్రం జారితే ముట్టి మడకనెవుదయ కాలమందు తెలియవలెను యీమూల స్వరం అభ్యాసం యెందరు చేస్తున్నారో వారు బుద్ధిమంతులనుట

(శ్లో) ఇనోదయేచ సంవీక్ష్య మూలస్వరం దినస్వరం ।
శుభంవాప్ర శంభం వాపి ఆరంత్యాం చపలంభవేత్ ॥ 11

(టీక) ఉదయకాలమందు మూలస్వరం వార స్వరములు చూడగా శుభమైనా అశుభమైనానాటి రాత్రి పర్యంతం వక దినం కలుగును.





(శ్లో) ఆదౌచకాలం విజ్ఞేయః పశ్చా బలాభవేత్ ।
అన్యత్రతత్సంపుటం వక్ష్యే దేహకాలస్య నిర్ణయః ॥ 12

(టీక) ఆదియందు కాలం తెలిశి ఆ తర్వాత దేహబలం విచారించవలెను, దేహకాల నిర్ణయములు మరొక ప్రక్క వ్యక్తముగా చెప్పుచున్నాను.

(శ్లో) పృధివ్యాప్తస్తధాతే జోయేతత్వం తిధధస్థితః ।
ఖండితోఖండితే లాభం సంపూర్ణే పూర్ణ లాభదః ॥ 13

(టీక) పృధివి అప్పుతేజములున్ను రూపముగా వుండును, తత్వం ఖండముగా వుంటే ఖండఫలం, పూర్ణముగా వుంటే పూర్ణ ఫలమనబడును.

(శ్లో) ఆకాచస్రవతే తోయంపశ్చా త్పృద్విపతేత్యధా ।
యాత్రా సిద్ధిమవాప్నోతి సంగ్రామ విజయం భవేత్ ॥ 14

(టీక) ముందర జలంజారి ఆవెనక పృధివి జారినట్లైతే యాత్ర సిద్ధియౌను. యుద్ధమందు విజయం కలుగును.

(శ్లో) అగ్రేచాపస్తతో వాయుః పృధ్వీ కాలానలాపినా ।
యాత్రాయాం మధ్యమోలాభః సంగ్రామేక్షతతా భవేత్ ॥ 15

(టీక) ముందర జలం తర్వాత వాయువు వెనుక వొడిగా మలంజారితేయాత్రయందు మధ్యమ లాభం. యుద్ధమందుగాయం తగులును.

(శ్లో) అగ్రాస్యాపఃస్తధోవాయుః పృధ్వీ త్వాపఃపతేద్యది ।
సప్తాంగహరతే యుద్ధే యాత్రాయాం లాభమప్నుయాత్ ॥ 16

(టీక) ముందర జలమున్ను వెనుక వాయువు తర్వాత పృధివి కడపట జలం యీరీతికనిపిస్తే శత్రువుల చేత యుద్ధమందు జయించి సప్తాంగమున్ను తీసుకొని వచ్చును. యాత్రయందు లాభం పొందును.

(శ్లో) తతోజలతతో భూమి ఫెనోవాపి ।
దితోపివా యాత్రా యాంస్వల్లాభ స్యాత్ ।
సంగ్రామె సక్షతో భవేత్ ॥ 17

(టీక) మొదట జలం వెనక మలం నురుగుగా జారితే తెలుపుంటే యాత్రయందు నిలిచి లాభం యుద్ధమందు గాయం తగులును.

(శ్లో) అగ్రేచాంబుస్తతో వాయుః పశ్చాత్ భూమిపతేద్యది ।
తద్దినే ప్రారంభేయాత్రే సంగ్రామేహయ లాభదః ॥ 18

(టీక) మొదట జలం వాయువు వెనక మలం జారితే ఆదినం యాత్రయందు లాభం కలుగును.

(శ్లో) అగ్రేపృధ్వీతోహ్యా పస్రవతేయేది వాపునః ।
యుద్దే భంగోగమేహానిస్త ధనేభయమా దిశేత్ ॥ 19

(టీక) ముందర మలం వెనుక జలం యిరుమారు ముమ్మారు పడితే యుద్ధమందు భంగం ప్రయాణమందుహాని ఆదిన మందు భయం కలుగును.

(శ్లో) అగ్రేపృధ్వీతతస్తాయం పృధ్వీభాపిపునః పునః ।
యుద్ధభ్రమతి భీతిస్యాత్ప్రి యాణేత భృమాధవేత్ ॥ 20

(టీక) మొదట మలం, వెనక జలం, వెనక మలం, వెనక జలం అడుగడుగుకున్ను జారితే యుద్ధమందు కళవళ బడును, ప్రయాణ మందు న్యాకులం పుట్టునూ కలుగుననుట.

(శ్లో) ఫెనోపమాతు పృధ్వీశధిలం పతేతు భువి ।
భంగా వ్యంభవతేత్తస్యా యస్యవారి పుజాయతే ॥ 21

(టీక) మలం నురుగుగా జారితే వెనక జలం జారితే వానియొక్క సేనకు భంగం, శతృవైనప్పటికిని భంగం పుట్టును.

(శ్లో) అగ్రేవాయుః తతఃపృధ్వీతోయం వాయుశ్చ దృశ్యతే ।
తద్దినేవర్జ యేద్యా త్రాంసంగ్రామంచన కారయెత్ ॥ 22

(టీక) మొదట వాయువు వెనక మలం తర్వాత జలం వాయువు కనిపిస్తే ఆదినం యాత్ర యుద్ధం చేయరాదనుట.

(శ్లో) అగ్రేవాయుః తతో తోయంస్రవతేయది వాపునః ।
భూమౌని పతితే పృధ్వి సంగ్రామా సమత్వావ్రజెత్ ॥ 23

(టీక) మొదట వాయువు వెనక జలం తిరిగి జలం బొట్ల బొట్లుగా పడితే ఆమీద మలం బడితే యాత్ర యద్ధం సమబలంగా వుండునూ సమఫలం కలుగును.

(శ్లో) అగ్రేవాయుఃస్త తోవాయః వాయుః వాయుఃపునఃపునః ।
తద్దినేవర్జ యేద్యాత్రా సంగ్రామంచన కారయేత్ ॥ 24

(టీక) మొదట వాయువు వెనక వాయువు తర్వాత అడుగడుగుకున్ను వాయువువసై, ఆదినం యాత్ర యుద్ధం చేయరాదు.





(శ్లో) అగ్రేతోయంతతస్తోయం తోయంపునః పునః ।
యాత్రాయాంలా భతేసిద్ధి సంగ్రామే విజయంభవేత్ ॥ 25

(టీక) మొదట జలం తర్వాత జలం వెనక అడుగడుగుకున్ను జలం బడుటయాత్ర సిద్ధి యుద్ధమందు జయమౌను సందియం లేదు.

(శ్లో) అగ్రేభూమిస్తతో భూమిఃభూమి భూమిః పునః పునః ।
నిష్ఫలాహిభవేద్యాత్రా సంగ్రామేభంగ మాదిశేత్ ॥ 26

(టీక) ముందర మలం వెనక మలం అడుగడుగుకు మలం యీ రీతిని బడితే యాత్రయందు ఫలంలేదు. యుద్ధమందు భంగంవచ్చును.

(శ్లో) పృధివ్యాప పశ్చివాయుశ్చలక్షత్రే ధరణీతలే ।
తద్దినేవర్జ యేద్యాత్రా సంగ్రామేమృత్యు మాదిశేత్ ॥ 27

(టీక) మలమూత్ర వాయువులు యేక కాలమందు భూమి మీద పడితే ఆదినం యాత్రకారాదు యుద్ధమందు మృత్యువు వచ్చును.

(శ్లో) పీతరక్తస్తదాశ్యామః వర్ణా శుభతరాయచ ।
యతికృష్ణం భవేత్పృధ్వీవర్జయే శుభకర్మసు ॥ 28

(టీక) మలం పచ్చన యెరుపు శ్యామవర్ణం యీ రీతిన వుంటే శుభ కర్మములు చేయుట మంచిది. అధిక నలుపుగా వంటే శుభకర్మలు చేయరాదు.

(శ్లో) ఆపంశ్చంద్రారవిః పృధ్వీద్వయో రేకత్ర సంభవః ।
ప్రత్యేకత్వేజయః పృధ్వీయేకత్ర మరణం భవేత్ ॥ 29

(టీక) అప్పు చంద్రుడు, పృధ్వీ సూర్యుడు, యీ రెండున్ను తత్వములు, యీ తత్వములు ప్రత్యేకముగా పడితే శుభం రెండున్ను యేక కాలమందు పడితే మరణం కలుగునని విజ్ఞుల వాక్కు.

(శ్లో) విషూచాప్య మృతంచైవ అమృతంచ విషాయతే ।
ప్రత్యక్షయోగ సౌమ్యాచ మధ్యంచ సమతాంవ్రజేత్ ॥ 30

(టీక) తత్వయోగం వల్లను అశుభం, శుభ తత్వంతో కూడితె విషం. అమృతమౌను, శుభతత్వంతో కూడితె అమృతం విషమౌను ప్రత్యక్షంగా కూడుటవల్లను తెలియవలెను. తత్వం సమముగా వుంటె ఫలం సమమౌను.

(శ్లో) ఆదౌ ఆపస్తతోవాయుః బావిశ్చైవస్య భావతః ।
కమాత్యత విజాయాతెయోధితోయ తిజాగ్రతః ॥ 31

(టీక) మొదట జలం, తర్వాత వాయువు, ఆమీద మలం యీ రీతిన క్రమముగా బడితే యెవరు జాగ్రత్తగా చూస్తున్నారో వారికి జయం సిద్ధముగా కలుగును.

(శ్లో) ఆదౌ పృధ్వీతతః పృధ్వీ అగ్నెవృష్ట ప్రజాయతే ।
తక్షణేన జయద్రాజా యుద్దేశతృర్గ జాధిపః ॥ 32

(టీక) మొదట మలం ఆ తర్వాత అత్యుష్ణముగా మలం జారితే యుద్ధమందు గజపతినైనా ఆక్షణమందె జయం కలుగునని తెలియవలెను.

(శ్లో) వృష్ఠం శుభ్రం సవేదాపః జయం లాభంచ దృశ్యతే ।
జలం జలద్భవే ద్భూతం మృత్యుస్తేషాం విదీయ్యతే ॥ 33

(టీక) జలం పుష్కలంగా తెల్లవర్ణ ముగా జారితే జయం కలుగును. ఆజలమందు చున్ను బడితే యుద్ధమందు గాయంతాకి మృతి పొందును.

(శ్లో) అగ్రేచ శీతళం తోయంస్థిరం సంపూర్ణ రూపిణి ।
ఉధితత్తద్భవేన్మృత్యుః ర్యధిదేవో ర్మహక్షయత్ ॥ 34

(టీక) ముందర జలం చల్లగా తడవుగా నిండారుగా యేక రీతిని యడతెగక వస్తే దెవుని చేత రక్షింపబడినప్పటికిన్ని మృత్యువు వచ్చును. కలుగునమట.

(శ్లో) ధారాచస్రవతో తోయంజయ లాభశ్చదృశ్యతే ।
స్సుద్దినే భంగమాయాంతియో విశ్వేవజ్రపంజరః ॥ 35

(టీక) మూత్రం ధారగా యేకముగా యెడతెగక వస్తే జయం లాభం కనిపించును, ధారబొట్టుగా పడితే *వజ్రపంజరమందు వున్నవానికైనప్పటికిన్ని భంగంవచ్చును.

(శ్లో) జయంచ దక్షణావర్త్ వామా వతనం భయంభవెత్ ।
వూర్ధగం చలితో యంచజయః లాభశ్చదృశ్యతే ॥ 36

(టీక) మూత్రధార ప్రదక్షణమైతే జయం అప్రదక్షణమైతే భయం ధారవూర్ధ్వ ముఖముగా పొతే జయలాభం కలుగును.

* వజ్ర పంజరం - కాపాడబడినవాడు





(శ్లో) శోణితం శుక్ల సంయుక్తం అగ్రేచ స్రవతోయది ।
శుబంవాప్య శుభం వాపివ్యాధి రూపేణ దృశ్యతే ॥ 37

(టీక) ముందర మూత్రధారకు శుక్లంతో కూడబడితే శుభా శుభములు, వ్యాధిరూపముగా కనిపించునూ.

(శ్లో) ఉద్ధాపనం భవేల్లింగం గోళ కోలం బతేయది ।
అగ్రేభవతి చోష్ణంచ సంగ్రామే విజయం భవేత్ ॥ 38

(టీక) దండవుద్ధాపనమై బీజములు సమముగా వేలి ముందర వెచ్చగా మూత్రధార పడితే యుద్ధమందు జయమౌను.

(శ్లో) అదౌచపతతే విష్ఠావూర్ధ్వం గచ్ఛతి గోళకా ।
తద్దినే వర్జయేద్యాత్రాం సంగ్రామే భంగమేతిచ ॥ 39

(టీక) ముందర మలం బడి బీజములు రెండును బోడుగా యెక్కివుంటే ఆదినం యాత్రచేయరాదు. యుద్ధమందు భంగం వచ్చును కనుక పోరాదు.

(శ్లో) అర్ధలాభద్విదాకారి చరితాంచ ప్రసిద్ధిదాం ।
మధ్యేచ సమతా యుద్ధే మృత్యుర్భంగం చతస్యతే ॥ 40

(టీక) మూత్రధార రెండై ఆకృతిగా కనిపిస్తే అర్ధ లాభం; నడమ వొక్కటైతె వానికి యుద్ధమందు భంగం వానికి మృత్యువు కలుగును.

(శ్లో) వృష్ఠం చకం ద్వితం యశ్చవితం బీజశ్చ కోశియః ।
ప్రబలం విజయం వృద్ధి తస్మాద్దేవం చకంపనం ॥ 41

(టీక) బీజకోశములు దండము వుద్ధాపించి కదిలితే అది పృధ్వి గుణం ప్రబలముగా విజయం కలుగునూ, లెస్స బలిశివుంటె కారాదు ఒకటి బలశీ వుంటే లెస్స.

(శ్లో) యరాచ లింగ సంగచప్రకంప ద్వరమోషితః ।
దర్శ నాదేవయజ్ఞేవా యుద్ధం జయతి నిశ్చయం ॥ 42

(టీక) యెవరికైనా స్త్రీని కానక ఆక్షణమే సంగము కాలం మాదిరి వుద్ఘాటించి లింగం యే రీతిని కదలునో ఆరీతిని వుంటే వానికి యుద్ధమందు జయం సిద్ధము.

(శ్లో) జలే విష్ణుస్థలే బ్రహ్మా తేజే రుద్ర ఉదా హృతః ।
సంయోగశ్చవియోగశ్చ తక్షణం లభతేనరః ॥ 43

(టీక) జలం విష్ణుపృధివి బ్రహ్మా, తేజస్సు కురుద్రుడు యీ విదముగా ఆది దేవతులు ఆరుగురు వీరియొక్క సంయోగ వియోగం వల్ల ఆక్షణమే నరుడు సుఖాసుఖములు ఫలం బొందును.

(శ్లో) లంబస్యాదాప తత్వేన సమతే నైవమేదిని ।
విషమం వాయుతత్వే నవనౌహాసం కోచ నేత్రయం ॥ 44

(టీక) అడ్డములో వేలియుంటే జలతత్వం సమముగాగ వుంటే పృధ్వీతత్వం యెచ్చు తక్కువగాగ వుంటే వాయు తత్వం మూడున్ను సమముగా వుంటే తెజతత్వం ముణుచుకొని వుంటే ఆకాశ తత్వం అనతగినది.

ఇత్యుమామహేశ్వర సంవాదేస్వర చింతామణౌ
మూలస్వరం నామదశమోధ్యాయః

మూలస్వర విషయం పూర్తి.



# 11. ఏకాదశోధ్యాయం

## ధాతుమూల జీవ చింతా

(శ్లో) ధాతుర్మూలశ్చ జీవశ్చత్రైలోక్యం చింతితంయది ।
కల్ప్యతే తత్వమార్గేణజ్ఞాతవ్యంచ మమప్రభో ॥ 1

(టీక) ఓ పార్వతీ ధాతుమూల జీవచింతా తత్వమూలంచే తతెల్పుతున్నాను విశదముగా తెలిసికునెది.

(శ్లో) జ్వలనాకాశయోద్ధాతుః మూలంచే తిక్షితౌస్మృతం ।
ఆ పమారుతయోర్జీ వంజ్ఞాత వ్యంచ ప్రయత్నతః ॥ 2

(టీక) జోతే కాశములు రెండున్ను ధాతు చింతా పృధ్వీతత్వం మూలచింత జలం, వాయువు, యీ రెండున్ను జీవం యీ క్రమం ప్రయత్నముగా తెలుసుకునేది.

(శ్లో) భానునాడ్యాం స్థితజ్యోతిః శ్రీతనంధాతు రేవచ ।
సోమవావ్యధవా భానౌధ రస్యమూల చింతనం ॥ 3

(టీక) సూర్యనాడి తేజతత్వం ధాతు చింత, చంద్ర నాడి సూర్య నాడి పృధివితత్వం మూల చింతా.

(శ్లో) సొమవాప్యధి వాభానుర్నిశ్చయంచవ సుంధర ।
తేన మూలంచవిజ్ఞేయం సత్యా సత్యం వరావనే ॥ 4

(టీక) చంధ్ర సూర్య తత్వములు పృధివి అయితేమూల చింతా అని నిశ్చయం, ఓ పార్వతీ యీ వాక్యం సిద్దం. తెలిసికొనుము.

(శ్లో) ధాంమ్య మష్టమిదం ధాతు సిద్ధామ్యాని అనేనధా ।
వుత్తమం మధ్యమం నీచాతతోజా నాతిశంకర ॥ 5

(టీక) ధామ్య 8 విధములైన ధాతువులు, సిద్ధామ్యమనేది అనేక విధములు, అది వుత్తమం, మధ్యమం, న్నీచం, అనియే రీతి తిలెయవలెనో తెలుపుము.

(శ్లో) కాంచనం పూర్ణతేజశ్చ వ్రజతం పాపహీనతః ।
అర్ధకార్యార్ధ రంచైవ హీనం శేషాయకథ్యతే ॥ 6

(టీక) తేజతత్వం పూర్ణంగా వుంటే బంగారు ముప్పాతిక వుంటే వెండి, అరవాశి అయితే రాగి - కంచు, కాలువాశితత్వం అయితే యినుము మొదలైన లోహములు అని తెలిసికొనేది.

(శ్లో) పృధివ్యాం మృత్తికా భూమిపా షాణం జల సంయుతః ।
తేజస్థాన స్పృశద్రత్న ఇత్యేవంధాతు లక్షణం ॥ 7

(టీక) పృధివీతత్వం అయితే ఉత్తమమును - జలతత్వం రాళ్లు కలిశిన మృత్తికా, తేజతత్వం రత్నములతోకూడినది. ఇది ధాతు లక్షణం అని తెలిసికొనేది.

(శ్లో) తేజతత్వం వహేద్యత్ర సువర్ణంతత్ర సంస్థితిః ।
ఆపతత్వం వహేద్యత్ర తత్రస్యజల సంభవః ॥ 8

(టీక) తేజతత్వం వున్నట్లైతే సువర్ణ మనబడునూ, జలతత్వ మైనప్పుడు జలమందు బుట్టినది.

(శ్లో) వృక్షశ్చైవలతాశ్చైవధాన్యా నిత్రుణమేవచ ।
మూలం చతుర్విధ ప్రోక్తం కధం జానాతి శంకరా ॥ 9

(టీక) వృక్షములు, తీగెలు ధాన్యములు, తృణములు యివి 4 విధములు. యేరీతుల తెలియవలెనో శంకరా, తెలుపుము.

(శ్లో) భూమ్యాంచైవలతా ఖ్యాతః వృక్ష స్త్యాకాశమిశ్రితః ।
తృణధాన్యజలే మిశ్రం పుష్పస్యాద్వాయు మిశ్రితః ॥ 10

(టీక) భూతత్వం తీగలు, ఆకాశం వృక్షములు, జలతత్వం కూడితె తృణం, ధాన్యములు వాయు తత్వం కూడి పుష్పములు అని తెలిసికొనుము.

(శ్లో) కృష్ణస్యాంసామ గౌరస్యనరాశ్చ పురుష స్త్రియః ।
అబ్యాతత్వ విచారేణ కధంజానాతి శంకరః ॥ 11

(టీక) జలతత్వం యెర్రని పురుషుడు, పృధ్వి తేజములు కూడితె శ్యామవర్ణం, వాయుతత్వం నల్లని పురుషుడు.

(శ్లో) పృదివ్యాంవనితా గౌరాశ్యా మాంగితేజ మిశ్రితః ।
కృష్ణస్యదధరా సంధ్యోనభ సాతేజ మిశ్రితః ॥ 11(a)

(టీక) పృధ్వీతత్వం యెర్రని స్త్రీ - పృధ్వీతేజం శ్యామవర్ణం గల స్త్రీ వాయు మిశ్రితం నలుపు, ఆకాశ తేజములు కూడితే నలుపు చామని చాయ యెరుపు అని తెలిశే విధం యేరీతిదీ స్వామి.





(శ్లో) జలేన పురుషో గౌరోకృష్ణవర్ణ ప్రభం జనః ।
శితేశ్యామవర్ణశ్చ జ్ఞాతవ్యం వరవర్ణనీ ॥ 12

(టీక) జలతత్వం యెర్రని పురుషుడు -పృధ్వీ తేజములు కూడితే శ్యామవర్ణం, వాయుతత్వం నల్లని పురుషుడు.

(శ్లో) పృధివ్యాంవనితా గౌరాశ్యా మాంగితెజ మిశ్రితః ॥ 13

(టీక) పృధ్వీతత్వం యెర్రని శ్రీపృధ్వీతేజం శ్యాంవర్ణం వాయుమిశ్రితం నలుపు ఆకాశతేజములు కూడితే నలుపు కూడిన శ్రీ అప్పున పుంసకడౌను.

(శ్లో) శృంగఖురీన ఖదంతీ బహుపాదావహ నగః ।
విహంగమానవశ్చేతి కధం జనాతి శంకరః ॥ 14

(టీక) కొమ్ములు కలిగినది గోళ్లు గలిగినది గొరిశెలు గలిగినది పండ్లు గలిగినది బహుకాళ్లు కలది, కాళ్లలేనిది - పక్షులు, మనుష్యులు యీ రీతి తెలిశేది ఎట్లు స్వామి.

(శ్లో) అర్ధంజలనరాదేవి సంపూర్ణం మీనాపన్నగం ।
అర్ధ భూమిఖురం జీవం సంపూర్ణం దంతినం విదుః ॥ 15

(టీక) అర్ధజలతత్వం మనుష్యులు, పూర్ణజలతత్వంమ త్స్యములు పాములు అర్ధ భూమితత్వం గొరిశెలుగల జీవం, భూమితత్వం యేనుగులు అనుట.

(శ్లో) ఆకాశం బహుపాదం చవిహంగంచ ప్రభంజనః ।
నఖశృంగచతే జ్ఞేయం జీవభేదంవరా ననే ॥ 16

(టీక) ఆకాశతత్వం బహుపాదములుగల జీవం, వాయుతత్వం పక్షులు, తేజతత్వ గోళ్లు కొమ్ములు గల జీవమని తెలిశేది.

(శ్లో) ఆపశ్యాల్లోక పాతాళం మర్త్య లోకోభూవిస్మృతః ।
స్వర్లోకస్తేజ ఆకాశోవాయు శూన్యనసం శయః ॥ 17

(టీక) జలతత్వం పాతళ లోకం, భూతత్వం మర్త్య లోకం, స్వర్గ లోకం అగ్నితత్వం, అగ్నితత్వం ఆకాశం, వాయుతత్వం శూన్యం అనుట మహేవ్యాకులం ఇది సందెహం లేదు.

ఇత్యుమామహేశ్వర సంవాదేశ్వర చింతామణౌ
ధాతుమూల జీవ చింతానామయేకాదశోధ్యాయః
పదకొండవ యధ్యాయము ముగిసెను.

# 12. ద్వాదశోధ్యాయం

## వసంతకాల గ్రీష్మ జలక్రీడా

(శ్లో) వసంతే గ్రీష్మకాలంచ మధ్యాహ్నే జలకేళికం ।
చంద్ర సూర్య విచారేణ జలక్రీడాతు కారయేత్ ॥ 1

(టీక) వసంత గ్రీష్మ ఋతువులలో మధ్యాహ్న కాలమందు సూర్యచంద్ర స్వరములు చూచి జలకేళి చేయవలెను.

(శ్లో) భానునాడి ప్రవాహేన ప్రవిష్టో జలమధ్యకం ।
నాశయేత్పత్తీ దోషంచ మహాదాహ వినాశనః ॥ 2

(టీక) సూర్య స్వరమందు నీళ్లలోప్రవేశించితే పిత్తదోష నివారణమున్న మహాదాహం పోవును.

(శ్లో) యావద్భానౌస్థితా నాడి తిష్ఠేతు జలమధ్యకే ।
యధాచంద్రస్తు సంభూతనిర్గమే తక్షణేజలాత్ ॥ 3

(టీక) సూర్య స్వరం యెంతశేపు వుండునో ఆ వరకు జలక్రీడాజేశి చంద్ర స్వరం వచ్చినతోడుతో గట్టుకు యెక్కవలెనూ. ఇది జలక్రీడా సమయం.

(శ్లో) చంద్రోదయే ప్రవర్తం తేజలక్రీడాను కారయేత్ ।
క్రియతేయదివాతస్యా వాతశ్లేష్మ ప్రకోపయేత్ ॥ 4

(టీక) చంద్ర స్వరమందు జలక్రీడా చేయరాదు. అధవా చేస్తే వాతశ్లేష్మములు అధికరించును. అని తెలిసేది.

(శ్లో) తైలాభ్యంగం వామనాడ్యా స్నానం కుర్యాంచ భాస్కరే ।
యేకృతె సుఖదం వింద్యాత్ విపరీతే కపోద్భవం ॥ 5

(టీక) చంద్రనాడియందు అభ్యంగనంచెశి సూర్యనాడియందు స్నానంశేయ సుఖం పొందునూ, విపరీతమైతే ప్రకోపమౌను.





(శ్లో) నాత్యుష్ణం నాతివాశీతం మధ్యోష్ణం వారిశస్యతే ।
అత్యుష్ణం నాతిశీతేన పిత్తవాతం ప్రకోప్యతే ॥ 6

(టీక) అధిక వుష్ణం అధికశైత్యం జలకం కారాదు, సుఖోష్ణం శ్రేష్ఠం, అత్యుష్ణం అతిశైత్యం, యీ 2న్ను వాతపిత్తములు ప్రకోపించును.

(శ్లో) అభిషేకాధికం కార్యం నృపాణాంపట్ట బంధనం ।
చంద్రాదిత్య విచారేణ సుఖం స్యాద్యో గవర్ధనం ॥ 7

(టీక) రాజులయొక్క పట్టాభిషేకం స్వరములు విచారించి చేయ సుఖయోగమున్ను, పరిపాలనా గౌరవమున్ను, వుద్యోగమున్ను వర్ధిల్లుచుండును.

(శ్లో) వామవాడి ప్రవాహేన వారుణో పివసుంధరా ।
తత్కాలేక్రియతే కర్మ తస్యశ్రీ సర్వతో ముఖం ॥ 8

(టీక) చంద్రనాడి యందు ప్రధివి అప్పుతత్వముల పట్టాభిషేకం చేయ ఆరాజుకు అష్టదిక్కులయందున్ను లక్ష్మిపొందునూ. అనుట నిశ్చయం.

(శ్లో) భానునాడి ప్రవాహేన పావకోపి సమీరణః ।
తత్కాలేక్రియతే కర్మహాని మృత్యుర్భవే ధృవం ॥ 9

(టీక) సూర్యస్వరమందు తేజవాయువులు నడిస్తె ఆవేళ పట్టాభిషేకం చేయహాని మృత్యువు కలుగును. అని అనుభవజ్ఞులు స్థిరముగా పల్కుదురు.

(శ్లో) విషువస్యోదయే కర్మకాల కర్తరిసం జ్ఞితః ।
తత్కాలే క్రియతే కర్మమృత్యుర్భవతి నాన్యధా ॥ 10

(టీక) సుషుమ్న నాడికాలము కర్తయోగం, ఆకాలమందు చేశిన శుభ కర్మములకు హాని మృత్యువు కలుగునూ. అట్టి కాలములను వదలి పైచెప్పిన శుభకాలములందు శుభకర్మములు చేసిన వారికి సుఖభోగములధికరించును.

ఇత్యుమామహేశ్వర సంవాదేస్వర చింతామణౌ
జలక్రీడాభిషేకో నామద్వాదశోధ్యాయః
పన్నెండవ యధ్యాయము ముగిసెను.

# 13. త్రయోదశోధ్యాయం

## భోజనాధ్యాయం

(శ్లో) అదాతస్సంప్రవక్ష్యామి భోజనోధ్యాయ ముత్తమం ।
చంద్ర సూర్య విచారేణ తత్వజ్ఞాన విశేషతః ॥ 1

(టీక) అనంతరమందు వుత్తమమైన భోజనాధ్యాయం చెప్పుచున్నాను. చంద్రసూర్య స్వరతత్వం జ్ఞానముల వల్ల చెప్పుతున్నాను అవి పరమేశ్వరుడు పార్వతికి చెప్పెను.

(శ్లో) చంద్రేసు భోజనం వింద్యాత్సూర్య సామాన్య భోజనం ।
సుషుమ్నాయ కధాన్యంచ ప్రశ్నకాలెచ లక్షయేత్ ॥ 2

(టీక) ప్రశ్నకాలమందు చంద్ర స్వరం అయితె మృష్టాన్న భోజనం, సూర్య స్వరం అయిన సామాన్య బోజనం, సుషుమ్న నాడియైన కష్ట భోజనం అని చెప్పవలెనూ. తెలియుము.

(శ్లో) పూర్ణాంగం భోజనం వింద్యాత్ శూన్యాంగే చోపవాసకః ।
తృప్తిస్యాత్పూరకే చైవరేచకే చర్ధిరుచ్యతే ॥ 3

(టీక) పూర్ణనాడియందు ప్రశ్నచేయ శీఘ్రంగా మంచి భోజనం కలుగునూ, శూన్యమందు అడిగితే వుపవాసం, స్వర పూరకమైతే తృప్తి భోజనం చెస్తే వాంతి అవును సందేహంలేదు, రేచకమైతే వ్యాధి కలుగును.

(శ్లో) పృధివ్యాంమోద కంభోజ్యం అప్పు సుపా పతేనవే ।
శాకం భవేద్వనం వాయు ఆకాశేలవణం భవేత్ ॥ 4

(టీక) ప్రశ్నకాలం పృధివీతత్వమైతే మోదకములు భుజించునూ అప్పుతత్వమైతే జలాన్నం, తేజతత్వమైతే సూపాన్నం, వాయుతత్వమైతే వనశాఖ భోజనం, ఆకాశతత్వమైతే లవణ భోజనం అనిచెప్పవలెను.





(శ్లో) చంద్రేపృధివ్యాంశాల్యాన్నం సూర్యేస్యానార నాళికః ।
ద్వయోర్జ లంఘృతంతైలం అగ్నౌకనం చపిష్టకం ॥ 5

(టీక) చంద్రస్వరమందు పృధివితత్వం సన్న బియ్యమన్నం సూర్యనియందు పృధివితత్వం గంజి అన్నం, రెండు స్వరములు జలతత్వం నెయ్యి నూనె అన్నం, తెజతత్వం గోధుమపిండి అన్నం అని ఎఱుగవలెను.

(శ్లో) చంద్రేజలాగ్నౌప్యాజ్యంచ సూర్యేస్యా తైలపాచితం ।
పాయసం భూజలం చంద్రే సూర్యేత క్రోధక స్మృతం ॥ 6

(టీక) చంద్రస్వరం జలాగ్నితత్వం నేతితో వండిన పదార్ధ భోజనం. సూర్యస్వరం జలాగ్నితత్వం నూనె వంటకం భోజనం చంద్ర స్వరం పృధివి జల తత్వములు పాయసాన్న భోజనం - సూర్య స్వరం పృధివి జలతత్వములు మజ్జిగాన్న భోజనం అని చెప్పవలెను. అని పార్వతికి శివుడు చెప్పెను.

(శ్లో) చంద్రేకదశ్య మూలంచ భూమిరా పస్తుసూచకం ।
పత్రమగ్గా పత్రపుష్పం శాకస్యా ద్వాయురంబరే ॥ 7

(టీక) చంద్రనాడి పృధివి అప్పుతత్వములు అయితే అరిటి బొందె, కంద, గనుసు మొదలైన కూరలు - అగ్ని తత్వం పండ్ల వగలతో గూడిన కూరలు వాయురా కాశతత్వములైతే ఆకు కూర పూలకూరలుగా వుండునూ అని చెప్పబడెను.

(శ్లో) అధా తస్సంప్రవక్ష్యామి భోజన క్రమముత్తమం ।
చంద్రాదిత్య విచారేణ ఆయుఃసౌఖ్యశ్చ నిశ్చయం ॥ 8

(టీక) ఆతర్వాత వుత్తమైన భోజన క్రమం చెప్పుతున్నాను - చంద్రసూర్యులు క్రమముగాను ఆయు సౌఖ్యం నిశ్చయించెది.

(శ్లో) భానునాడి ప్రవాహేన భోజనం కారయెద్బుధః ।
నచోష్ణ నచవాసీతః సర్వరోగ వివర్జితః ॥ 9

(టీక) బుద్ధిమంతుడైన వాడు సూర్యస్వరమందు అత్యుష్ణం, అతిశైత్యం కాని వస్తువులు భుజించిన సకల రోగములు అంటనే అంటదూ.

(శ్లో) గుడాన్నం క్షీరకాన్నం చఘృతాన్నం శర్కరాన్వితం ।
అత్యామ్లవర్జ యిత్యాచ సమ్యక్ జీర్ణరసాయనం ॥ 10

(టీక) బెల్ల మన్నం పాలున్న నెయి చక్కెర పరమాన్నం అధికపులుసు అన్నం విడిటి తక్కిన పదార్థాలుతో అన్నం భుజించితే శీఘ్రంగా జీర్ణానికి వచ్చును. దేహారోగ్యం.

(శ్లో) ఆదౌవ్యంజినం మధురం మధ్యేచ మధురామ్లకం ।
అంత్యేతిక్తకషా యంచభుక్తోయం దేహసాత్వికం ॥ 11

(టీక) మొదట మధురమైన వస్తువులు, మధ్యమందు తీపుపుల్సు వస్తువులు, కడపట చేదు వెగరు పదార్ధములు భుజిస్తే దేహానకు సౌఖ్యం సాత్వికముగానుండును.

(శ్లో) భానునాడి ప్రవాహేన అత్యుష్ణం భుంజయం యది ।
క్షీరాన్నం చైవసంయుక్తం పిత్తదోషా ప్రకోప్యతే ॥ 12

(టీక) సూర్య స్వరమందు అతి ఉష్ణమైన పదార్ధం భుజించేవెళ పాలు పులుసు కూడితె పిత్తం అధికమగును.

(శ్లో) సోమనాడీ ప్రవాహేన విళంబం భుంజ్యతేయది ।
అత్యుష్ణానిచ వస్తూనిసమ్యక్ జీర్ణ రసాయనం ॥ 13

(టీక) చంద్రస్వరమందు చాలాశేపు అత్యుష్ణ వస్తువులు భుజిస్తే జీర్ణానకు వచ్చి దేహారోగ్యం కలుగును.

(శ్లో) క్షౌద్రామ్ల లవణాక్షార వ్యంజనా శ్చ్యేవధాతవః ।
శైత్యానివర్జ యిత్వాచ భోజనం కారయేద్బుధః ॥ 14

(టీక) తేనె పుల్సు వగరు గల కూరలున్ను అతిశైత్యములైన వస్తువులు వర్జించి బుద్ధి మందులు భోజనం చేయవలెను.

(శ్లో) సోమనాడి ప్రవాహేన నీరాన్నం భుజతేయది ।
వాతరోగం భవిష్యంతిశ్లేష్మ రోగం ప్రకోపయేత్ ॥ 15

(టీక) చంద్ర స్వరమందు సద్దినీళ్లతో కూడిన భోజనం చేస్తే వాతపైత్యశ్లెష్మ రోగములు ప్రకోపించును.

(శ్లో) విషప్రవాహకరణ స్థావరంజంగ మాత్మకం ।
నిర్ధిష్టంకర్మమాఖ్యాతం స్వయం శంభు ప్రయోజితం ॥ 16

(టీక) స్థావరజంగ మాత్మకమైన రెండు వగలకున్ను విషంచెడే క్రమం చెప్పెదను. అది యెట్లంటె పూర్వం పరమేశ్వరుడు కాలకూట విషప్రయోగం వంటిది అని పరమేశ్వరుడు చెప్పెను.





(శ్లో) బద్ధసూర్య ప్రయత్నేన వాహయే శ్చంద్రమండలం ।
విషాధన్య ప్రయోగేనని ర్విషేకరణం భవేత్ ॥ 16

(టీక) సూర్యనాడి యందు త్రిప్పిచ్చంద్రనాడి వచ్చెటట్లు చేస్తే విషమెక్కిన వానికి విషందిగి స్వస్తమౌను.

(శ్లో) శ్వేతవర్ణం విషా హంతి స్వల్పధ్యాన సమాశ్రితః ।
స్తంభనం పీతవర్ణశ్చే మారణక్యాతికర్షతః ॥ 17

(టీక) కొంచముగా ధ్యానంశే యశ్వేత వనర్ణం కనిపిస్తే విషం దిగును. పచ్చవర్ణమైతే ప్రయాసం కలుగును కృశముగా కనిపిస్తే మరణం అగునని అర్థం.

ఇత్యుమా మహేశ్వర సంవాదే స్వర చింతామణౌ
భోజన ప్రకరణం నామత్రయోధశోధ్యాయః

పదమూడవ యధ్యాయము ముగిసెను.

# 14. చతుర్ధశోధ్యాయం

## తాంబూల ప్రకరణము

(శ్లో) అధా తత్సం ప్రవక్ష్యామితాంబూలాధ్యాయ ముత్తమం ।
చంద్రానిత్వనిచారేణ తాంబూలంకారయెద్భుధః ॥ 1

(టీక) వుత్తమమైన తాంబూలం అధ్యాయం చెప్పెదను, సూర్య చంద్ర కాలం తెలిశి తాంబూలంశే యుటమేలు.

(శ్లో) సోమనాడి ప్రవాహేన తాంబూలంకాయెద్భుదః ।
నశ్యంతి సర్వరోగాశ్చకస్తూరీ బదిరాన్వితం ॥ 2

(టీక) చంద్ర స్వరమందు కస్తూరి కాచుతో కూడిన తాంబూలము చేయ సకల రోగములున్ను మానును.

(శ్లో) నిర్మలం నేత్రరోగఘ్నం కామాంగిదివసం భవేత్ ।
ముఖరోగ వినశ్యంతి సకల క్రిమినాశనం ॥ 3

(టీక) మలశుద్ధియగును. నేత్రరోగములు మానును. కామాగ్ని అధికరించును. ముఖరోగములు నివారణ అగును. సకల క్రిములు నశించును.

(శ్లో) భానునాడి ప్రవాహేన తాంబూలం బహుచర్వితే ।
రక్తపిత్త ప్రకుర్వంతి మూత్రరోగం భవే ధృవం ॥ 4

(టీక) సూర్య స్వరమందు బహుశా తాంబూలం చేస్తే రక్తపిత్తములు పుట్టునూ. మూత్ర రోగం కలుగును.

(శ్లో) భానునాడి ప్రవాహేన కర్పూరం బహు సంయుతం ।
కర్తవ్యం స్వల్ప తాంబూలం దేహస్యా రోగ్య కారణం ॥ 5

(టీక) సూర్య స్వరమందు నిండా కర్పూరంతో కొంచముగా విడెముశే యదేహా రోగ్యమౌను.

ఇత్యుమా మహేశ్వర సంవాదేస్వర చింతామణౌ
తాంబూల విధినామ చతుర్ధశోధ్యాయః
పదినాల్గవ యధ్యాయము ముగిసెను.



# 15. పంచదశోధ్యాయం

## సంబోగాధ్యాయం

(శ్లో) అధాతత్సం ప్రవక్ష్యామి సంభోగాధ్యాయముత్తమం ।
చంద్రాదిత్య విచారేణతత్వ జ్ఞాన విశేషతః ॥ 1

(టీక) ఓ పార్వతీ అనంతరము సంభోగాధ్యాయము చెప్పుతున్నాము - సూర్య చంద్ర స్వరతత్వజ్ఞానము వల్లను నిశ్చయించ తగినది.

(శ్లో) చంద్రేపతివ్రతాంచేయః భాస్కరే వ్యభిచారిణీ ।
చంద్రే పృధ్వీజలేసాధ్వీ మహాభాగ్య పతివ్రతా ॥ 2

(టీక) స్త్రీని చూచేవేళ చంద్ర స్వరంగా వుంటే పతివ్రతియన బడునూ. సూర్యస్వరమైతే వ్యభిచారిణి. చంద్ర స్వరమందు పృధివి అప్పుతత్వమైతే మహాభాగ్యం కలిగిన పతివ్రతగా వుండునూ.

(శ్లో) సూతా సూర్యేవహ్నివాత ఆవిరావ్యభిచారిణీ।
చంద్రస్య భాస్కరే వాపివ్యోమ్ని చాల్పాయురుచ్యతే ॥ 3

(టీక) సూర్యనాడియందు తేజవాయువు లైనవిధవ అగునూ, లేదా వ్యభిచారిణి అవును. సూర్యచంద్ర స్వరములు ఆకాశతత్వమైతే అల్పాయుస్సు కలదౌను.

(శ్లో) నాయేతి పార్ధివేతత్వే స్యాయాతీవారుస్తధా ।
తేజోరజ్వ స్వాలాచత్ వాయోరన్యత్రినిర్గతా ॥ 4

(టీక) పృధివి తత్వమైన యడల స్త్రీరాదు. జల తత్వమైతె తప్పక వచ్చును. అగ్ని తత్వం అయితె రజస్వల అయనదగును. వాయుతత్వం అయిన యెడల అన్యత్ర బోవును. అని తత్వవిచారణ చేతెలిసికొని తగినట్లు నటించవలెను.

(శ్లో) దృశ్యతేవ్యోమ తత్వేనస్యాతైజ వ్యోమయోరజః ।
పృధివ్యాశ్చేదన్య తత్వశ్చాత్స్యాయోగే నాన్య సంగమః ॥ 5

(టీక) పృధివియందు అన్యతత్వం కూడితే పురుష సంగతి కలుగునూ. ఆకాశతత్వమైతే కానబడదు. తేజ ఆకాశతత్వా లైతేవ్యాధి వచ్చును.

(శ్లో) స్త్రీ సంగమం సముద్భుక్త తథంస్యా ।
దృష్టోతిషోదయే దమృతోదయః శీఘ్రం సంగోపిజాయతే ॥ 6

(టీక) ప్రసంగము చేయను యత్నమైనప్పుడు అమృతోదయమైన ప్రభాగ విషాదయమైతే శీఘ్రంగా ప్రసంగం అవును.

(శ్లో) జాతి విషోదయే పంసేకన్యాయా అమృతోదయః ।
తయోరైకం భవేత్ప్రీతిరతి కందర్ప యోరివా ॥ 7

(టీక) పురుషునికి విషోదయమై స్త్రీకి అమృతోదయమై వుండెవేళ స్త్రీ పురుషులు రతిచేస్తే మన్మధుండున్ను రతిదేవి వలేనే రతియందు యడతెగ కుండా వుండునూ.

(శ్లో) చారేవిషోదయే కన్యాపుంసిస్యా దమృతోరయః ।
పుంసేపుం సంభవేదల్పం అన్యోన్య ప్రీతిమధ్యమః ॥ 8

(టీక) స్త్రీకి విషోదయమై పురుషునికి అమృతోదయమైతే పురుషునికి దండం లెస్స వుద్ధాపించదు. యిద్దరికిన్ని ప్రీతి మధ్యమముగా యుండును.

(శ్లో) విపరీతం భవేద్భంగః గతనాడ్యస్తు జాయతే ।
విషామృతా విచారేణ కృతకార్యంచ సిద్ధ్యతి ॥ 9

(టీక) విషామృత స్వరములు స్త్రీపురుషులకు విపరీతమైతే భంగమవునూ, విషామృతం విచారంచాత కార్యం సిద్ధించును.

(శ్లో) యోచనే సంగ్రహేత్కాయం సంగ్రాహే యోచనంభవం ।
శ్వాసస్య దంపతీతత్వం విషస్య విషయస్యచ ॥ 10

(టీక) మోచనంవేళ శరీరం పట్టవలెనూ. సంగ్రహ కాలమందు విడవవలెనూ. అనుట గమనించవలెను. స్వస్త్రీ పురుష సంయోగ కాలమందు శ్వాసము అధికముగా నిశ్చయించతగినది. రేచక పూరకముల వుపయోగము.

(శ్లో) రతికాలేసమా లింగ్యవామంతస్యా స్వరంభవేత్ ।
దక్షిణేన జన్మాంత విరక్తాయాతి వశ్యతాం ॥ 11

(టీక) రతికాలమందు స్త్రీ ఆలింగనంవేళ స్త్రీయొక్క వామస్వరమున పురుషుడు తన దక్షిణ స్వరముచేత గ్రహిస్తే *విరుగుడైన యీ జన్మం వరకు ఆ స్త్రీ వశ్యమౌను. అది చాల ముఖ్యముగా గమనించవలెను.

* విరుగుడై - విరక్తయై





(శ్లో) సూర్యేణవామమా కృష్యాస్తపయే జ్జీవ మండలం ।
యోస్తాపయోద్వశం యాత్తియావ జ్జీవ మనస్స్రయః ॥ 12

(టీక) పురుషుడు సూర్య స్వరంచే తను స్త్రీ యొక్క చంద్ర స్వరాన్ని ఆకర్షించి జీవమండల మందు యెవరు నిలుపుతున్నారో వారికి వారికి యీ జీవమందు ఆ స్త్రీ వశమౌను అనుభవనీయము.

(శ్లో) పరచైతన్య మాకృత్య శక్త్యాస్థాతుం నియోజయెత్ ।
తయోరేకంభవేత్ప్రీ తిర్యావజ్జీవం హితాయతే ॥ 13

(టీక) స్త్రీ యొక్క కామం యేవేళ వెడలునో ఆ వేళకు తనయొక్క వీర్యం నిలిపి యిద్దరి వీర్యం యేకకాలమందు విడిస్తె ఆ యిద్దరికిన్ని యావజ్జీవం అధిక ప్రీతిగా వుండునూ అనుట.

(శ్లో) శయనేవా ప్రసంగేవాయేవత్సా లింగనేదిరా ।
యత్సూర్యేణ విభేశ్చంద్రంన భవేశ్మ కరధ్వజః ॥ 14

(టీక) స్త్రీ తో పడుకునేటప్పుడున్నూ మాట్లాడేటప్పుడున్నూ సంయోగ కాలమందున్ను చంద్ర స్వరాన్ని సూర్య స్వరంచే తయెవడు గ్రహిస్తున్నాడో వాడె మన్మధుడు అనబడునూ.

(శ్లో) రాత్రాత్రియామ వేళాయాం ప్రసుప్తేకామినీ జలే ।
తస్యాంప్రలాపయేద్యస్తుబాల జీవస్తుతోవశః ॥ 15

(టీక) రాత్రి మూడోఝాము వేళ స్త్రీ దగ్గిర పడుకొని వుండేటప్పుడు తన స్వరం చాత ఆ స్త్రీ స్వరం గ్రహిస్తే ప్రాణపర్యంతం వశమౌను అనుట నిశ్చయము.

(శ్లో) సోమసంఖ్యా గ్రహిత్వాతుభాను సంఖ్యాచదాపయేత్ ।
క్షతమాత్రేణ చిత్తేన తీస్య సాధ్యం భవేధృవం ॥ 16

(టీక) ఒక క్షణం ఏకాగ్ర చిత్తముగా నుండి సూర్య స్వరం చాత ఆ స్త్రీ చంద్ర స్వరాన్ని పదారుతేపలు గ్రహించి పన్నెండు తేపలు విడిస్తే ప్రాణ పర్యంతం ఆ స్త్రీ వశ్యమౌను అనుట నిశ్చయం.

(శ్లో) జీవం గ్రహిత్వా జీవానాం జీవం జీవస్యదా పయేత్ ।
బ్రహ్మజీవం విభేద్యస్తు బారాజీవస్తు తేవశః ॥ 17

(టీక) తన జీవమందు ఆ జీవం తెలుసుకొని జీవానకు జీవమిచ్చేది. యీ క్రమం బ్రహ్మజీవం పావనం చేస్తే ఆ స్త్రీ జీవంతం వశమౌను ఇది వాత్సాయన స్థిరమనుట.

(శ్లో) శివేనాలింగతే శక్తిః తస్యాప్యా లింగతే శివః ।
యేవంయః కురుతే శీఘ్రంమోహ మాయాతి కామినీ ॥ 18

(టీక) శివునిచే తను శక్తి ఆలింగనం చేయబడును, శక్తిచేత శివుడు ఆలింగనం చేయబడుచున్నాడు అని యీ ప్రకారం యెవరు చెస్తున్నారో వారికి శీఘ్రం ఆ స్త్రీ మోహమవును. వశమవునమట.

ఇత్యు మామహేశ్వర సంవాదే స్వరచింతామణౌ
సంభోగ ప్రకరణం నామపంచదశోధ్యాయః.

పదిహేనవ యధ్యాయము ముగిసెను.



# 16. షోడశోధ్యాయం

## గర్భజ్ఞాన ప్రకరణం

(శ్లో) అధ వక్ష్యేమహాదేవి గర్భజ్ఞానమ ముత్తమం ।
చంద్ర సూర్య విచారేణ గర్భజ్ఞానశ్చ నిశ్చయః ॥ 1

(టీక) ఆ తర్వాత గర్భ లక్షణం చెప్పుతున్నాము - సూర్య చంద్ర స్వరముల వల్ల వుత్తమమైన గర్భం నిశ్చయించేది.

(శ్లో) గర్భా నానుతుయ త్పోక్తం గర్భా దానేతు తత్ఫలం ।
శూన్యచ్ఛేదోన చాదానం తత్రనిర్గ హనిర్గమో ॥ 2

(టీక) గర్భా దానానకు యేమి చెప్పినదో అదే గర్భం ప్రశ్నశూన్యమందు అడిగితే గర్భంలేదు గర్భ స్రావమౌను ప్రవేశమైతే గర్భం కలదు. నిర్గమమైతే గర్భం లేదు అని తెలియవలెను.

(శ్లో) సంగ్రహేజీవతో గర్భనిర్గ మేచకదాచన ।
నిర్గమేశూన్యమా వాసం సంగ్రహే గర్భసంగ్రహే ॥ 3

(టీక) గర్భం అయిన తర్వాత ప్రశ్నాకాల మందు సంగ్రహమైతే గర్భం సిద్ధం నిశ్చయమనుట మోచనమైతే గర్భం లేదు అని తెలియవలెను.

(శ్లో) వామనాడ్యం తదిగ్భావేగర్భ పృచ్ఛ తికామినీ ।
ప్రవేశశ్చేద్భ వేద్గర్భంగుణ వంతం ప్రసూయతే ॥ 4

(టీక) వామనాడి దిక్కు గర్భం ప్రశ్న అడిగితే ప్రవేశమైతే గర్భమౌను గుణవంతుడైన సుతుడు పుట్టునూ.

(శ్లో) చంద్రమీళోభవే ద్భానుఃభాను నాడిశ్చ చంద్రమః ।
యుగ్మతత్రభవేదేవి స్త్రీ పుంసా పురుష స్త్రీయః ॥ 5

(టీక) చంద్రనాడి యందు సూర్యుడు కూడితే కొమార్తె కొమారుడు, సూర్యనాడి వేళ చంద్ర స్వరం కూడితే కొమారుడున్ను కొమార్తె నున్ను అమడ బిడ్డలు పుట్టుదురు

(శ్లో) గర్భ ప్రశ్నేతు తేమాతే చంద్రస్తానేచ కన్యకా ।
సూర్యస్తానే స్థితే పుత్ర మధ్యభాగేన పుంసకః ॥ 6

(టీక) గర్భ ప్రశ్నయందు చంద్రనాడి వామ భాగమందు అడిగితే కన్యక పుట్టును, సూర్యనాడి దక్షిణ భాగమందు అడిగితే కొమారుడు పుట్టునూ, మధ్య భాగం సుషమ్నయందు అడిగితే నపుంసకుండు పుట్టును అని తెలియవలెను. ఇది దిక్కు ముఖ్యం.

(శ్లో) ప్రశ్నకాలేతు యానాడి అగతానోడి తక్షణం ।
భలేజాతస్య బాలస్యా వక్తవ్యం నవిశంకితుం ॥ 7

(టీక) ప్రశ్నకాలమందు వున్ననాడితోతు తోభేదించి వేరే వాడి వస్తే ఆ పుట్టిన శిశువు మృతమని నిశ్శంకగా చెప్పవలెనూ.

(శ్లో) పార్థివేవారుణీ వాయువర్ధ్యదే దర్భసంభవః ।
మహప్రబంధ జననం వ్యోమేగర్భ ముదాహృతః ॥ 8

(టీక) పృధ్వీతత్వమందు అప్పువాయువు అయితే గర్భం నిలుచునూ, తేజతత్వమందు వాయువు ఆకాశమైతే గర్భం నిలవదు అని తెలిసి చెప్పవలెను.

(శ్లో) మహితత్వం సుతోత్పత్తి వారుణో వరుణాభవెత్ ।
శశే(షె) ఘగర్భ హానిస్యాజాతమాత్రం మృతిర్భవెత్ ॥ 9

(టీక) పృధ్వితత్వం కొమారుడు. అప్పుత్వం కొమార్తె తక్కిన మూడు తత్వములున్ను గర్భ హాని, పుట్టిచచ్చును.

(శ్లో) మహివారుణ తత్వాద్వో గర్భ దానెసుతప్రధః ।
సమీరదహనౌ శివ్యోశూ న్యగర్భశ్చనాశనం ॥ 10

(టీక) గర్భదాన మందు పృధ్వీ అప్పుతత్వములు అయితె కొమారుడు కలుగును. తేజవాయుతత్వములైతె కన్యక పుట్టును, ఆకాశం గర్భం నాశం కలుగును.

(శ్లో) సౌమ్యతత్వేయుతే భాఘ్యేసో మ్యాచలతి ఫాలకః ।
కర్రగహయుతే వాపిసయాతేచయ మాలయా ॥ 11

(టీక) ప్రశ్నకాలమందు శుభతత్వమైతే పుట్టిన శిశువు మహాభాగ్యం కలిగియుండును. క్రూరతత్వమైతే పుట్టిన శిశువు మృతి బొందును అని తెలియవలెను.





(శ్లో) తెజాకాశ చంద్రనాడ్యా అల్పాయుష్యం తతోద్భవం ।
వాయురాపః పృధివ్యాంచజాతో వంచనహింసకః ॥

(టీక) చంద్ర నాడియందు తేజ ఆకాశములు అయితే పుట్టిన శిశువు అల్పాయస్సు అప్పు పృధివితత్వములు అయితే పుట్టిన శిశువు వంచన హీనుండై వుండునూ.

(శ్లో) పృధ్వీజలాభాం పుత్రస్యా కన్య కాతుప్రభంజనే ।
తేజసంగర్భ పాతస్యానం భసాచన పుంసకః ॥ 13

(టీక) పృధ్వి అప్పుతత్వములు వుంటే కొమారుడు - పృధ్వీవాయువులు కొమార్తె, పృధ్వీ తేజములు గర్భపాతమగును. ఆకాశంన పుంసకుండు పుట్టును అనితెలియవలెను.

(శ్లో) చంద్రెజలం రవౌ వహ్నికన్య పుత్రశ్చ యుగ్మకం ।
ద్వయోర్జ లంతధా కన్యవహ్నౌ చేపురుష సమ్మతం ॥ 14

(టీక) సంక్రకాల మందు ప్రశ్నచేస్తే, చంద్రనాడి అప్పు, సూర్య నాడియందు తేజతత్వం కొమారుడు, కొమార్తె అమడలు పుట్టుదురు, రెండు నాడులు జలతత్వమైతే రెండున్ను కొమార్తెలు, తెజతత్వమైతే రెండున్ను కొమాళ్లు.

(శ్లో) మేషాదిద్వాదశా రాశిఃఘటికా పంచభోగినః ।
చంద్రసూర్య ప్రభావేనతేషు స్త్రీ పుత్రకారకా ॥ 15

(టీక) *మేషాది 12 రాసులున్ను - స్వరం 5 ఘడియల వంతున సూర్య చంద్ర స్వర ప్రకారం యోజయుగ్మ ప్రకారం కొమారుడు కొమార్తె యని నిశ్చయించెది. ఆయనాడి స్వరతత్వములను బాగ ఎరిగి ప్రశ్చించవచ్చిన వారికి విశదముగా తెలుపవలెను.

(శ్లో) పుత్రార్థి నస్తు సంభోగే చంద్రమా పురుషస్యతు ।
ప్రమాద్వాదస్య భానుశ్చ పుత్రోత్పత్తి రుదాహృతం ॥ 16

(టీక) పుత్రార్థియైన వాడు సంభోగ కాలమందు సూర్య స్వరమైతే కొమారుడు, చంద్ర స్వరమైతే కొమార్తె యని తెల్సుకునెది.

---

మేషాది - మేషం, వృషభం, మిదునం, కటకం, సింహం, కన్య, తుల, వృశ్చికం, ధనుస్సు, మకరం, కుంభం, మీనం.

(శ్లో) పూర్ణే పూర్ణాదిభాగంగో జ్ఞానీ సంగ్రహనిర్గమౌ ।
గర్భధానం భవేద్దానం కర్తజ్ఞాత్వాచ సంగమేత్ ॥ 17

(టీక) పూర్ణభాగమందు పురుషుడు వుండి సంగమం చేశే పురుషుడు స్వరం చూచి వీర్య సంగ్రహనిర్గ మముచూచి సంయోగంశేయ సూర్యస్వరానికి కొమారుడు చంద్ర స్వరానికి కొమార్తె కల్గును అని తెలుసుకొనుట జ్ఞానవంతులగు పురుషుల సమ్మతం.

(శ్లో) ప్రియః ప్రవేశేభానౌతు, చంద్రేహం సాదినిర్గమే ।
పూర్ణంశేధః పతే పతే దెవంపుమాన గర్భేతుజాయతే ॥ 18

(టీక) సూర్యనాడియందు స్త్రీ ని ప్రవేశమై చంద్ర నాడియందు స్కలనమైతే అది పూర్ణ స్వరమైతే ఆ గర్భమందు పురుషుడు పుట్టును అనుట నిశ్చయము.

(శ్లో) ప్రవేశనిర్గ మౌప్రాణః స్వల్పప్రాణ ఫల సంగతః ।
ఫలా .... నాంషష్ఠి రేవస్యాత్ ఘడికే షష్టికీర్తి తాః ॥ 19

(టీక) ప్రవేశనిర్గ ములు రెండున్ను ప్రాణమనబడును. ఆ ప్రాణములు ఆరు కూడితే ఫలమనబడును - ఆ ఫలములు అరవై కూడితే ఘటిక అనబడును.

(శ్లో) సప్తభిస్తుఅశీతస్యు అష్టభిసప్తతి స్మృతః ।
నవభీ సప్త రేవస్యా పంచాశదశభి స్మృతః ॥ 20

(టీక) 7 ఘడియలకు 80 సంవత్సరములు 8 ఘడియలుకు 70 సంవత్సరములు 9 ఘడియల్కు 90 సంవత్సరముల 10 ఘడియలుకు 50 సంవత్సరములు నిశ్చయం.

(శ్లో) ఏకాదశేతు చత్వారిద్వాదశే త్రింశదుచ్యతే ।
త్రయోదశేతు వింశత్యః చతుర్ధ శదశోచ్యతే ॥ 21

(టీక) 11 ఘడియలకు 40 సంవత్సరములు - 12 ఘడియలకు 30 సంవత్సరములు - 13 ఘడియల్కు 20 సంవత్సరములు - 14 ఘడియలుకు 10 సంవత్సరములు అని తెలియవలెను.

(శ్లో) పంచాదశఘటే ర్బిస్తువర్షమే కంతుజీవతి ।
ఘటికాషోడశేజీవే ఆయుష్మాణాం సముచ్యతే ॥ 22

(టీక) 15 ఘడియలకు ఒక వర్షము - 16 ఘడియలకు చంద్ర చంద్ర స్వరం మీద యెంత శేపు అధికమో అంతానున్ను హానియనబడునూ అని నిశ్చయముగా తెలిసికొనవలెను.

ఇత్యు మామహేశ్వర సంవాదేశ్వర చింతామణౌ
గర్భజ్ఞాన ప్రకరణంనామషోడశోధ్యాయం.
పదునారవ యధ్యాయము ముగిసెను.



# 17. సప్తదశోధ్యాయం

## రోగశేవ ప్రకరణం

(శ్లో) నష్టం భ్రష్టం హృతం బంధం మృత్యుదేశాంతర స్థితం ।
వ్యాధ్యాదిఘ ప్రవేశేయో జీవనాడ్యా ధృవం భవేత్ ॥ 1

(టీక) చచ్చినది, చెడినది, పట్టుకపోయినది, అడ్డగించినది, వ్యాదిచేత బడినది జీవనాడిచేత నిశ్చయించువచ్చునూ.

(శ్లో) వ్యాధిస్యాస్య మనుష్యస్యయో రోగాశ్చ చతుశ్చస ।
యతిచింతాత్మ విజ్ఞానేతత్వచార వశాద్వదేత్ ॥ 2

(టీక) వ్యాధి పడ్డమనుష్యుడు యీరోగంచేత వున్నాడని ప్రఖ్నశేయలేదు, నాడులయొక్క తత్వమువల్ల నిశ్చయించెది, ఆయావ్యాధులట్టివని తెలిసికొని నిశ్చయించవలెను.

(శ్లో) క్షయరోగోభవెదేవ పృధ్వీతత్వం వహేద్యది ।
శ్వాసకాశశ్లేష్మ రోగం వారితత్వం హేద్యది ॥ 3

(టీక) ప్రఖ్నకాలం పృధ్వితత్వం అయితె క్షయంరోగం, అప్పుతత్వమైతే స్వాసకాశశ్లేష్మ రోగమనబడునూ.

(శ్లో) పైత్యరోగం భవేదగ్నౌ వాతరోగేన మారుతః ।
వ్యోమతత్వే మృతం వింద్యా త్రిదేష స్సంక్రమం భవేత్ ॥ 4

టీక తేజతత్వం పైత్యరోగం, వాయుతత్వం వాతరోగం - ఆకాశతత్వం మృతి - సుఘుమ్నత్రిదోషమనబడును.

(శ్లో) యదిపృధ్వీచ తేజస్వభానౌ మాహేశ్వర జ్వరః ।
పృధ్వీజలంచ వహ్నిశ్చ తేజశ్చవైష్ణవ జ్వరః ॥ 5

(టీక) సూర్యస్వరమందు పృధ్వీతేజతత్వములైతే మహేశ్వరమనబడును, చంద్రుని యందు, పృధ్వీ అప్పువహ్నితత్వములైతే వైష్ణవ జ్వరమనబడును, స్వరములను, తత్వములను బాగ ఎరిగి రోగనిర్ధారణ చేయవలెను.

(శ్లో) వాయుర్గోష్ఠం భవేద్యత్ర వాతజ్వర సముద్భవః ।
తేజస్స్యాత్యం తవుష్ఠశ్చ పిత్తజ్వరముదా హృతం ॥ 6

(టీక) వాయుతత్వం వుష్ణముగా వుండుటే వాతజ్వరం పుట్టును. తేజతత్వం అత్యంత వుష్ణముగా వుంటే పిత్తజ్వరమనబడును.

(శ్లో) ఆపశ్చాత్యంతము ష్ణంచ శ్లేష్మ జ్వర సముద్భవం ।
తత్వానాంచ సమాయోగే ద్వంద్వజా భవతి జ్వరః ॥ 7

(టీక) అప్పుతత్వం అధిక వుష్ణమైతే శ్లేష్మ జ్వరమనబడునూ, తత్వములు కూడివుంటే ద్వంద్వరోగమనబడును.

(శ్లో) పూర్ణహేసం ముఖోదూతః జ్ఞానే వామస్వరేస్థితః ।
పృష్ఠదక్షేతధా శస్తం సూర్యవాహస్వధోమతః ॥ 8

(టీక) చంద్రస్వరం నడిచే వేళ యెదుటను పొడుగునను దూతవుండి అడిగితే శుభం కలుగును, సూర్యస్వరం నడిచేవేళ వెనుక దక్షిణభాగం దిగువున వుండి అడిగితే శుభం గలుగునని చెప్పవలెను.

(శ్లో) జలంధరాచ సోమేస్యా ద్రోగిరోగం నబాధ్యతే ।
వాయురగ్నిస్తధాకాశంతేనవై వ్యాభేధ్య మృత్తియం ॥ 9

(టీక) రోగి బదుకునోయని చంద్రనాడి యందు ప్రశ్నశేయ పృధివి జలతత్వములు అయితె బ్రతుకును, వాయుతేజములాకాశతత్వములైతే వ్యాధి మానదు మృతి బొందును.

(శ్లో) అంతర్గతే నిరోగిస్యాత్ నియంతే దద్భహిర్గతే ।
నారీనరోవాత్రనైవజ్ఞాప్యంతే సర్వధాబుధైః ॥ 10

(టీక) రెండు నాడులచే తను స్త్రీగాని పురుషుడు గాని రోగప్రశ్న అడుగునపుడు వాయుస్వరం వచ్చేవేళ రోగం మానును, స్వరం పొయ్యేవేళనైతే మృతి బొందును అని తెలియవలెను. ఈ విషయంనిశ్చయం.

(శ్లో) నారీదక్షిణ వాహవేన పురుషం రోగేన యుక్తాసతి ।
స్థిత్వాపృచ్ఛతి పుంసి తస్యపురుషో జీవస్య రోగాంచిరం ।
వామంయాతిరు జాగతా ఇతిత్రవాత స్యాధవోస్థి...తః ।
వామంపృచ్ఛతినా శుభస్తు పురుషోరా మాచిరంజీవతి ॥ 11

(టీక) పురుషుడు రోగమందు వుండి వాని స్త్రీ సూర్యస్వరం నడిచేవేళ దక్షిణ భాగమందుండి అడిగితే దాని పురుషుడు బ్రతుకును. స్త్రీ రోగమందుండి వాని పురుషుడు చంద్ర స్వరంవచ్చేవేళ వామభాగమందుండి అడిగితే వాని స్త్రీ బ్రతుకునూ అని తెలియవలెను.





(శ్లో) రోగార్తె కామినీ చంద్ర భాస్క రేణగతః పుమాన్ ।
తత్కాలేయత్కృతే ప్రశ్న నిస్సందేహ నజీవతిః ॥ 12

(టీక) స్త్రీ రోగమందుండి చంద్రనిలో ప్రశ్నచెస్తేను, పురుషుడు రోగమందువుండగా సూర్యనిలో ప్రశ్నచేయ రోగం వల్ల నుంచిన్న బ్రతుకుదురు సందేహంలేదు. ఇరువురికి భయంలేదు.

(శ్లో) పూర్ణస్తానేస్థి జీవః త్వధస్తానే ఘగచ్ఛతి ।
తధాజీవతి జీవేనా యది రోగైస్తు సిధ్యతి ॥ 13

(టీక) జీవుండు తస్థానమందు వుండగా దూతవచ్చి పూర్ణ స్థానమందువుండి అడిగితే రోగములు యెంతవున్నా బ్రతుకును. కార్యం లెస్స. తప్పక సిద్ధించుననుట.

(శ్లో) తస్యజీవం నరోజీవః జీవారూఢం చపృచ్ఛతి ।
జీవే జీవ సజీవస్తే జీవః పూర్వకరోహితః ॥ 14

(టీక) యవరైన జీవం బ్రతుకునోయని మనిష్యుడు జీవారూండుండై ప్రశ్నచేయ - జీసం పూర్ణ కళగా వండితే జీవంతో బ్రతుకును కార్య ప్రశ్నలెస్స.

(శ్లో) జీవః కరోప్రయుక్తశ్చ జీవం వాప్యవలో క్యచ ।
జీవస్తు జీవితం పృచ్ఛతస్యాసిద్ధిర్న సంశయః ॥ 15

(టీక) జీవం పట్టుకొని జీవారుఢ మందువుండి జీవుండు బ్రతుకనా యని ప్రశ్నచేయ రోగి బ్రతుకును, స్థిరం మీద అనుకూలం.

(శ్లో) ఆదౌశూన్యగతోదూతః పశ్చాత్పూర్ణ విశేద్యది ।
మూర్ఛ వాపిద్రువం జీవః జీవంత మనర్థ పృచ్ఛతి ॥ 16

(టీక) దూతశూన్య స్తానమందు ప్రశ్నచేశి తర్వాత పూర్ణస్తానాన నిలిస్తే మూర్ఛబోయిన వాడైనప్పటికిన్ని శీఘ్రంగా బ్రతికి బహుకాలం వుండును.

(శ్లో) పూర్ణస్తు పృచ్ఛతేదూతః పశ్చాశూన్యం విశేద్యది ।
మృతస్తు తత్రవిజ్ఞేయః యదర్థం పరి పృచ్ఛతి ॥ 17

(టీక) దూతపూర్ణ స్థానమందు ప్రశ్నచేసిన తర్వాత శూన్యస్తానమందు నిలిస్తె ఆరోగమందు వున్న జీవుండు మృతి బొందగలవాడని సిద్ధంగా తెలిశేది.

(శ్లో) స్థితః పృచ్ఛతి సంపూర్ణేపశ్చా శూన్యం బవేద్యది ।
నిష్ఫలం దద్విజా నీయ్యం సర్వకార్యేషు సర్వదా ॥ 18

(టీక) దూత ప్రశ్న చేశే సమయమందు పూర్ణ నాడిగా వుండి తోడుతో శూన్యనాడి అయితే రోగి మృతి బొందును.

(శ్లో) అధశూన్యాంగ పృచ్ఛేతి తృశ్చాత్పూ ర్వంభవేద్యది ।
తదాసర్వార్ధ సిద్ధస్యాత్కది తస్తువరాననే ॥ 19

(టీక) దూతశూన్యనాడియందు ప్రశ్నచేయ తోడుతో పూర్ణ నాడి అయితే రోగి బ్రతుకును, కార్య సిద్ధి అవును. ఇది నీకు చెప్పబడెను వో పార్వతి.

ఇత్యుమామహేశ్వర సంవాద్రే స్వర చింతామణౌ
రోగ ప్రకరణం నామసప్తదశోధ్యాయః.

పదునేడవ అధ్యాయం పూర్తి.



# 18. అష్టాదశోధ్యాయం

## యుద్ధాధ్యాయం

(శ్లో) యుద్ధాధ్యాయం ప్రవక్ష్యామి పురో వృత్తాసురాసురైః ।
పీడితాహ్యా సురాఃక్రూరాః తన్మార్గ కధయామ్యహం ॥ 1

(టీక) పూర్వమందు దేవతుల కున్ను వృత్రాసురుని కిన్ని యుద్ధమైతే దేవతులు పీడితులై జయించే కొన్ని యుద్ధ ప్రకరణం పార్వతి నీకు చెప్పెబడెనూ.

(శ్లో) తధాకోటి ద్వంద యుద్ధే చతురంగే మహా హవే ।
జయం పరజయం చైవ నిశ్చయం కధ యామ్యహం ॥ 2

(టీక) దేవరాక్షసుల కోట్లు పర్యంతం ద్వంద్వమహాయుద్ధ మందలి జయాపజయం నిశ్చయం చెప్పుతున్నాను. వినుము. దేవరాక్షసుల నిశ్చయమును నీకిప్పుడు చెప్పుచున్నాను.

(శ్లో) పూర్వ ఉత్తర ఈసాన్యే సోమశ్చైవ సుభప్రదః ।
దక్షిణం నైఋతిశ్చైవ పశ్చమం భాస్కరం శుభం ॥ 3

(టీక) తూర్పు పుత్తరం ఈశాన్యం చంద్ర స్వరం శుభం. దక్షిణం నైరుతి పశ్చిమం - సూర్య స్వరం శుభం.

(శ్లో) ....... జివోసా ।
...... శతృ సంఖ్యేచ లీలయా ॥ 3(a)

(టీక) చంద్రున్ని స్మరించి ద్యానం చేయ చంద్ర స్వరం వచ్చినట్లతే యుద్ధమందు శతృవులయొక్క ఏనుగుల గుంపులో సింహం వలె తిరుగును.

(శ్లో) చంద్రస్యామంతణా సూర్యోసమాగచ్ఛేదన ర్ధకః ।
శధాకార్య హానిస్యా త్కాలస్యామంత్రణం భవేత్ ॥ 4

(టీక) చంద్ర స్వరం కావలెనని పార్థించేవేళ సూర్య స్వరం వచ్చినట్లైనా అనర్ధం కలుగును, కార్యహాని కలుగును, కాలుని దూత వచ్చి పిలుచుచూ ఎదురు చూచుచు నిలబడియుందురు.

(శ్లో) విపరీతం భవేదృష్టం అదృశ్యేరేయయోనరః ।
వర్జయేధ్యామమేకంతు కాలస్యదధికం భవేత్ ॥ 5

(టీక) యే నాడి రాకను ఎదురు చూస్తున్నారో ఆనాడి రాక వేరే నాడి వస్తే విపరీతమౌను, అలాగైతే వొకజాము మీద చూడవలెనూ.

(శ్లో) యుద్ధేజలోదయే చంద్ర నాస్తిలోహంది పాదిపా ।
తద్యుద్ధం భవతి సూరేచ, శూన్యస్తో విఫలాయతే ॥ 6

(టీక) యుద్ధ ప్రశ్నకాలం చంద్రునిలో జలతత్వం అయితే కత్తులు శరీరమందు తాగదు, సూర్య స్వరం అయితే యుద్ధం కలుగును, శూన్యస్తాన మందు అడిగితే ఫలాయనమౌను అనుట సంధియం.

(శ్లో) చంద్రే పృధవ్యాం యుద్ధస్యాజలే సందిన మాదిశేత్ ।
తేజతత్వేభవేద్యూతోహితే ఛంగౌ మృధిస్తుఖే ॥ 7

(టీక) చంద్ర స్వరమందు పృధివీతత్వం కలహం, కలదూ, అప్పుతత్వం సంధి, తేజతత్వం గాయం, వాయుతత్వం ఫలాయనం, ఆకాశతత్వం మరణం కలుగునని తెలియవలెను.

(శ్లో) భానౌ పృధివ్యాంఖాత స్యాపానీయ్యా స్యాత్పలా యనం ।
తేజ విజయమప్నోతి వాయోర్యుద్ధ ఫలాయనం ॥ 8

(టీక) భానునాడియందు పృధివీతత్వమైతే గాయం కలుగునూ, జలతత్వమైతే ఫలాయనం, తేజతత్వమైతే విజయం, వాయుతత్వమైతే యుద్ధ ఫలాయనం అగుననుట.

(శ్లో) వ్యోమతత్వం భవెత్ భానుః యద్వా యుద్ధతివానరః ।
రణభూమౌ మృతిర్నా స్తిగృహం గతతో మృతిః ॥ 9

(టీక) సూర్యనాడి ఆకాశతత్వం యుద్ధం కలుగునూ, గాయంతాకి రణభూమిలో మృతి లేదు. ఇంటికి వచ్చిన వెంటనే మరణం కలుగును.

(శ్లో) యుద్ధనాడి ద్వయం నాస్తితధా వైరిమృతం భవేత్ ।
జయం పరజయం జ్ఞేయం కర్మమాద్యయ ధోచితం ॥ 10

(టీక) యెప్పుడు రెండు నాడులున్ను లేక వుండునో అప్పుడు శత్రువుచచ్చును, జయాపజయములు ఆసమయానకు తగినట్టు జెప్పేది. కాలానుగుణ్యంగా యోచించి యదార్థం తెలిసి చెప్పవలెను.

(శ్లో) భానువారస్య రాత్రౌతు భానునాడ్యాం సుఖస్వకేత్ ।
ప్రాతశ్చంద్రేజపే జోతేక స్యధ్య జయం భవేత్ ॥ 11

(టీక) సూర్యుని వారమందు రాత్రి సూర్యనాడి యందు సుఖనిద్రజెంది, మరునాడు వుదయకాలమందు చంద్రనాడిలో మేలుకొని జలతత్వమందు ధట్టినడుముకు కట్టి యుద్ధానకు పోవ ఆబంటు యుద్ధమునందు జయం బొందును.





(శ్లో) భానువారే చంద్రనాడ్యాం స్తూదేజా నౌప్రబోధయేత్ ।
అకాశేతుకశత్వస్య సద్యోమృతయోనరః ॥ 12

(టీక) భానువారం రాత్రి చంద్ర స్వరమందు దట్టినడుమున కట్టి యుద్ధానకు పోవతోడుతో చచ్చునూ ఇది నిశ్చయం.

(శ్లో) వామేవాయదివా వక్ష్యేయస్యవా యుప్రవర్తతే ।
ఆదౌతత్పాదము ద్రశ్చనిర్గ శ్చేన్నిజ మందిరం ॥ 13

(టీక) సూర్యచంద్రులు యేనాడి యందు వున్నదో ఆపాదం ముందుగా వుంచి తనయిల్లు బయలుదేరితే జయం కలుగును అనుట.

(శ్లో) గ్రహ చంద్రేణని ష్క్రమ్య ప్రవిష్టం భానునాడిణాం ।
శూన్యాంగే యస్సవావైరికా కారో వేజయం భవేత్ ॥ 14

(టీక) చంద్ర స్వరమందు యిల్లు బయలుదేరి సూర్య స్వరమందు రణము చొచ్చి శూన్యభాగమందు వైరిని వుంచు కొని యుద్ధంచేయ పట్టుబడినప్పటికిన్ని జయించును.

(శ్లో) స్థాయీకే పూరకేగచ్ఛే దృహచంద్రే జయం భవేత్ ।
యాయీ చిత్నిగమేగేహం భాస్కరేణ జయంభవేత్ ॥ 15

(టీక) స్థాయియైన వాడు చంద్ర స్వరం పూరకం చేసుకొని యిల్లు బయలుదేరితే జయం కలుగును. వచ్చిన వాడు సూర్య స్వరం నరేచకం చేసుకొని యిల్లు బయలు దేరితే జయం కలుగును.

(శ్లో) సింహ్మావృషజ్జయాత్సూర్యేద్వజేనాగశ్చ చంద్రమాః ।
యుద్ధం కుర్యాత్సుతస్తి త్వాయాయి స్థాయి విచారతః ॥ 16

(టీక) సింహ్మ వృషభమందు సూర్యస్వరం జయం, ధ్వజమందు నాగమందు చంద్ర స్వరం జయం, యుద్ధం చేశేటందుకు యీ స్థాయువుల స్థానం తెలిశి యుద్ధంశేయవలెను.

(శ్లో) యస్యాంధిశి జయమస్యం ప్రభావేజయ ధాన్యవః ।
తద్ధాత్మనస్తుయుద్దేన తస్యాంది శిజయం భవేత్ ॥ 17

(టీక) రాజుకుయే దిక్కున జయం కలదోయని అడికితే అప్పుడు తనకుయే స్వరం వున్నదో ఆ స్వరం దిక్కున జయం కలదూ అని చెప్పవలెను.

(శ్లో) ఆధారస్థాన జీవేవా ఆదినామజయో రణే ।
ఆధారే నిర్గమేశూ న్యేమియ్యతే ప్రధమోనరః ॥ 18

(టీక) ఆధారమందు వుండు కొని స్వరం వేగంగా వచ్చేవేళ ప్రశ్నశేయ మొదటి పేరువానికి జయం, ఆధారమందు స్వరం పొయ్యేవేళ శూన్యమైనట్లైనా మొదటి ఆయనకు మృతి కలుగుననుట.

(శ్లో) అధారేనా స్త్రితే యుద్ధే సంధితత్రసమాధిసేత్ ।
అధారేణ భవేత్సంధి ర్ద్వాభ్యాం యుద్ధన సంశయః ॥ 19

(టీక) ఆధారం లేని వేళ యుద్ధ ప్రశ్న చేశినట్లైనా సంధిగా తీరును, ఆధారం సిద్ధించినట్లైనా యిద్దరికిని యుద్ధం సిద్ధం అనుట.

(శ్లో) సర్వేచ వివినాయోద్ధాయస్తితు శక్తి మండలే ।
శూన్యస్థః శతృసంఘూత పూర్వ్యకే యసిత స్థితః ॥ 20

(టీక) యెవరు శక్తి మండలమందు వుండి వారు యెంత బలంవంతుడైనా శతృసమూ హమందు ముందర సంహరించి గెలుచునూ అని చెప్పవలయును.

(శ్లో) అన్యధాయో స్థితం యోషాం అయుస్తు దూరతః ।
తేస్తుసార్థం నగంతవ్యం రణభూమై ర్మనీషిణః ॥ 21

(టీక) శక్తి మండలం కాకనే యెవరు రణంచేస్తున్నారో వారికి మృత్యు సమీపమందు వుండును. వానితోడట్టి రణభూమికి బుద్ధిమంతుడైన వాడు పోరాదు అనుట.

(శ్లో) రాధం జయతుపార్థ వ్యాంపదాతి విజయంజలే ।
మత్తం గోపిజయోవహాన్, వాయౌ తువాజనాంజయః ॥ 22

(టీక) పృధివీతత్వం రధములను, జలతత్వం కాలిబంటును జయించును, తేజతత్వం యేనుగులను జయించును, వాయుతత్వం గుఱ్ఱములను గెల్చును, జయించుననుట.

(శ్లో) ద్వంద్వం యుద్ధ ప్రవక్ష్యామిశృణు దేవిసమాహితః ।
యస్య విజ్ఞానమాత్రేణ త్రైలోక్యం విజయంభవేత్ ॥ 23

(టీక) ద్వంద్వ యుద్ధం చెప్పుతున్నాను పార్వతి. సావధానముగా వినుము. ఇది తెలిశినమాత్రాన తత్పకారంనడుచుకొనిన మూడులోకములను జయించును.





(శ్లో) మృగంబృందేహరి ర్యస్తుమేఘ బృందే నిలోయదా ।
వజ్రఘూతేనగా స్సర్వేతా హ్యేళాం కధయామ్యహం ॥ 24

(టీక) మృగసమూహమందు సింహం మేఘ బృందములయందు పెద్దఘూలి వజ్రాయుధానకు పర్వతములు యెరీతో అటువంటి సమయం చెప్పుతున్నాను వినుము.

(శ్లో) రవివాహేత్యగ్ని తత్వేయధా సోకలహే గతః ।
రిపుసైన్యం నిహంతిన్యా వాజవారణ మస్తకే ॥ 25

(టీక) సూర్యనాడి యందు తేజతత్వం నడిచే వేళ వరుణ భూమి చూస్తే శతృసేనలను యేనుగల గుఱ్రముల మీదువున్నప్పటికిన్ని జయించునూ అని తెలిసికొనవలెను.

(శ్లో) యుద్ధకాలేయధా చంద్రస్థాయా జయతునిశ్చయం ।
యేవంతు భానువాహేనయా యాజయతునాన్యధా ॥ 26

(టీక) యుద్ధకాలమందు చంద్ర స్వరం వుంటే స్థాయి జయించును, సూర్య స్వరం వుంటే వచ్చినవాడు జయించును నిశ్చయం.

(శ్లో) బానుస్యాన గ్రవాహిన్యాత్సోమ స్యతదనంతరం ।
ఏమంత్య మృతవాహేస్యా విపర్యే రక్తవాహినీ ॥ 27

(టీక) సూర్య స్వరమందు ముందరను సేనను వుంచు కోవలెను. చంద్ర స్వరమైతె వెనకను సేన వుంచుకొని నుండవలెను, యీ క్రమం నడిస్తె సేనలు చావవు, విపరీతముగా సేనలు వుంటే సేనలకు గాయములు చావులు వచ్చునూ.

(శ్లో) అధోముష్టిర్వామ బాగేభురికాం ధారయేద్బుధః ।
పూరకేత్సోమ వాహిస్యాత్స్థానార్థం విఘూదుయేత్ ॥ 28

(టీక. చంద్ర స్వరం నడిచేవేళ యెడమభాగమందు అదోముష్టిగా పూరకంచేసుకొని కరిపొడవుగా బట్టి యుద్ధం చేసెది. చేయవలెననుట.

(శ్లో) ఊర్ధ్వం దృష్టిర్ధ క్షభాగేక్షురికాం ధారయేద్బుధః ।
రేచ ఇత్వాసూర్యవాహేఘూతువ్యా శీఘ్ర సిద్ధయేత్ ॥ 29

(టీక) కుడి పార్శ్వం పొడవుగా కత్తి ధరించేది సూర్య స్వరం రేచకం చెస్తున్న కత్తి ఝుళిపించి నదైతేజయం కలదు. జయం నిశ్చయంగా కలుగుననుట.

(శ్లో) పింగళాంతర్గతే ప్రాణేశస్తమా ఔచవర్ణయేత్ ।
భుగ్గశ్చ సూచకశ్వాసః నాడిస్వాద్వి లోకయేత్ ॥ 30

(టీక) యుద్ధకాలం సూర్యస్వరం ప్రవేశమైతే భంగమవును సమరమందు శస్త్రంపట్టరాదు, నాడి నిశ్చయించెది నాడియందు జయాపజయముల గుర్తెరిగి యుద్ధమందు ప్రవేశించవలెను.

(శ్లో) నమతామసితే యుద్ధేవామనాడ్యో ధృతంభవేత్ ।
జయంతేనాత్ర సందేహోయదినాడి నిఖండితా ॥ 31

(టీక) యుద్ధకాలమందు సంక్రమమైతే వ్రతం చంద్రస్వరం ప్రవేశమైతే జయం సందేహం లేదు, నాడిఖండితముగా లేక వుంటేను సందేహం, నాడిఖండితమైతె జయం సందేహంలేదు. అనుట.

(శ్లో) అథసంగ్రామ మధ్యేతు యస్మిన్నాడి ప్రవాహతే ।
తావం జయమవాప్నోతి శూన్యే భంగం సమాదిశేత్ ॥ 32

(టీక) తర్వాత యుద్ధం చేసే సమయమందు యేనాడి కొట్టుతున్నదో ఆనాడి కొట్టేవరకు జయము కలదూ, ఆ నాడిశూన్యమైతే బంగమౌను.

(శ్లో) ప్రాణతాంత్వథశ త్రూణాంఛాయా యత్రవిశేన్నరః ।
స్థాయిదిగ్భ్యోచ చంద్రాభ్యాంసౌరా భ్యంయాయినోజయః ॥ 33

(టీక) ప్రణాంతమైనప్పటికిన్ని శతృవుయొక్క నీడను పోయి యుద్ధం చేయవలెను. చంద్ర స్వరం దిక్కున స్థాయికి జయం సూర్య స్వరం దిక్కున యాయికి జయం.

(శ్లో) ద్వియామాభి ముఖం పూర్వేయామశ్చేవత పంచమం ।
భ్రమంతిఛాయ యాతత్వం సూర్యపశ్చమ యాన్వితం ॥ 34

(టీక) ఉదయమైన రెండు ఝాముల వరకు తూర్పు ముఖంగా వైరినీడ యెట్టు కొనేది, మూడోఝాము మొదలు కొనిరెండు ఝాముల పడమర ముఖంగా వైరినీడ యెట్టుకునేది, ముడోఝాము ఎట్లు తిరిగుతున్నదో అట్లా ఆవైరినీడ యెట్టు కొని యుద్ధంశేయ జయం సిద్ధం.

(శ్లో) శూన్యాంగం పురతః కృత్వా జీవాంగం గోపయేద్యది ।
జీవాంగం పూతమాప్నోతి శూన్యాంగం త్రుక్షతంభవేత్ ॥ 35

(టీక) శూన్యాంగమున వైరికి యెదురుగా వుంచి తన శరీరం రక్షణ - కొరకు ఫరుజ ముందుగా బట్టినిలువ వైరికి గాయంతగులునూ విపరీతముగా పరుజ పెట్టితే తన దేహమునకు గాయం తగులునూ.





(శ్లో) స్ఫుటితేజ్వలితే భంగోసప్తే వాచలితం కథత్ ।
లులితో వక్రమాణౌ వాతథాయుద్ధా నివర్తయత్ ॥ 36

(టీక) యుద్ధకాలమందు స్ఫుటితం జ్వలితమైతే భంగమౌను, సుప్తం చలితమైతే కొంచెం భంగం, లులితం వక్రమైతే యుద్ధము నుండి శీఘ్రంగా తిరిగినదనుట.

(శ్లో) స్వరీతుద్వౌ సమానం వాసస్వయా కలహేభవేత్ ।
అగ్నిదాహంభవెమ్యానం సర్వో పద్రవ నిశ్చయం ॥ 37

(టీక) స్ఫుటితమైన ద్వంద్వ సమానమైన తనకు యుద్ధమౌను, లేదా అగ్నిబాధ అవును, లేదా వుపద్రవములు కలుగును.

(శ్లో) సంక్రాంతి సంప్రక్ష్యామి యుద్ధకాల యథాస్థితః ।
చంద్ర సూర్య సమోవాహే సంక్రాంతి రభిధీయ్యతే ॥ 38

(టీక) ఓ పార్వతీ సంక్రాంతి విషయం చెప్పుతున్నాను వినుము. యుద్ధకాలమందు సూర్య చంద్రులు రెండున్ను సమముగా యేకకాలమందు కొట్టితే అది సంక్రాంతి యనబడునూ. ఈ విషయం తెలిసికొనవలెను.

(శ్లో) పశ్యేదురసి సంక్రాంతి న్యస్తిహస్తం పరీక్షయేత్ ।
నలగ్నేయాథవా వాయుం, జ్ఞేయం మస్తమనం బుధైః ॥ 39

(టీక) రొమ్ము మీద చెయ్యి వుంచుకొని చూచెటప్పుడు - ఎక్కడ తగలకనె అది అస్తమానం మనబడునూ.

(శ్లో) సావిధా వానల ప్రజ్ఞాయోయదగ్గ ఉపస్తదా ।
సంగ్రామంచ సమాగత్యా మ్రియతే గ్రహమధ్యతః ॥ 40

(టీక) ఆ సంక్రాంతి కాలాగ్నికి సమానంగా వెందిగాయేబంటుకు కనిపిస్తె వాడు యుద్ధంచేశి యింటికివచ్చి చచ్చునూ అనుట.

(శ్లో) ద్వయోర్వా హేతథా పృచ్ఛేత్ అస్తి నాస్తిద్వయం క్షతః ।
అదిచోరే భవేద్యుద్ధం భంగస్యాదప ఘాతకః ॥ 41

(టీక) సంక్రమకాలమందు తన యందు శుభా శుభములు కద్దులేదని అడిగితే శుభం, అశుభం శుభమౌను, అది అతిచార మాయనంటేగాయం లేకనే భంగ పడును.

(శ్లో) విషంలే వైరిణం ద్రష్టుం యుద్ధేపశ్చాన్నివర్తతే ।
రేఖాంకుర్యాద్వయోర్మ ద్యేలంఘితస్తు మ్రియేదరిః ॥ 42

(టీక) సంక్రమం నడిచేవేళ వైరిచూచి యుద్ధానకు వెనుక తీశినట్లైతే యిద్దరికిన్ని మధ్య రేఖ గీచగా ఆ రేఖదాటివచ్చిన పగవాడు మృతి బొందును అనుట నిశ్చయం.

(శ్లో) యోయం పశ్యతు సంక్రాంతి శుభతత్వం వహేద్యది ।
భటస్యతస్య ఈ శాన్యే సంగ్రామే విజయంభవేత ॥ 43

(టీక) యెవరైనా సంక్రాంతి నడిచేవేళ చూడగా శుభతత్వం నడిస్తె ఆ బంటుకు ఈశాన్య భాగమందు యుద్ధంచేస్తే జయం కలదు అనుట.

(శ్లో) క్రూరతత్వస్య సంక్రాంతౌస్తా తంనిబు ఋతోభటః ।
చంద్రస్తానగతే సూర్యే చిన్నియా తిముఖో భవేత ॥ 44

(టీక) సంక్రాంతి క్రూరతత్వంగా నడిచేవేళ బంటును నిరు రుతుస్తానమందు వుంచవలెనూ, చంద్రునిలో సూర్యుడు వుంటే ఆగ్నేయాభి ముఖంగా వుంచెది.

(శ్లో) సూర్యస్య నగరే చంద్రవాయువ్యాభి ముఖం వసేత్ ।
తత్రైవా వాయువక్రశ్చేత్ సువ్రతావక్ర మేవచా ॥ 45

(టీక) సూర్యవాడియందు చంద్రుడు వుంటే వాయు దిక్కు అభిముఖంగా బంటును వుంచేది. అప్పుడు వాయువు వక్రగతిగా వుంటే కార్యం వక్రించునూ అనుటను తెలిసికొనవలెను.

(శ్లో) ప్రథమం భంగమాప్నోతి పశ్చాద్వితియ మోదితం ।
తేజోర్వాయుర్వక్రగతి సమరే సుభటస్యచ ।
అస్త్రఘాతమవాప్నోతి తతోనేత్రేక్షతం భవేత్ ॥ 46

(టీక) మొదట భంగమై వెనుక జయం కలుగను - పట్టుబడెనా విడువబడునూ అప్పుతేజోవాయువులు వక్రగతిగా తత్వంనడిస్తే బంటుకు చేతియందు గాయం తగులును లేక కన్నులకైనా తగులునూ అనుట.

(శ్లో) కాలదండంవహేద్వాయుః క్షతంస్యా చతురంగుళం ।
ఆపంస్పృష్ట్వా వీరద్వక్రం జయం స్యాద్భంగ మేవచ ॥ 47

(టీక) ఆ సూర్యనాడి కాలిదండం ప్రకారం నడిస్తే నాల్గు అడుగుల ప్రమాణంగా యంతగులునూ ఆనాడి అప్పుతత్వమున ముట్టి వక్రగతిగా వుంటే తొలుత జయమై తర్వాత భంగపడును భంగం. కలుగుననుట.





(శ్లో) వాయుశ్చ సలిలం సింహ్మంతేజో భ్యాం పరిసం వహేత్ ।
హస్తక్షతం తతోభూత్వా సంగ్రామే విజయం భవేత్ ॥ 48

(టీక) ఆ సూర్యనాడి అప్పుతత్వం ముట్టినడిస్తే చెయ్యిగాయమై తర్వాత యుద్ధమందు జయం కలుగునూ.

(శ్లో) వాయురాకాశ సంస్పృష్ట్వా పునఃయుద్ధేన నిష్కృతిః ।
అవస్యాయుర్మహా దేవి సత్యం సత్యం వరాననే ॥ 49

(టీక) ఆ సూర్యనాడి వాయుతత్వం ముట్టి తర్వాత ఆకాశతత్వమున నడిస్తే బంటుకు యుద్ధమందు తిరిగి వచ్చేది లేదు మరణం కలుగును, ఇదినా మాట యధార్థం వో దేవి. ఇట్టి కాలంన బోరాదనుట.

(శ్లో) ఆకాశాగ్నౌ పృధివ్యాంచ యధాసం వహతే మరుత్ ।
భటస్య మరణం భూత్వా భార్యావహాన్నిప తెతువౌ ॥ 50

(టీక) ఆ సూర్యనాడి ఆకాశతత్వాన వుండి అగ్ని తత్వాన పృధివితత్వమున యెప్పుడు ముట్టుతున్నదో అప్పుడు ఆ బంటు మరణం బొందును, వాని పెండ్లాము చిచ్చున బడునూ.

(శ్లో) కపాలేఖాతమాకాశే తేజ తత్వేచ వక్షసి ।
జలేకక్షేక్షితౌ కుక్షావాయౌ సృష్టస్థలే క్షతః ॥ 51

(టీక) ఆ సూర్యనాడి ఆకాశతత్వమైతే తలమీద గాయం, తేజతత్వం రొమ్మున గాయం, జలతత్వం చంకనగాయం, పృధివి కడుపున గాయం, వాయుతత్వం వీపున గాయం తాకునూ అనుట.

(శ్లో) సంపూర్ణ సంక్రమే పృచ్ఛేత్పశ్చాత్ శ్చంద్రో రయోభవేత్ ।
తధా సర్వార్థ సిద్ధిస్యాత్సూ ర్యేహానివిని ర్దిశేత్ ॥ 52

(టీక) సంపూర్ణం సంక్రమ కాలమందు ప్రశ్న అడిగితే తోడుతో చంద్ర స్వరమైతే అప్పుడు ఆ కార్యములున్ను అనుకూలమౌను, సూర్యుడు అయితే హాని కలుగునూ అని తెలిసేది.

(శ్లో) ఉబౌకృష్ణావుభౌ గౌరో వుభయోర్నా మమేకతం ।
ముష్టియుద్ధోజయో యస్యకథయస్వమ మప్రభో ॥ 53

(టీక) యిద్దరు నలుపు, యిద్దరు యెరుపు పురుషులు యిద్దరికి పేరువక్కటై ముష్టి యుద్ధమందు యెవరు జయింతురో పతనాకు చేప్పె వోయి శ్వామి అని ఈశ్వరుని సంబోధించి అరయుటను విని ఈశ్వరుడు చెప్పుచున్నాడు.

(శ్లో) ముష్టియుద్ధం ప్రవక్ష్యామి వినాశస్త్రేణ ముష్టినా ।
శృణుదేవి సమాహృత్యావయః కాలవిశేషతః ॥ 54

(టీక) ఓ పార్వతీ ముష్టి యుద్ధ ప్రకారం చెప్పుతున్నాను, ఆ యుద్ధము వినాగా యుద్ధం చేస్తు స్వరం విశేషము వల్ల వయస్సు వల్ల తెలియ తగినది. ఇది చాల ముఖ్యము.

(శ్లో) పూర్వేచయని పూర్వా హ్నే మధ్యా వత్సపరో జయః ।
భానునాడి ప్రవాహేన గౌరోజయతి నాన్యధా ॥ 55

(టీక) వయస్సున చిన్నవాడు పూర్వాహ్నమందు జయించునూ. వయస్సున పెద్దవాడు మధ్యహ్న మందు జయించునూ. సూర్య స్వరం నడిచే వేళ యర్రని వాడు జయించును. అని తెలిసేది. అని పరమేశ్వరుని వాక్యము.

(శ్లో) అపరాహ్నెవయః పూర్వేసాయాన్నే వ్యపరోజయః ।
సోమనాడీ ప్రవాహేన కృష్ణాజయతి నాన్యధా ॥ 56

(టీక) మూడో ఝాముున పూర్వ వయస్సు వాడు జయించునూ. నాలుగోఝామున అపరవయస్సువాడు గెలుచునూ. చంద్రనాడి యందు నల్లనివాడు జయించును.

(శ్లో) పూర్వోత్తర దిశం చంద్రభానౌ పశ్చమ యామ్యతః ।
పశ్చాత్కృత్వా ప్రయుం జీతద్యాతం వాయుద్ధమే వచ ॥ 57

(టీక) తూర్పు వుత్తరం చంద్రుడు, పడమర దక్షిణం సూర్యుడు, యీ దిక్కుల వెనక వేసుకొని దూత యుద్ధముశేయవలెనూ.

(శ్లో) పూర్వోత్తర దిశం చంద్రేకర్త వ్యంనామ సన్ముఖే ।
సూర్యపశ్చిమ యామ్యేచ పృష్ఠ దక్షిణతో జయః ॥ 58

(టీక) తూర్పు వుత్తరం చంద్రుడు, యిందుకు యడమ భాగమువెనుక జయం, పడమర దక్షిణం సూర్యుడు, దక్షిణ భాగం వెనుక జయం. యీరీతి చూచి జూదమాడవలెనూ.

(శ్లో) చంద్రస్సమస్త విజ్ఞేయః సూర్యస్తువిషమామతః ।
పూరకేచ సమం చంద్రోరేచకే విషమో రవిః ॥ 59

(టీక) చంద్రుడు సమం సూర్యుడు చేశి పూరకం సమం చంద్రుడు రేచకం విషమం సూర్యుడు.





(శ్లో) అగ్నేముష్టి జయా సూర్యే చంద్రే చతదనంతరం ।
యీదృశుం ఖేలయద్యూత తద్గానాంతర భేదతః ॥ 60

(టీక) సూర్యస్వరమందు ముందర ముష్టి బట్టినవాడు జయించును. చంద్ర స్వరమందు వెనక ముష్టి బెట్టిన వాడు జయించును. యీ క్రమం చంద్ర సూర్య స్వర భేదములు తెలిశి ముందు వెనుక ముష్టి బట్టి జూదమాడేది. తప్పక జయించుననుట నిశ్చయము.

(శ్లో) వసుంధరా చతుర్యంచ జలయత్యభి దీయ్యతే ।
సలి లుచద్వయజ్ఞేయం జాగరశ్చేతి కీర్తితః ॥ 61

(టీక) పృధ్వీతత్వమైతే నాల్గు ఆదాయం కలుగును. అది బలమనబడును. అప్పుతత్వమైతే 2 ఆదాయం కలుగను. అది జాగరమనబడునూ.

(శ్లో) హలతాశనస్తే త్రిదయం తిగఇత్యభిధీయ్యతే ।
వాయుశ్చదేకమేనం స్యాత్ తధానం దితికీ ర్తితః ॥ 62

(టీక) తేజతత్వమైతే మూడు ఆదాయం. అది గేయనబడును. వాయుతత్వమైతే వొక పాలు ఆదాయం. అది సంయనబడును. యీ విషయముల నెరిగి జరుపవలెను.

(శ్లో) బలస్యేవచతుర్భిశ్చ పృధ్వీతత్వ సముద్భవం ।
చత్వారోష్టౌ ద్వాదశధ షోడశప్రతి వాదతః ॥ 63

(టీక) బలాదాయం నాల్గు భేదములు పృధ్వితత్వమందు పుట్టినది అది యెట్లంటే - నాలుగు, యెనిమిది, పన్నెండు - పదహారు అనబడును. నాలుగు విధములు.

(శ్లో) జాగరస్యా పిచతుర్భేదాః అప్పుతత్వం సముద్భవం ।
ఏతత్తస్య పరిజ్ఞేయం ద్వేషష్టర్ధ శషెు .... ॥ 64

(టీక) జాగరానకు నాల్గుభేదములు. అది అప్పుతత్వమందు పుట్టినది దీనియొక్క జ్ఞానం రెండు ఆరు పదహారు అనబడును.

(శ్లో) తీగస్యాపిచతుర్భేదాః త్రయసప్తతః పరం ।
ఏకాదశం పంచదశ తేజతత్వం సముద్భవం ॥ 65

(టీక) తీగ అనేది 4 భేదములు. అది తేజతత్వ మందు మూడు యేడు పదకొండు పదిహేను అనబడును.

(శ్లో) నందినస్తు చతుభేదాః ఏకపంచనవస్తతః ।
త్రయోదశేతు విజ్ఞేయాః వాయుతత్వ సముద్భవం ॥ 66

(టీక) నందినియనే ఆదాయం నాలుగు భేదములు. అది వాయు తత్వమందు పుట్టినది. ఒకటి - అయిదు - తొమ్మిది పదమూడు అని చెప్పబడునూ.

ఇత్యుమా మహేశ్వర సంవాదేస్వర చింతామణౌ
యుద్ధద్యూతాదికారన్నామ అష్టాదశోధ్యాయః

పదునెనిమిదవ అధ్యాయం పూర్తి.



# 19. ద్వావింశోధ్యాయం

## వృష్టి లక్షణం

(శ్లో) అధాతస్సం ప్రవక్ష్యామి వృష్టి లక్షణముత్తమం ।
చంద్రాదిత్య విచారేణజ్ఞాతవ్యం తత్వ వేదిభిః ॥ 1

(టీక) ఓ పార్వతీ ఆతర్వాత వృష్టి లక్షణం చెప్పుతున్నాము. వుత్తమమైన చంద్రాదిత్య స్వరముల వల్ల తత్వములు తెలియతగినది.

(శ్లో) చంద్రేచాపి జలం బ్రూయాత్సూర్యే నాస్తి తిభాషతే ।
సంక్రమస్య కృత ప్రశ్నేచాల్ప వృష్టిస్చ జాయతే ॥ 2

(టీక) చంద్రనాడి యందు ప్రశ్న అయితే వర్షం కద్దు, సూర్యనాడి అయితే లేదు. సంక్రమ మందు కొంచం వర్షం కద్దు. స్వరవిషయంలు చక్కగా తెలిశేది.

(శ్లో) విలంబ్యం పార్థి వేమేఘంజల పూర్ణం మహీతలే ।
సద్యో వృష్టిజలే జాతేనాస్తి వైష్యనతేతధా ॥ 3

(టీక) వర్షం ప్రశ్నయందు పృధివితత్వం విళంబం. మీద వర్షం భూమియంతా కలుగును. జలతత్వం సద్యవర్షం తేజతత్వం వర్షం లేదు.

(శ్లో) బేదంతేవాయు నామేఘాతుషారః వ్యోమ జాయతే ।
వామేనాడ్యా ఇమేభేదాః దక్షిణేచాన్య సంభవః ॥ 4

(టీక) వాయుతత్వము మేఘం తోలగిపొవును. ఆకాశతత్వం సోనవర్షం కలుగును. ఇది చంద్ర స్వరఫలం. సూర్యనాడి విపరీత ఫలం.

(శ్లో) చంద్రస్య పూరకేచాల్పరేచకేబహు వృష్టిధా ।
సూర్యస్య పూరకే హానిరేచకే అల్ప వృష్టిదం ॥ 5

(టీక) చంద్రనాడి పూరకమందు అల్ప వృష్టికలుగును. రేచకం బహువర్షం సూర్యనాడి పూరకమైతే వర్షం లేదు. రేచకమైతే స్వల్ప వృష్టి అని అనవలెను.

(శ్లో) అర్ధద్వాదశ నక్షత్రే ప్రవిశేభాస్కరే స్థితః ।
తత్కాలే లభతే చంద్రే స్థిరే వృష్టిశ్చ సర్వదా ॥ 6

(టీక) సూర్యుడు వున్న నక్షత్రం అర్ధం మొదలు 12 నక్షత్రములలో చంద్రుడు వుండేటప్పుడు చంద్ర స్వరం వేళ ప్రశ్న అడిగితే అది సమారంభించి 12 దినములలో వర్షం కర్దు. వర్షం కలదనుట. నక్షత్రములు 27. వాటి పేర్లు:

1. అశ్విని, 2. భరణి, 3. కుర్తిక, 4. రోహిణి, 5. మృగశీర్షిక, 6. ఆరుద్ర, 7. పునర్వసు, 8. పుష్య, 9. ఆశ్లేష, 10. మఘ, 11. పూర్వాభాద్ర, 12. ఉత్తరాభాద్ర, 13. అస్త, 14. చిత్త, 15. స్వాతి, 16. విశాఖ, 17. అనూరాధ, 18. జ్యేష్ఠ, 19. మృగ, 20. పూర్వాషాఢ, 21. ఉత్తరాషాఢ, 22. శ్రవణ, 23. ధ్రవిష్ఠ, 24. శతభిష, 25. పూర్వాభాద్రపద, 26. ఉత్తరాభాద్రపద, 27. రేవతి.

(శ్లో) నాడీవహత్వ దోహస్తి ఊర్ధనాస్త్యే వసంశయః ।
స్ఫుటితే వామమాయాతే అన్యస్తాన జలంవదేత్ ॥ 7

(టీక) వాడిఅదోముఖముగా నడిస్తే వర్షం కలదు. పూర్ధ్వముఖముగా నడిస్తె వర్షం లేదు. ఆనాడి చంద్రుడై సుభతత్వముగా వుంటే అన్యత్రవర్షం కలదు అని చెప్పవలెను.

(శ్లో) సుప్తేచలితవాహే వాతధా చైవజలో గతః ।
స్కలితం ద్వస్సమాయాతే ఆగలతచనౌ వర్తతే ॥ 8

(టీక) సుప్తమైనప్పటికిన్ని చలితమైనా వర్షం లేదు. స్కలితమైనా, ధ్వంసమానమైన వచ్చిన వర్షం పోవును.

(శ్లో) బుధశుక్రోదయే చాస్తి నాస్తిన్నారి కుజోదయే ।
సస్యవృద్ధి సుబోధవ్యం ద్వితీయ్యేనాన్య ధాభవేత్ ॥ 9

(టీక) బుధశుక్ర వుదయం వర్షం కలదు. అంగార శని వుదయం వర్షం లేదు. సస్యవృద్ధికి లెస్స తెలియవలెను వేరే మరివొకటి లేదు.

ఇత్యుమా మహేశ్వర సంవాదేస్వర చింతామణౌ
వృష్టిలక్షణంనామ ఏకోనవింశోధ్యాయః

పంతొమ్మిదవ అధ్యాయం పూర్తి.



# 20. వింశోధ్యాయః

## సస్యోత్పత్తి

(శ్లో) సస్యోత్పత్తిస్తు సోమేన నాశం సూర్యేణ కద్యతే ।
శీతళం వహతే సోమేహిమ వాతస్తతో భవేత్ ॥ 1

(టీక) చంద్ర స్వరం వల్ల సస్యవృద్ధి సూర్య స్వరసస్య నాశం. చంద్రస్వరం అతిశైత్యమైతే మంచు అధికంగా కురియును. దీనివలన సస్సనాశన మగును స్థిరము.

(శ్లో) బహునానిసంతిధాన్యాని సంపూర్ణం నాడికోభవేత్ ।
అతిచారే పతేధాన్యేతధా చోరేణనియ్యతే ॥ 2

(టీక) చంద్రనాడి సంపూర్ణముగా కొట్టితె నానాధాన్యములు బహుశా పండును. అతిచారమైతే పండిన ధాన్యం దొంగలు కొంచపోదురు. దొంగల పాలగుననుట.

(శ్లో) జ్వలితం స్కలితంతోయం అల్పధాన్యంత తోభవేత్ ।
ఫలార్ధ వాహనోహ న్యోనీయ్యతే తస్కరేధనం ॥ 3

(టీక) జ్వలితంస్కలితమైనా కొంచెం ధాన్యం పండును. అది దొంగలు కొంచపోదురు. దొంగలు దొంగిలించు కొని పోవుదురనుట.

(శ్లో) అధోచ్చతా పతత్వం చస్ఫుటితం వళితం భవేత్ ।
వుపక్షయం భవేధాన్యం చోరేణ బహునీయ్యతే ॥ 4

(టీక) జలతత్వం అధోముఖంగా నడిస్తే స్ఫుటితం వళితములైతే ధాన్యం, వుపక్షయమై దొంగలు కొంచపోదురు. దొంగలు కొనిపోవుదురనుట.

(శ్లో) చంద్రసూర్య విచారేణ విచ్ఛేదం జాయతేఫలం ।
వుభౌనాడ్యోధ వావాహేరానితం దీయ్యతే ధనం ॥ 5

(టీక) చంద్రసూర్య స్వరముల వల్ల ఫలం విచ్ఛేద మౌను. నాడి సంక్రమిస్తె వచ్చిన ధనం దొంగలు కొంచుపోదురు.

ఇత్యుమా మాహేశ్వర సంవాదే స్వరచింతామణౌ
సస్యోత్పత్తి న్నామం వింశోధ్యాయః
ఇరువదవ అధ్యాయం పూర్తి.

# 21. ఏకవింశోధ్యాయః

## అర్ఘవృద్ధి

(శ్లో) అర్ఘవృద్ధి భవేద్వ్యోమే సూర్యహాని స్తుజాయెతే ।
వృభౌనధ్యాయ వావాహోరాహ్మా నోదీయ్యతే ధనం ॥ 1

(టీక) చంద్రనాడి ప్రశ్న అయితే వెలహెచ్చును. సూర్యనాడి తరుగున్ను సంక్రమందు ప్రశ్న అయితే ధనహాని అవును.

(శ్లో) సమౌసంజ్ఞాయతే చైవాఫలస్ఫుటి తమేవహా ।
స్ఫుటితేవాపితే వాపితైచైవజ్వలితే భవేత్ ॥ 2

(టీక) సంక్రమ కాలమందు ప్రశ్నశే యధాన్యం చెడును - స్ఫుటితమై నాజ్యలితమైనా సేకరించిన ధాన్యం పోవును.

(శ్లో) సుప్తేవరుం పమాయాతి నాశనం జ్వలితం భవేత్ ।
నాడిచాత్యం తువుష్టే చదగ్నిదాహో భవేధృవం ॥ 3

(టీక) సుప్తమైతే ధాన్యం స్వరూపం నాశనమౌను. జ్వలితమైనాడి అత్యుష్ణముగా వుండి అగ్నిదాహమౌను.

(శ్లో) భౌమేశని యధా సూర్యేచార్ఘ హానిస్తు జాయతే ।
గుకాచద్వి గుణం ప్రోక్తం త్రిగుణంచ తధాపివం ॥ 4

(టీక) సూర్య నాడియందు శని అంగారకులు తేజవాయుతత్వములైతే అర్ఘ హానియౌను. చంద్రనాడియందు వాయువు బృహస్పతియుంటేయి నుమడిముమ్మడిగా హెచ్చును.

(శ్లో) గవాశ్వ మహీషాదీనాం వస్త్రధాన్యర్ఘ వస్తునా ।
రసధన్యాది సర్వేషాం విక్రయేద్భాను నాడికా ॥ 5

(టీక) ఆవులు, గుర్రం, యెనుములు, వస్త్రముల, ధన వస్తువులు, ధాన్యములు మొదలైనవి సూర్య నాడియందు విక్రయించ వలెనూ. విక్రయించిన మంచి లాభం కలుగును.

ఇత్యుమా మహేశ్వర సంవాదే స్వరచింతామణౌ
క్రయవిక్రయం నామ ఏకవింశోధ్యాయః

ఇరువదు నొకటవ అధ్యాయం పూర్తి.



# 22. ద్వావింశోధ్యాయః

## జలవనబేట్టి

(శ్లో) జలబేటి కృతం చంద్రేవన ఖేటంచ భాస్కరే ।
పూరకేనిర్గమేచైవా తస్యభేటంతు నోహరం ॥ 1

(టీక) జలబేటి చంద్ర స్వరం పూరకమందు చేశేది. వనబేటి సూర్య స్వరం రేచకమందు చేశేది.

(శ్లో) బానునా పూర్వ దిగ్భేటం కారయేద్భేట ముత్తరే ।
సోమేన పశ్చిమం భేటం తదా భేటం చదక్షిణే ॥ 2

(టీ) భానునాడియందు తూర్పు వుత్తరం బేటం శేయవలెను. సోమనాడియందు పడమర దక్షిణంశేయ వుత్తమం.

(శ్లో) పృధివ్యాంచ ఖురదంతీ వారిణా మిత పన్నగం ।
తదాహుతాశనం వ్యాఘ్రుందిహంగద్యా ప్రభంజనం ॥ 3

(టీక) పృధ్వీతత్వమందు గొరిశలు గలిగినది కొమ్ములు గలది - జలమందు మత్స్యములు, పాములు - తేజతత్వమందు పులులు యెలుగులు మొదలైనవి, వాయుతత్వం పక్షులు మొదలైనది వేటాడుటమేలు.

ఇత్యుమా మహేశ్వర సంవాదే స్వరచింతామణౌ
జలభేటినామ ద్వవింశోధ్యాయః

ఇరువది రెండవ అధ్యాయం ముగిసెను.

# 23. పౌష్ణకాలాధ్యాయం

## పోష్టికకాల లక్షణం

(శ్లో) కఃకాలకశ్చ రూపశ్చ కోధేశ్వస్సధరా ధిసం ।
ప్రార్థ యిత్వామహాదేవి దేవీవచన మబ్రవీత్ ॥ 1

(టీక) కాలుడనే వాడు వాని రూపంయెట్టిది. యేదేశం యేదిక్కున వుండేది అని పరమేశ్వరుని కూర్చి పార్వతి ప్రార్థించి అడిగినది అందుకు ఆయన యీ క్రింది విధం చెప్పుచున్నాడు.

(శ్లో) నకాలః కృష్ణ పింగాక్షోన కాలోవహ్నా సంస్థికః ।
చంద్రాదిత్యా విచారోయం కాలయిత్య భిధీయ్యతే ॥ 2

(టీక) నల్లని దేహం కలిగి పచ్చని కన్నులతో యెనుపోతు మీద యెక్కి వుండే యముడు గాడు. దంద్ర సూర్యలు స్వరగతియే కాలుడని చెప్పబడునూ.

(శ్లో) సంసప్తకే చధరణిః జన్మ క్షైచైవ చంద్రమాః ।
వహత్యే కోస్వరోయస్య వక్ష్యా మితస్య జీవితం ॥ 3

(టీక) సంసప్తకమందు సూర్యడు వుండేప్పుడు జన్మనక్షత్రానకు పూర్ణ చంద్రుడు వచ్చినవేళ యెవరికి వకస్వరం కొట్టుతున్నదో వానికి ఆయుః ప్రమాణం చెప్పేదను.

(శ్లో) తత్వాష్ణ కాలేప్రహరం చైకం భానుర్య దావహేత్ ।
జీవేఘోడశవర్షాంతం భద్రందే వేనసందియః ॥ 4

(టీక) సమసప్తక మందు సూర్యుడుండి జన్మ నక్షత్రమందు చంద్రుడు వచ్చెవళ పౌష్ణక కాలం ఆకాలమందు సూర్యస్వరం వొక ఝామం నడిస్తే పదహారు సంవత్సరములు ఆయస్సు నడుచునూ.

(శ్లో) యామద్వయం చయఃపౌష్ణా కాలేయస్స ప్రవర్తతే ।
భానుతత్వం ఛతర్దశ్య వర్షస్యా జీవితం భవేత్ ॥ 5

(టీక) ఆపౌష్ణక కాలం రెండు ఝాములు సూర్య స్వరం నడిస్తే వానికి 14 సంవత్సరముల ఆయస్సు అనవలెను.





(శ్లో) యామంచతుష్టయం చైవయావై పౌష్టీదివాకరే ।
జీవితం ద్వాదశంవర్షం ఆయురిత్వభిధీయ్యతే ॥ 6

(టీక) యెవరికి పౌష్టిక కాలమందు నాల్గ ఝాములు సూర్య స్వరం నడిస్తే 12 సంవత్సరములు ఆయస్సు నడుచును.

(శ్లో) కాలేయ త్పౌష్టికం యస్య ఆహోరాత్రం సదాగతిః ।
వహతే దక్షిణోయస్య సజీవేదశవత్సరం ॥ 7

(టీక) ఆ పౌష్ణకాలం సూర్యుడు వక్కదినం అహోరాత్రం నడిస్తె 10 సంవత్సరములు ఆయస్సు అని తెలియవలెను.

(శ్లో) ద్వదినం త్రిదినం వాపి పింగళాయాం సదాగతిః ।
అష్టవర్షంత ధా ప్రోక్తం షడబ్దం జీవితం స్మృతం ॥ 8

(టీక) రెండు దినములు మూడు దినములు సూర్య స్వరం పౌష్ణకాలమందు నడిస్తే రెండు దినములకు 8 సంవత్సరములు మూడు దినములకు 6 సంవత్సరములు ఆయస్సు అని చెప్పవలయును.

(శ్లో) చత్వారః పంచమోవర్ష పిగళాయాం గతోమరుత్ ।
చతుర్థే వత్యరేపూర్ణే తృతీయ్యే మృత్యు మాదిశేత్ ॥ 9

(టీక) పౌష్టిక కాలమందు నాల్గు దినములు సూర్య స్వరం నడిస్తే నాల్గు సంవత్సరములు 5 దినములు సూర్య స్వరం నడిస్తే మూడు సంవత్సరములకు మరణం సంభవించును.

(శ్లో) షడ్డినం వహతేయస్య పౌష్టి యోగేదివా కరః ।
చతుర్వింశత్యహో హీనంత్రివర్షం తస్య జీవితం ॥ 10

(టీక) పౌష్టిక కాలమందు సూర్య స్వరం ఆరుదినములు నడిస్తే 24 దినములు తక్కువ మూడు సంవత్సరములు ఆయస్సు.

(శ్లో) రవిసప్తదినంయస్య పౌష్టి యోగ ప్రవర్తతే ।
జీవోసోఘోడశా హానినవమాసస్య ఆయుషః ॥ 11

(టీక) ఆ పౌష్టిక కాలమందు విడవక సూర్య స్వరం యేడు దినములు నడిస్తే 9 నెలలున్ను 16 దినములు ఆయుస్సు.

(శ్లో) వాయురష్ట దినంయస్య వహతే దక్షిణేరవిః ।
ద్వివర్షం సప్తమాసం వాషష్టి నానిస జీవతి ॥ 12

(టీక) ఆ పొష్ఠ కాలమందు విడవక 8 దినములు సూర్య స్వరం నడిస్తే 2 సంవత్సరములు 6 దినములు బ్రతుకును అనుట.

(శ్లో) నవరాత్రందశా హంవాదుష సీయస్య భాస్కరః ।
ద్విదినం చతురో మాసః సజీవేవత్సరద్వయం ॥ 13

(టీక) ఆ పొష్ఠక కాలమందు పది దినములు విడవక సూర్య స్వరం నడిస్తే 2 సంవత్సరముల 4 నెలలు రెండు దినములు బ్రతుకును.

(శ్లో) ఏకాదశేదినం వాయుః ప్రవిశంయస్య దక్షిణే ।
చతుర్వింశత్యా మాహినం సజీవేవత్సర ద్వయం ॥ 14

(టీక) ఆ పొష్ఠిక కాలమందు 11 దినములు సూర్య స్వరం విడవక నడిస్తే 24 దినములు తక్కువగా రెండు సంవత్సరములు బ్రతుకునూ.

(శ్లో) యదాదోర్ధ దశాహాని వహతేయస్స దక్షిణే ।
వర్ష షటదశాహంతు నవమాసం సజీవతి ॥ 15

(టీక) ఆ పొష్ఠిక కాలమందు 12 దినములు విడవక సూర్య స్వరం నడిస్తే వక సంవత్సరం 7 నెలలు 6 దినములు బ్రతుకును.

(శ్లో) వాహేచతుర్ద శాహస్య పొష్ఠయోగే యధావిః ।
చతుర్మాసాధికాదూర్ధ్వం వర్షాంత్యాయేయమాలయం ॥ 16

(టీక) ఆపొష్ఠక కాలమందు 14 దినములు సూర్య స్వరం నడిస్తే వొక సంవత్సరం నాల్గు నెలలు 4 దినములు మీదయమలోకానికి పోవును అనుట నిక్కము.

(శ్లో) పక్షమేకం యదావాహే పొష్ఠయోగేదినా ధిపః ।
సహితోవత్సరా దూర్ధ్వం నరోయాతి యమాలయం ॥ 17

(టీక) ఆ పొష్ఠక కాలం 15 దినములు విడవక సూర్య స్వరం నడిస్తే వొక సంవత్సరము మీద వక దినమందు యమలోకం పొందును.





(శ్లో) పవనః పింగళామార్గే యస్యషొడ శవాసరః ।
వినద్వాదశహీ నేతువత్సరాంతేషు సంక్షయః ॥ 18

(టీక) పదహారు దినములు విడవక సూర్య స్వరం నడిస్తే 12 దినములు తక్కువ వక సంవత్సరం బ్రతుకునూ అనుట.

(శ్లో) యస్యయ సప్తదశా హాని పింగళాయాం సమీరణః ।
తస్యైచైకాదశా మాసేషకద్దినే నక్షయో భవేత్ ॥ 19

(టీక) ఆపొష్ఠ కాలమందు 17 దినములు సూర్య స్వరం నడిస్తే 11 నెలలు 6 దినములు బ్రతుకునూ అని ఈశ్వరుడు పార్వతికి వివరించి చెప్పెను.

(శ్లో) అష్టాదశ దినం యస్యవహతే దక్షిణానిలః ।
సద్వాదశ దినం న్యూనందశమాసాని జీవతి ॥ 20

(టీక) ఆపొష్ఠకాలం 18 దినములు సూర్య స్వరం నడిస్తే 12 దినములు తక్కువగా 10 నెలలు బ్రతుకునూ.

(శ్లో) అహమేకోనవిం శశ్చపవనః పింగళా గతిః ।
అథయత్యష్ట మేమాసే నిశ్చితం మరణం నృణం ॥ 21

(టీక) ఆపొష్ఠకాలమందు 19 దినములు సూర్య స్వరం నడిస్తే యెనిమిది నెలలకు మరణం పొందును. మరణించుననుట నిశ్చయము.

(శ్లో) యేకవింశత్యహో రాత్రేవహతేయస్య భాస్కరః ।
షడ్డినం సూర్యషాణ్మా సంనహి జీవతి మానవః ॥ 22

(టీక) అపొష్ఠకాల మందు 21 దినములు సూర్య స్వరం నడిస్తే 6 దినములు తక్కువగా 6 నెలలు బ్రతుకునూ.

(శ్లో) ద్వావింశతిదినంయస్య దక్షణేప్రభవోనిలః ।
దినద్వాదశ సంయుక్తం పంచమాసస్య జీవతి ॥ 23

(టీక) 22 దినములు సూర్య స్వరం నడిస్తే 5 నెలలు 12 దినములు బ్రతుకును.

(శ్లో) త్రయోవింశతి రాత్రాణివహతే పింగళాయది ।
పొష్ఠకాలం సమారభ్య పక్షాంతేమ రణంధ్రువం ॥ 24

(టీక) ఆపొష్ఠకాలమందు 23 దినములు సూర్య స్వరం నడిస్తే 15 దినములుకు మరణం అనుట.

(శ్లో) నవవింశతి రాత్రాణి వహతేయస్య పింగళా ।
దశాహం జీవితం యస్యవహతేపౌష్ణ యోగతః ॥ 25

(టీక) 29 దినములు పౌష్ణకాలమందు సూర్య స్వరం నడిస్తే 10 దినములు ఆయుస్సు అనవలెను.

(శ్లో) త్రిదశద్దినవహతే పౌష్ణ యోగేనిరంతరం ।
పింగళాయస్య తస్యాయుః అష్టమంపంచ రాత్రయం ॥ 26

(టీక) 30 దినములు పౌష్ణకాలమందు విడవక సూర్యస్వరం నడిస్తే 8 దినములు ఆయుస్సు.

(శ్లో) ద్వాత్రింశద్దివసాయెవంత్ర యస్త్రింశది నానివా ।
సూర్యవహతి తస్యాయుపి ద్విదినం చకవాసరః ॥ 27

(టీక) 32 దినములు 33 దినములు పౌష్ణకాలమందు సూర్యస్వరం నడిస్తే మూడు దినములు ఆయుస్సు అనుట.

(శ్లో) యేవంక్రమేణ చంద్రో వాయధా ప్రవర్తతే దధా ।
రాజశస్త్రభయం రోగం శోకహానిశ్చ జాయతే ॥ 28

(టీక) యీక్రమం పౌష్ణకాలమందు చంద్ర స్వరం నడిస్తే వానికి రాజశస్త్ర భయం రోగం ముఖహాని కలుగును.

(శ్లో) అధవక్ష్యే విశేషేణకాలజ్ఞానం సురేశ్వరి ।
సూర్య చంద్ర విశేషేణ కాలమానం సునిశ్చయం ॥ 29

(టీక) ఆ తర్వాత చెప్పుతున్నాను వో పార్వతి వినుము సూర్య చంద్ర స్వరములుచే తను కాలమానం నిశ్చయించి చెప్పెదెను.

(శ్లో) మాసాదౌవత్సరా దౌచపక్షాదౌవా యుధాతథా ।
జయ కాలం పరిక్షేతవాయు చారవశా ద్బుధః ॥ 30

(టీక) సంవత్సరం మాసపక్షం యీ అయిదుల యందు సూర్య చంద్ర స్వరములచేత జయకాలం పెద్దలైనవారు పరీక్షించి చూతురు చెప్పెదరు.

(శ్లో) చతుర్యామాదిమా సంతువహిత్యేవసు రేశ్వరీ ।
అఖండో భాస్కరోయస్య మృత్యుకాల నిర్దిశేత్ ॥ 31

(టీక) మాసాది యందు నాలుగు ఝాములు సూర్య స్వరం నడిస్తే వానికి ఆయుస్సు నాలుగు సంవత్సరములని నిశ్చయించేది.





(శ్లో) చతుర్యామం వహేత్సూర్యేవత్సరా ణాంచతుష్టయః ।
దినమేకం వహేద్భానుః తస్యత్రీణి సమాయషః ॥ 32

(టీక) నాలుగు ఝాములు సూర్య స్వరం నడిస్తే నాల్గు సంవత్సరముల ఆయుస్సు వొకదినమంతా నడిస్తే మూడు సంవత్సరములు ఆయుః ప్రమాణమని చెప్పవలెను.

(శ్లో) ద్విదినం వహేద్భానుః ద్వివర్షం తస్యజీవతి ।
త్రిదివం వహతేభానుః షాణ్మా సంజీవితం భవేత్ ॥ 33

(టీక) రెండు దినములు సూర్య స్వరం నడిస్తే - రెండు సంవత్సరముల 3 దినములు నడిస్తే 6 నెలలు ఆయుః ప్రమాణము అనియు తెలియచెప్పవలెను.

(శ్లో) చతుర్ది నంవహేభానుః చతుర్మాసం సజీవతి ।
పంచరాత్రం వహేద్భానుః తస్యాయుష్యంత్రి మాసకం ॥ 34

(టీక) 4 దినములు సూర్య స్వరం నడిస్తే నాల్గు నెలలు 5 దినములు సూర్యస్వరం నడిస్తే 3 నెలలు ఆయుస్సు అని పార్వతికి పరమేశ్వరుడు చెప్పెను.

(శ్లో) దశాహంవహతే భానుః మాసమేకం సజీవతి ।
చతుర్ద శదినం భానుః వహేత్పక్ష సజీవతి ॥ 35

(టీక) 10 దినములు సూర్య స్వరం నడిస్తే ఒక నెల. 14 దినములకు వొక పక్షం ఆయుస్సు అని తెలియవలెను.

(శ్లో) మాసమేకం యదావాతి పింగళా యాం ప్రభం జనం ।
దినమేకం విజానీయ్యాతత్తా యాంతియ మాలయా ॥ 36

(టీక) 30 దినములు సూర్య స్వరం నడిస్తే - 2 దినాలు ఆయుస్సు ఒక దినం ఆయుః ప్రమాణమని తెలియవలెను.

(శ్లో) అతిచారగతే చంద్రే దినానిపంచ సంఖ్యయా ।
తధా జీవతి వర్షేణ వ్యాధిరూపేణ జాయతే ॥ 37

(టీక) అతిచారముగా 5 దినములు చంద్రస్వరం నడిస్తే వొక సంవత్సరం వ్యాధి రూపముగా బాధించును.

(శ్లో) యేకదినం యధా చంద్రోతద్దినం మరణం భవేత్ ।
ఎవంవిజ్ఞాతుమేధావి కాలంజ ..... ॥ 38

(టీక) ఒక దినం 60 ఘడియలు విడవక చంద్ర స్వరం నడిస్తే బుద్ధి గలిగిన జ్ఞాని కాలమును తెలిశి జయించునూ.

(శ్లో) ఏవం రవిశ్చచంద్రేతు భవేతా మతిచారగః ।
అధితేభాస్కరే మృత్యుః చంద్రస్య వ్యాధి పీడనం ॥ 39

(టీక) యీ క్రమం రవిచంద్ర గతి అతిచారంగా నడిస్తే సూర్యునికి మృత్యువు చంద్రునికి వ్యాధి పీడ వ్యాధిచే పీడింపబడుననుట.

(శ్లో) ఆగతంతుయధా కాలం విఘ్నురూపేణ భామిని ।
తస్మాదప్ర్యోష్టదైర్ధానెజప హోమశివార్చనైః ॥ 40

(టీక) ఈ రీతి విఘ్నురూపముగా వచ్చే ఆయుః కాలానికి చూచితిరే దాని నిమిత్తం ఔషదములు దానంజపంహోమం శివపూజాదులు వీనిచే తపరిహరించుకునేది.

ఇత్యుమా మహేశ్వర సంవాదేస్వర చింతామణౌ
పౌష్ణికాల చంద్రసూర్యాతి చారోనామః త్రయోవింశోధ్యాయః

ఇరువది మూడవ అధ్యాయం అగు
పౌష్ణకాలాధ్యాయం సంపూర్ణం

# శుభమస్తు

సంవాదము, అతిచారమున గలిగిన అవస్థలు మొదలైన వాటియొక్క సుఖాధిర్వేతును ఆయుఃప్రమాణకాలంను తెలుపునట్టి విషయములు సంపూర్ణము.

***Copied by***
P. Jayamma
*Telugu Pandit*

## GOVERNMENT ORIENTAL MANUSCRIPTS LIBRARY,
MADRAS UNIVERSITY BUILDINGS,
CHENNAI - 5.

### PUBLICATIONS

| | |
|---|---|
| Chidambaram Kaifiyat | - 104.00 |
| Chaladesa Vrthantam (Bulletin Vol.22) | - 105.00 |
| Descriptive Catalogue Vol.16 | - 181.00 (Mack) |
| Descriptive Catalogue Vol.17 | - 276.00 |
| Descriptive Catalogue Vol.18 | - 188.00 |
| Descriptive Catalogue Vol.III | - 3.88 |
| Descriptive Catalogue Vol.IV | - 5.75 |
| Descriptive Catalogue Vol.V | - 3.38 |
| Descriptive Catalogue Vol.VI | - 1.25 |
| Descriptive Catalogue Vol.VII | - 5.38 |
| Descriptive Catalogue Vol.VIII | - 4.63 |
| Descriptive Catalogue Vol.XI | - 6.50 |
| Descriptive Catalogue Vol.XII | - 7.38 |

***25% Discount Allowed***

*Printed by :*

**Royapettah Stationery and Printing and Allied Products Producers Industrial Co-op. Society Ltd.,**
**26, Koya Arunagiri First Street, Royapettah, Chennai - 14.**